సామాజిక సేవలో మాకిది 15 సంవత్సరములు..
website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-
జూలై 2017 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-






ఘనంగా జరిగిన
స్వాతంత్ర్య సమరయోధులు
సీనియర్ పాత్రికేయులు
కీ॥ శే॥ ఓరుగంటి వేంకట
రమణయ్యగారి
శత జయంతి ఉత్సవాలు

Website :
www.andhrabrahmin.
ap.gov.in

Toll Free No :
1800 108 3579

## బ్రాహ్మణ కార్పోరేషన్ పథకాల గురించి

లోపలి పేజీల్లో.....





మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు




మయూర్
టాయ్‌క్లీన్
టాయిలెట్ క్లీనర్‌తోపాటు
45-00 రూ॥
విలువ గల
మయూర్ హెర్బల్ ఫినాయిల్
ఉచితం

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. **400/-** మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## యజుర్వేద సంధ్యావందన వి.సి.డి. లు లభించును.




\+




=150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 5

విడుదలయ్యింది !




ఈ ప్రత్యేక సంచికలో
సుమారు 600 మంది అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు,
వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.
ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును.
ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.



ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- **M.O. / D.D.** పంపిన **D.T.D.C.** కొరియర్‌లో పుస్తకం పంపబడును.
ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాల వారు 320/- కట్టిన రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**

**3సం॥లకు రు. 580/-**

**5సం॥లకు రు. 950/-**

**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING

I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,

I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.

యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

| | |
|---|---|
| 1.దేశభక్తి | 2.హిందుత్వం |
| 3.ఆస్తికత్వం | 4.సదాచారాల సంరక్షణ |
| 5.వేదాల పరిరక్షణ | 6.శీలత |

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | =రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.



ప్రారంభం: అక్టోబర్-2004


# యజ్ఞోపవీతం





5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా

సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.

**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్


సంపుటి : 15(9) జులై -2017 సంచిక : 4


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.*-స్వామి వివేకానంద.

## విషయసూచిక


| | |
|---|---|
| లేఖలు | : 4 |
| సంపాదకీయం | : 5 |
| సెప్టెంబరు నెల ముహూర్తాలు,పండుగలు,సెలవులు | : 6 |
| కార్పొరేషన్ వార్తలు | : 7,8 |
| తెలంగాణా కార్పొరేషన్ వార్తలు | : 9 |
| ఐ.వై.ఆర్‌ను తొలగించడం చంద్రబాబు చారిత్రక తప్పిదం | : 10 |
| **ధారావాహికం:**బ్రాహ్మణౌన్నత్వము -శ్రీమేరికపూడి సీతాపతిరావు | : 11,12 |
| **ధారావాహికం:**ఉపనిష్కథలు-అమరుడెవరు? | : 13,14, |
| వార్తలు | : 15 |
| **ధారావాహికం:** వ్యక్తిత్వ వికాసం- కుర్ర బిచ్చగాడు | : 16 |
| వార్తలు | : 17 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం | : 18,19 |
| ఘనంగా జరిగిన శ్రీఓరుగంటి వేంకట రమణయ్య శతజయంతి ఉత్సవాలు | : 20,21 |
| **అక్షరయోధునికి అక్షర నీరాజనం** | : 22 |
| వార్తలు | : 23 |
| **ధారావాహికం:** రామాయణంలో వివిధ పాత్రలు- శ్రీలక్కరాజు | : 24 |
| మంగళ,శుక్రవారాల్లో డబ్బు ఇతరులకు ఇందుకివ్వరో తెలుసా? | : 25 |
| **ధారావాహికం:**వినియోగదారుడా మేలుకో... | : 26 |
| **ధారావాహికం:** వికాసమంత్రాలు-7 | : 26 |
| పొరపాటున మీ డబ్బు వేరే ఖాతాలోకి జమ చేశారా? అయే ఇది చదవండి | : 27 |
| **ధారావాహికం:** పురాణ మీమాంస -శ్రీకప్పగంస్తుల | : 28 |
| **ధారావాహికం:** ఆషాధ మాసం ప్రాముఖ్యత | : 29 |
| **ధారావాహికం:** ఆరోగ్య యజ్ఞం-ఫైల్‌స,మొలలు ఇక రాని చిట్కా ఇది. | : 30 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | : 31 |
| **ధారావాహికం:** చిన్నారుల పేజి-సత్యనిష్ఠ | : 32 |
| మనిషి చనిపోయిన తర్వాత అరుపులు,శబ్దాలు ఎందుకొసాతయో తెలుసా? | : 33 |
| జులై రాశిఫలాలు | : 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 36 |
| హైదరాబాద్ కూకట్‌పల్లి వారి వివాహ సమాచారం | : 37 |
| ప్రకటన | : 38 |



email : yagnopaveetham@gmail.com
Website : www.yagnopaveetham.com

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: **8985748012.**

శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: **9441674418.**

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:**9292659347,8816276614.**

శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: **08592-237035.**

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:**9247332807,08647-231580.**

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:**7702632655.**

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: **8019979039.**

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: **9959147854.**

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: **9849434509/7396560574.**

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:**9246865655.**

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:**8978328266.**

శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:**8096875111.**

శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోఫ్రాన్,మెదక్‌జిల్లా,సెల్:**9440324181.**

శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: **9912309893.**

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.** మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐ కి లేదా సిండికేట్ బ్యాంకు అకౌంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.** మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కు ఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.** నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ. 57.50అదనంగా చెల్లించాలి.** అలా చెల్లించక పోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.** పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

**5.** సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

**మరోముఖ్యవిషయం:** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందు కోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.

– సంపాదకులు.

## లేఖలు

**య**జ్ఞోపవీతం సంపాదకులు అభినందనలు మేనెల యజ్ఞోపవీతం నేడే అందింది,(13-5-17) దీనిలో భౌద్ధావతారమును గురించి -బుద్ధుడు విష్ణువు అవతారమే. అయితే శాక్యవంశరాజైన శుద్ధోద నునకు మనోమాయకు పుట్టినవాడు. బౌ**ద్ధమతమును వ్యాపింపచేసిన బుద్ధుడితడే గాని, దశావతార బుద్ధుడితడు గాదు.** నామ(పేరు) **సామ్యాన్ని పేరు పోలికను బట్టి బౌద్ధం వ్యాపింపచేసిన బుద్ధుని దశావతార బుద్ధుడుగా భావిస్తున్నారు, ఇది సరికాదు.** పురాణాల ప్రకారం రాక్షసులు వేద మార్గాన్ననుసరిస్తూ యజ్ఞయాగాలాచరించి పుణ్యం సంపాదించినందువల్ల వాళ్లు దేవతలకు జయింపశక్యంకాని వాళ్ళయినారు. దేవతలు విష్ణువుతో మొరపెట్టుకొన్నారు.ఆయన ఓపని నేను సులభం చేస్తాను రాక్షసులను చంపటంలో సహకరిస్తాను బుద్ధుడుగా అవతరించి రాక్షసులకున్న వీరవిశ్వాసాన్ని పోగొట్టి నాస్తికత్వం వ్యాపింపచేస్తానన్నాడు.అన్నమాట ప్రకారం బుద్ధుడుగా జన్మించి రాక్షసులకు వేదాలమీదున్న నమ్మకాన్ని పోగొట్టి,నాస్తికం వ్యాపింపజేసి రాక్షసులను పాపాలు చేసి,వాళ్ల మరణం సులభం చేశాడు. ఇది పురాణాల కథ.**శాక్యబుద్ధుడి దశావతార బుద్ధుడికి సంబంధంలేదు.అమరకోశంలో అమరసింహుడు బుద్ధుడిని దశావతారాల్లో పేర్కోలేదు.చాలామంది ఈవిషయం గ్రహించటం లేదు.**

***-మేరికపూడి సీతాపతిరావు. గుంటూరు.13-5-2015.***

**గమనిక:** యజ్ఞోపవీతం పత్రికపై మీ అభిప్రాయాలను ఒక పోస్టు కార్డుమీద అర్థయ్యేలా వ్రాసి పంపండి.ప్రచురిస్తాం!

**-సంపాదకులు**


## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.** మీరు ఈ. యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ ఖర్చు కూడా లేకుండా నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు. అయితే మీరు ఏరోజు, ఎంత మొత్తం, ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966 250 595/ 9440458966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** **అలాచేయలేని వారు పోస్టాఫీసులో 0.50 పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి.** ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,శివాలయంవీధి, మార్కాపురం-523316, ప్రకాశంజిల్లా,ఆంధప్రదేశ్**

**డబ్బు గొప్పదే అయినా అది నీ పుట్టుకను మార్చలేదు.**

గాయత్రి యంత్రం






సంపాదకీయం

# రోడ్డున పడిన ఆలయ అర్చకులు!

ఆలయ అర్చకులు ఇపుడు రోడ్డున పడ్డారు. 65ఏ క్రింద వున్న ఆలయాల అర్చకులకు ట్రెజరీ నుండి జీతాలు ఇచ్చే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు వారు రోడ్డునపడి నిరసనలు తెలుపుతున్నారు. అర్చకుల నిరసనను ప్రభుత్వం ఏమాత్రం లక్ష్యపెట్టడం లేదు. దీంతో అర్చకులు మరింత ఉదృతంగా నిరసన కార్యక్రమాలను చేపడుతున్నారు.

ఆలయాల్లో అహర్ణిశలు పనిచేస్తున్న అర్చకుల పట్ల ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం చేయడం తగదని నిత్యం ఆలయాలకు వెళుతున్న భక్తులు వారిని సమర్ధిస్తున్నారు. ఆలయ అర్చకులకు పదవీవిరమణను నిర్ణయించడం కూడా తగదని వారు వాపోతున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఈ ఆలయాన్నే నమ్ముకొని అర్చకత్వం చేస్తున్నవారికి పదవీవిరమణను నిర్ణయించడం కూడా తగదని విశాఖ శారదా పీఠ స్వామీజీ స్వరూపానందేంద్ర కూడా వెల్లడిస్తున్నారు.

అర్చకులు డిమాండ్ చేస్తున్న వాటిని ప్రభుత్వం నెరవేర్చాలని లేకపోతే తమ ఆధ్వర్యంలో పెద్ద ఉద్యమాన్నే చేపడతామని స్వరూపానందేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ఆలయ అర్చకులు ఆ దేవుడినే నమ్ముకొని అహర్నిశలు పనిచేస్తూ,దేవాలయాలకు ఆదాయానికి కృషిచేస్తున్నవారిపై దేవాలయ సిబ్బంది పెత్తనం ఏమిటని,వారికి ట్రెజరీ నుండి జీతాలు వస్తుండగా,ఆలయ ఆదాయానికి కారకులైన అర్చకులకు మాత్రం ట్రెజరీ నుండి జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఏం కష్టమని వారు ప్రశ్నిస్తున్నారు.

ఆలయ అర్చకులకు మేనెలలో విడుదలచేసిన వంశపారంపర్య హక్కుకు సంబంధించిన నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ స్వల్పాదాయ ఆలయాలతో తిరుమల తిరుపతి దేవస్థాన ఆలయ మిరాశీవ్యవస్థకు సంబంధం లేకుండా తమకు మాత్రమే అమలుపర్చాలని స్వల్పాదాయ ఆలయ అర్చకులు కోరుతున్నారు. ప్రభుత్వం టి.టి.డి వారితో పోటీపెట్టి మీకు అమలుపరుస్తే వారికి కూడా అమలుపర్చాల్సి ఉంటుందని ప్రభుత్వం వెల్లడిచేయడం సరికాదని స్వల్పాదాయ ఆలయ అర్చకులు కోరుతున్నారు.

ప్రభుత్వం ఇకనైనా తమపట్ల జాలితోనైనా తమ డిమాండ్లను నెరవేర్చాలని అర్చకులు కోరుతున్నారు. వారు కోరే ప్రధాన డిమాండ్లు కేవలం మూడే నని-దేవాలయ ఉద్యోగలుతోపాటు తమ జీతాలు ట్రెజరీ ద్వారా ఇవ్వాలని,ధూపదీపనైవేధ్యపథం ద్వారా రూ. 5వేలు పొందుతున్న ఆలయ అర్చకులకు రూ. 10వేలు ఇవ్వాలని,దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న అర్చకులను వంశపారంపర్య హక్కును కలుగజేయాలని వారు కోరుతున్నారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని విన్నవిస్తున్నాం.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com

# సెప్టెంబరు ముహుర్తాలు,పండుగలు,



## సెప్టెంబర్ నెల ముహూర్తాలు:-

2వతేది శనివారం భాద్రపద శుద్ధ ద్వాదశి ఉత్తరాషాఢ మేష లగ్నం రాత్రి 9.58ని॥లకు వ్యాపారం.
శనివారం భాద్రపద శుద్ధ ఏకాదశి ఉత్తరాషాఢ కన్య లగ్నం ఉద॥ 8.06 లకు వ్యాపారం,అన్నప్రాసన.
శనివారం భాద్రపద శుద్ధ ద్వాదశి ఉత్తరాషాఢ మీన రాత్రి॥ 7.35 వ్యాపారం.
3వతేది ఆదివారం భాద్రపద శుద్ధ త్రయోదశి శ్రవణం మీన రాత్రి.7.31లకు వివాహం.
4వతేది సోమవారం భాద్రపద శుద్ధ చతుర్ధశి ధనిష్ఠ మేష లగ్నం రాత్రి.9.50కి వ్యాపారం.
భాద్రపద శుద్ధ త్రయోదశి శ్రవణా కన్యా లఘ్నం ఉద॥ 7.58లకు వ్యాపారం,అన్న ప్రాశన.
భాద్రపద శుద్ధ చతుర్ధశి ధనిష్టా మీన లఘ్నం రాత్రి.7.27లకు వ్యాపారం.
8వతేదీ శుక్రవారం భాద్రపద బహుళ తదియ రేవతి మేష లఘ్నం రాత్రి.9.34కు వ్యాపారం.
భాద్రపద బహుళ విదియ ఉత్తరాభాద్రా కన్యా లఘ్నం ఉద॥ 7.43కు వ్యాపారం,అన్నప్రాశన.
భాద్రపద బహుళ తదియ రేవతి మీన లఘ్నం రాత్రి 7.11లకు వ్యాపారం.
9వతేది శనివారం భాద్రపద బహుళ చవితి అశ్వని మీన లగ్నం రాత్రి. 7.07లకు వ్యాపారం.
13వతేది బుధవారం భాద్రపద బహుళ అష్టమి మృగశిర మేష లగ్నం రాత్రి 9.14లకు వివాహం.
భాద్రపద బహుళ అష్టమి మృగశిర మీన లగ్నం సాయం॥ 6.52 కి వ్యాపారం.
15వతేది శుక్రవారం భాద్రపద బహుళ దశమి పునర్వసు కన్యా లగ్నం ఉద॥ 7.15కు వ్యాపారం.
16వతేది శనివారం భాద్రపద బహుళ ద్వాదశి పుష్యమి మేష రాత్రి.9.03కు వ్యాపారం.
భాద్రపద బహుళ ద్వాదశి పుష్యమి మీన లగ్నం సాయం॥ 6.40లకు వ్యాపారం
ఆశ్వయుజ మాసం
21వతేది గురువారం ఆశ్వయుజ శుద్ధ విదియ హస్తా మేషం లగ్నం రాత్రి.8.43కు వ్యాపారం.
22వతేది శుక్రవారం ఆశ్వయుజ శుద్ధ తదియ చిత్తా మేష లగ్నం రాత్రి.8.39లకు వ్యాపారం.
ఆశ్వయుజ శుద్ధ తదిమి స్వాతి మిధున లగ్నం తెల్లవారుఝామున 1.01లకు ***వివాహం.***
23వతేది శనివారం ఆశ్వయుజ శుద్ధ చవితి స్వాతి మేష లగ్నం రాత్రి॥ 8.31కి వ్యాపారం.
28వతేదీ గురువారం ఆశ్వయుజ శుద్ధ అష్టమి మూలా తులా లగ్నం ఉద॥. 9.11లకు ***వివాహం.***
29వతేదీ శుక్రవారం ఆశ్వయుజ శుద్ధ నవమి ఉత్తరాషాడా మేష లగ్నం రాత్రి.8.07కి వ్యాపారం.
30వతేదీ శనివారం ఆశ్వయుజ శుద్ధ దశమి ఉత్తరాషాడ తుల లగ్నం ఉద॥ 9.03కు ***వివాహం,గృహప్రవేశం.***
31వతేదీ గురువారం భాద్రపద శుద్ధ దశమి మూలా మీన లగ్నం రాత్రి.7.43కు వ్యాపారం.

## సెప్టెంబరు నెల పండుగలు,సెలవులు

**2వతేది బక్రీద్**
**3వతేది వామన జయంతి**
**5వతేది శ్రీఅనంత పద్మనాభస్వామి వ్రతం**
**6వతేది ఉమామహేశ్వర వ్రతం**
**8వతేది ఉండ్రాళ్ల తద్ది,భోగి,సంకటహర చతుర్ధశి**
**12.కావేరీనది పుష్కరాలు**
**13వతేది ఉత్తర కార్తె,వరలక్ష్మీవ్రతం**
**18వతేది మాసశివరాత్రి**
**20వతేది మహాలయ అమావాస్య.**
**21వతేదీ శరన్నవరాత్రులు ప్రారంభం**
**27వతేది హస్తకార్తె**
**28వ తేది దుర్గాష్టమి,మహాష్టమి,సరస్వతీపూజ.**
**29వతేది మహార్నవమి**
**29వతేది సువాసినీ పూజ**
**20వతేది విజయదశమి,మధ్వాచార్యజయంతి**

**సంతోషంగా,ఆనందంగా ఉన్నవారు అద్భుతాలను నమ్మరు.**


# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పరేషన్ నూతన అధ్యక్షులుగా ఆనందసూర్య



వేమూరి ఆనదసూర్య తెలుగుదేశం పార్టీలో ఉన్న సీనియర్ కార్యకర్త. ఎంతోకాలంగా పార్టీలో ఉండి సిన్సియర్‌గా పనిచేస్తున్నారు. పార్టీ పరంగా పలు పదవులను అందుకున్నారు. అయితే అధికారపరంగా ఆయన పదవి రాకున్నా పార్టీనే నమ్ముకొని పనిచేస్తున్నారు. అదే ఈనాడు ఆయనకు అవకాశం కలుగజేసింది. అధికార పరంగా ఏవోవో పదవులు కాకుండా తన జాతివారికి ఆయన సేవలందించేందుకు ఇది బాగు ఉపయోగపడుతుంది. ఆయన హైదరాబాద్‌లో ఉన్నా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విశేష పరిచయాలున్నాయి. బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆంధ్రప్రదేశ్ పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో రాయలజీమలోని పలు ప్రాంతాల్లో ఆయన సభలు,సమావేశాలు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిం తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘటనా సమాఖ్యపేరుతో ఆయన ఆంధ్రప్రదేశ్ పలు ప్రాంతాలు పర్యటించారు. పలు చోట్ల విభాగాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో భారీస్థాయిలో కార్తీక వన సమ్మేళనలు నిర్వహిస్తుంటారు. హైదరాబాద్‌లో సంఘ పరంగా చాలా కార్యక్రమాలు నిర్వహించారు. తోటి బ్రాహ్మణులపట్ల అభిమానం,క్రిందిస్థాయి బ్రాహ్మణులపట్ల ఆదరణ,బ్రాహ్మణులకు ఏదో చేయాలన్న తపన ఉన్న వ్యక్తి నూతన చైర్మన్‌గా నియమింపబడడం సంతోషదాయకమే. మొక్కవేసి చెట్టు అయి కాయలు కాస్తున్న తరుణమిది. ఈ ఫలాలు అందరికీ అందేలా, కార్పొరేషన్ స్థాయి,ఖ్యాతి పెరగాలని ఆశిద్దాం!

# బ్రాహ్మణులకు సేవకుడిగా పనిచేస్తా

గొల్లపూడి,:అర్హులైన ప్రతి ఒక్కరికి బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా సాయం అందిస్తానని, వారికి ఒక సేవకుడిగా పని చేస్తానని బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ నూతన చైర్మన్ వేమూరి ఆనంద సూర్య పేర్కొన్నారు. విజయవాడ సమీపంలోని గొల్లపూడిలోని బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. బ్రాహ్మణులకు ఎన్నో పథకాలను ఈ సంస్థ ద్వారా అందిస్తున్నట్లు ఆనంద సూర్య పేర్కొన్నారు. స్వాతంత్ర్యంలో కీలకంగా వ్యవహరించిన బ్రాహ్మణులు ఆ తర్వాత ఎంతగానో నష్టపోయారని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు బలం ఉన్నవారికే పదవులు, పథకాలు అందాయని, తెదేపా ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛభారత్ మిషన్ వైస్ చైర్మన్ వెంకటరావు, ఏపీ మెడికల్ సర్వీసెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్. లక్ష్మీపతి, ఆల్ ఇండియా బ్రాహ్మణ సంఘ నేత కోట శంకర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



## కశ్యప ఫించన్ పథకం త్వరలో పునరుద్ధరణ -ఆనందసూర్య



విజయవాడ: బ్రాహ్మణుల అభ్యున్నతికోసం వృద్ధులు,దివ్యాంగులు, వితంతువుల కోసం ప్రవేశపెట్టిన కశ్యప ఫించన్ పథకాన్ని త్వరలో పునరుద్ధరించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య ప్రకటించారు. గొల్లపూడిలోని కార్పొరేషన్ కార్యాలయంలో జులై 3వతేదిన 13జిల్లాల కోఆర్డినేటర్ల సమావేశంలో ఆయన వెల్లడించారు. పేద బ్రాహ్మణుల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను అందరికీ మరింత చేరువయ్యేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు 1వ తరగతి నుంచి విదేశీ విద్యవరకు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా దరకాస్తుచేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా గుంటూరుజిల్లా కోఆర్డినేటర్ శిరిపురపు శ్రీధర్ ఆధ్వర్యంలో చైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. సమావేశంలో చిత్రపు హనుమంతరావు ఉచ్చి భువనేశ్వర ప్రసాద్,రాణిశ్రీనివాస్,కె.కుసుమకుమారి,సేరి రామయ్యపంతులు,రఘునందన రావవు,సముద్రాల హనుమంతరావు, సూరంపూడి కామేస్,గందూరి మహేష్,బాలాజీ జనార్ధనశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ నూతన యం.డి.గా భవానీ శంకర్

కార్పొరేషన్ చైర్మన్‌గా ఐ.వై.ఆర్ కృష్ణారావును ప్రభుత్వం తొలగించిన తర్వాత అప్పటి వరకు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న వెంకట్ చెంగవల్లి రాజీనామాచేశారు. వారి స్థానంలో కార్పొరేషన్‌లో అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న భవానీ శంకర్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు.

# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ పథకాలు!

కార్పొరేషన్ 12పథకాలను రూపొందించింది.అవి:

**1.గాయత్రి పథకం:** చదువులో అత్యధిక మార్కులు సాధించిన వారికి వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే పథకం ఇది.

**2.భారతీ పథకం:** 1వ తరగతి నుండి పి.జి వరకు,అంతేగాక విదేశాల్లో చదువుకోసం ఆర్థిక సహకరాం అందిఇంచే పథకం. రూ.5వేల నుంచి 10లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది.

**3.వశిష్ట పథకం:** ఈ పథకం ద్వారా వారు చదివిన చదువును బట్టి తగు శిక్షణ ఉచితంగా ఇవ్వబడుతుంది.బ్యాంకు,గ్రూప్-1, 2,3 పరీక్షలకు శిక్షణ,శిక్షణతోపాటు వారికి శిక్షణాసమయంలో వసతి,భోజనం కల్పిస్తుంది.

**4.ద్రోణాచార్య పథకం :** యువతకు స్కిల్ డవలప్‌మెంట్ కార్య క్రమం.

**5.చాణిక్యపథకం:** 3లక్షల రూపాయల నుండి 10లక్షల వరకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కలుగజేసి,సబ్సిడీ అందించే కార్యక్రమం.,దీంట్లోనే చాణక్య ఔత్సాహిక లఘు పారిశ్రామికవేత్తల పథకం: పరిశ్రమలు నెలకొల్పెవారికి సబ్సిడీతో కూడిన ఋణం ఇచ్చే పథకం.రూ.10లక్షలపైబడినవారికి.

**6.చరక పథకం:** 60సం॥లు దాటిన వారికి ఆరోగ్యశ్రీ తరహా రూ.2.50లక్షల వరకు ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం అందించే పథకం.

**7.కశ్యప పథకం:** 60సం॥లు దాటిన వారికి కుటుంబంలో ఇద్దరికైనా నెల నెలా పెన్షన్ రూ.వెయ్యి అందించే పథకం.ఆశ్రమంలో ఉండేవారికి నెలకు రూ.3వేలు అందిస్తున్నారు.

**8.గరుడ పథకం:** చనిపోయిన బ్రాహ్మణునకు అంత్యక్రియతలు జరిపేందుకు ఏర్పాటు చేసిన పథకం ఇది. ఈ పథకం క్రింద రూ.10వేలు కార్పొరేషన్ అందిస్తుంది.

**9.భార్గవ మ్యాచింగ్ పథకం:** బ్రాహ్మణ సామాజికవర్గాన్ని అభివృద్ధి పరచి,బలోపేతం చేయడానికి పెట్టిన పథకం,

**10.శ్రీకృష్ణ సుధామ పథకం:** కార్పొరేట్ సంస్థల నుంచి విరాళాలు సేకరించే పథకం వారి డబ్బును డిపాజిట్‌చేసి,వాటి వడ్డీతో వారు కోరుకున్న సేవా కార్యక్రమాలు చేయడం,

**11.అక్షయ బ్రాహ్మణ పథకం:** చిన్న మొత్తాల విరాళాలను సేకరించి,దాత కోరిన విధంగా సేవలందించే పథకం.

**12.వాలెంటీర్‌గా పనిచేయడానికి.“ప్రకాశం పథకం”**పేరుతో ప్రవేశపెట్టారు.ఈ పథకంతో ఏ బ్రాహ్మణుడైనా ఉచితంగా కార్పొరేషన్‌కు సేవలు అందించాలి. ఈ 12 పథకాలు ఉన్నాయి. అయితే వీటిలో భారతీ పథకం,కశ్యప పథకం,గరుడ పథకం చాలామందికి చేరువయ్యింది. చాణిక్యపథకం అనుకున్న ఎక్కువమందికి వినియోగపడలేదు.

## తెంగాణా,ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ వారికి విజ్ఞప్తి

తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బ్రాహ్మణ జనాభాపై సర్వే తక్షణం చేపట్టవలసి ఉంది. త్వరలో ఎన్నికలు కూడా వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 13జిల్లాల్లో కేవలం మూడు జిల్లాల్లోనే సర్వే పూర్తయ్యింది. బ్రాహ్మణులకు ఏదైనా మేలు చేయాలన్న తలంపు కార్పొరేషణ లేదా పరిషత్ వారికి “యజ్ఞోపవీతం” పత్రిక మిమ్ములను విజ్ఞప్తి చేస్తుంది. మీరు వెంటనే ఫల్స్ లేదా ఏదైనా ఏజెన్సీ ద్వారా పైనా జనాభా సర్వే చేయించాలి. సిస్టమేటిక్‌గా ఉండాలి. దీనివల్ల మన పూర్తి డేటా వచ్చేలా చూడాలి. దారిద్రరేఖకు దిగువ ఉన్న కుటుంబాలు ఎన్ని,నిరుద్యోగులు ఎందరు,పెళ్ళి కావలసిన వధూవరులు ఎంతమంది,విద్యచదవని వారు ఎందరు,విద్య చదువుతున్నవారెందరు,అల్పాదాయం కలిగిన వారెందరు తెలుసుకోవాలి. మన జనాభా సర్వే జరిగితే, జనాభాను బట్టి మన వాటా ను డిమాండ్ చేసి సాధించేందుకు అవకాశ మేర్పడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సర్వే సక్రమంగా జరగలేదనే చెప్పాలి. బ్రాహ్మణ సంఘాలు,కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్లు బాధ్యతాయుతంగా చేయలేకపోయారు. తగిన మెన్ వారికి లేరు. అందుకే ఎలక్ట్రానిక్ పరికరం ద్వారా ఈ జనాభా సర్వేను తయారు చేయాలి. ఎన్నికలప్పుడు మనపై ఎంతో అభిమానం,గౌరవం ప్రదర్శించేవారే,ఎన్నికలు అయిపోయిన తర్వాత మనవైపు కళ్లైన తెరవరు. “సర్వేజనా సుఖినోభవంతు”అనే కోరుకునే బ్రాహ్మణుని బ్రతుకు ఇలా తగలెడింది. ఒక్క యం.యల్.సి ఇవ్వరు,ఒక్క కార్పొరేషన్ (బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పడ బట్టి తప్పక (బ్రాహ్మణుని ఇవ్వాలి కాబట్టి ఇచ్చారు) పదవులివ్వరు. ఇదీ మనస్థితి. రాజకీయంగా,ఆర్థికంగా,విద్య,ఉపాధి,ఉద్యోగపరంగా మనకు న్యాయం జరగాలంటే సర్వే తప్పనిసరి మహాశయా!
కనుక ఆదిశన నడవండి.

**మౌనం కంటే పెద్ద తిట్టు లేదు.**

# తెలంగాణా బ్రాహ్మణ విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లు



బ్రాహ్మణ మహిళా సదస్సులో మాట్లాడుతున్న కెప్టెన్ లక్ష్మీకాంతరావు, చిత్రంలో రమణాచారి తదితరులు

**వార్తలు**


- 90%మార్కులు దాటితే 10వేలు
- విదేశీ చదువులకు రూ.20 లక్షల గ్రాంటు
- బ్రాహ్మణ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్
- బ్రాహ్మణ సంక్షేమపరిషత్ చైర్మన్ రమణాచారి

హైదరాబాద్ జూన్ 18 : పాఠశాల. ఇంటర్ స్థాయిలో 90శాతం పైబడి మార్కులు సాధించిన బ్రాహ్మణ విద్యార్ధులకు రూ10వేలు ఆర్ధిక సాయం అందిస్తామని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కేవీ రమణచారి అన్నారు. డీగ్రి స్థాయిలో 90శాతం పైబడి మార్కులు సాధించినవారికి రూ 15వేలు పీజి స్థాయిలో రూ20వేలు. ఇంజనీరింగ్ స్థాయిలో రూ.30వేలు ఇస్తామన్నారు. విదేశాలకు వెళ్లి చదువుకోనే బ్రాహ్మణ విద్యార్ధులకు రూ. 20 లక్షలు వివేకానందుని పేరిట గ్రాంట్ రూపంలో అందిస్తామని తెలిపారు. హైదరబాద్ రవీంద్రభారతిలో ఆదివారం పరిషత్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ మహిళా సదస్సు జరిగింది ఈ సందర్భంగా రమణచారి మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమానికి టీఆర్ఎస్ సర్కార్ పెద్దపీట వేసిందన్నారు. 18–60 ఏళ్ల లోపు బ్రాహ్మణులకు ఉచితంగా రూ. 2లక్షల వరకు వైద్య సదుపాయం అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. 60ఏళ్లు పైబబినవారికి రూ.3లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందించేందుకు నిర్ణయం తీసుకోనున్నామన్నారు. వేద పాఠశాలలు ప్రారంభించేవారికి ఆర్ధిక సహకారం అందిస్తామని . వేదవిద్యను పూర్తిచేసిన వారికి రూ.5లక్షలు ఫిక్సడ్ డిపాజిట్ చేస్తామని తెలిపారు. 75ఏళ్లు దాటిన వేద పండితులకు నెలకు రూ.2500 పారితోషికం అందించాలని నిర్ణయంచామన్నారు. తెలంగాణలో ఏదైనా పరిశ్రమ పెడితే ప్రభుత్వం 25% సబ్సిడి ఇస్తుందని, బ్రాహ్మణులు పరిశ్రమ పెడితే 25–50 శాతం సబ్సిడిని సంక్షేమపరిషత్ భరిస్తుందన్నారు. బ్రాహ్మణ మహిళలు సంఘంగా ఏర్పడి ఏదైనా పరిశ్రమ పెడితే వారికి ప్రోత్సాహం అందిస్తామన్నారు. వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇప్పటికే హైదరాబాద్, సూర్యాపేట, ప్రజ్ఞాపూర్‌లలో బ్రాహ్మణసదన్‌లు నిర్మించాలని నిర్ణయించామన్నారు. బ్రాహ్మణులకు తహసీల్దార్‌లు కులధృవీకరణ పత్రాలు అందించేలా ప్రభుత్వంతో మాట్లాడతామని తెలిపారు. ఇళ్లులేని పేద బ్రాహ్మణులకు మహిళల పేరిట ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని రమణాచారి తెలిపారు. సాయంచేస్తే మరచిపోలేని వ్యక్తిత్వం బ్రాహ్మణులదని ఎమ్మెల్సీ పురాణం సతీష్ అన్నారు. ఆసిఫాబాద్‌లో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ భవన్ నిర్మాణం కోసం కలెక్టర్‌తో మాట్లాడి ఎకరం స్థలం ఇప్పిస్తానని ఎమ్మెల్యే కోవా లక్ష్మి తెలిపారు. అనంతరం సంక్షేమ పరిషత్ సభ్యులు చైర్మన్ రమణాచారిని. ఎమ్మెల్యే లక్ష్మిని, ఎమ్మెల్సీ పురాణం సతీష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఆయాచితం శ్రీధర్, బ్రాహ్మణ సంక్షేమ సంఘం మహిళా సభ్యులు సులోచన, సుమలత ,లక్ష్మి సుజాత పాల్గొన్నారు.

## ఆలయాలన్నింటికీ స్వయం ప్రతిపత్తి ఉండాలి

ద్వారకా తిరుమల , జూన్ 25: ప్రభుత్వ ఆధీనంలో ఉన్న దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించే దిశగా చర్యలు తీసుకుంటామని బీజేపీ ఎంపీ సుబ్రమణ్యస్వామి అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకా తిరుమలలోని శేషాచలకొండపై గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్(జిహెచ్‌హెచ్‌ఎఫ్) సేవ్ టెంపుల్స్ ఆర్గ్ యుఎస్ఏ, అసోసియేషన్ ఆఫ్ ఫౌండేషన్ ఆఫ్ హిందూ రెలిజియస్ అండ్ చారిటబుల్ ఇనిస్టిట్యూషన్స్ ఏపీ సంయుక్త ఆద్వర్యంలో **అంతర్జాతీయ హిందూ ధార్మిక సమ్మేళనం** రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సుబ్రమణ్యస్వామి మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న నాలుగు లక్షల దేవాలయాలకు స్వయంప్రతిపత్తి కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కోర్టు ఆదేశాలు ఇస్తే నాలుగు నెలల్లో అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి చర్యలు చేపడతామని అన్నారు. దేశంలో 80శాతంగా ఉన్న హిందువులంతా బీజేపికి ఓటు వేసి గెలిపించాలని స్వామి కోరారు. భారతీయుల మనోభావాలు దెబ్బతినకుండా గోసంరక్షణ చేయాలని కోరారు. అహోబిళ జియర్‌స్వామి మాట్లాడుతూ దేవాలయాల్లో పనిచేసే అధకారులకు ఆగమం తెలిసి ఉండాలని అన్నారు. ఇతర మతాలకు చెందిన వారు అధికారులుగా ఉండకూడదని అన్నారు. ఎంవీఆర్ శాస్త్రీ మాట్లాడుతూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగి నిర్వహించుకునేలా హిందువులు చైతన్యవంతులు కావాలని అన్నారు. గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ సంస్థ బ్రాండ్ అంబాసిడర్ గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పురాతన దేవాలయాల రక్షణే తక్షణ కర్తవ్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మన దేశంలో 65 లక్షల దేవాలయాలు ఉన్నాయని, పురాతన దేవాలయాలు, శిధిలావస్థకు చేరిన దేవాలయాలను పునరుద్ధరించి మహాకుంభాభిషేకాలు నిర్వహించాలని తెలిపారు.దేవస్థానం చైర్మన్ ఎస్వీ సుధాకర్‌రావు, వివిధ మతాలకు చెందిన మఠాధీపతులు,,రాజేష్‌నాథ్‌జీ అఘోరి,అఘోరాలు,దేవస్థానం కార్యనిర్వహణాదికారి వేండ్రత్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

# బాబుగారు మీకిది తగునా?-కృష్ణ కృష్ణా ఇదేం పని మహాశయా!




తెలుగుదేశం ప్రభుత్వం బ్రాహ్మణులకోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే గొప్ప విషయం.ఆ కార్పొరేషన్‌కు బ్రాహ్మణుడే కావాలి కాబట్టి రిటైర్డ్ అయిన ఐ.ఏ.యస్,మచ్చలేని,నిజాయితీ గల వ్యక్తి అయిన ఐ.వై.ఆర్.కృష్ణారావవు తమ జాతివారికి సేవచేసుకొనేందుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి కోరడం,ఏదైనా కార్పొరేషన్‌కు రెండేళ్ళ పదవీకాలం కాగా, ఈ కార్పొరేషన్‌కు మూడేళ్ల పదవీకాలంతో జి.ఓను జారీచేయడం జరిగింది. ఐ.వై.ఆర్.జీతం భత్యంలేకుండా పనిచేస్తానని ఆయన వెల్లడించి,అదే మాటపై వుండి పనిచేస్తూ వచ్చారు. ఆయన పదవీబాధ్యతలు చేపట్టినాటినుండి అహర్నిశలు అదే తపనతో పలు పథకాలను రూపొందించి,వాటి అమలుకు కృషిచేశారు. ఈ పథకాల అమలులో ఎవరి ప్రమేయం లేకుండా ఆన్‌లైన్ ద్వారా దరకాస్తు,ఆన్‌లైన్ చెల్లింపులు జరిపిన ఏకైక కార్పొరేషన్‌గా తీర్చిదిద్దారు. ప్రతి సమావేశంలో ఐ.వై.ఆర్. స్వామిభక్తితో ఛంద్రబాబునాయుడిని,ఆప్రభుత్వాన్ని పొగుడుతూ,వారి పార్టీకి మనం రుణపడి ఉన్నామని ఆయన వెల్లడించడం జరిగేది. తనకు అప్పగించిన కార్పొరేషన్ ఎలాంటి ఆర్థిక సంక్షోభం చెందకుండా ఉండేందుకు కోఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి,దానికి చట్టభద్రతను కలుగజేశారు. కార్పొరేషన్ చాలా బాలారిష్టాలను ఎదుర్కొంది.కష్టనష్టాలన్నీ అనుభవించి గతనెల్లో గొల్లపూడిలో నూతనభవనం ఏర్పాటుచేయగలిగింది. కార్పొరేషన్ కార్యకలాపాలు ఎక్కువయ్యాయి.పథకాలకు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ల ద్వారా ప్రచారం విశేషంగా జరిగింది.దీంతో ఎక్కువ సంఖ్యలో బ్రాహ్మణులు కార్పొరేషన్ సహాయం కోసం అర్జులు చాస్తున్నారు.ఈ ఒత్తిడితో కార్పోరేషన్‌కు ఎక్కువ నిధులు కావాలని పలుసార్లు ఐ.వై.ఆర్.ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కానీ ఫలితం లేకపోయింది. దీంతో ఐ.వై.ఆర్.నిరాశనిస్పృహ చెందారు.

దీనికి తోడు దశాబ్దాల కాలంగా మరుగున పడిన ఆలయఅర్చకుల వంశపారం హక్కుకు సంబంధించిన జి.ఓను సి.యం దృష్టికి తీసుకొని పోకుండా దేవాదాయశాఖమంత్రితో విడుదల చేయించారు. ఇది వెలువడగానే ఐ.వై.ఆర్ రాష్ట్రంలోని కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్లతో,నియోజకవర్గకోఆర్డినేటర్లతో అన్ని ప్రాంతాల్లో బ్రాహ్మణ సంఘాలను కలుపుకొని ఆలయాల్లోచంద్రబాబుకు కృతజ్ఞగా పూజలు చేయించారు. తనకు తెలయకుండానే జి.ఓ.విడుదల కావడంపై చంద్రబాబు మండిపడ్డారు. కార్పొరేషన్‌కు నిధులు పెంచాలని ఐ.వై.ఆర్.డిమాండ్‌ను చంద్రబాడు త్రోసిపుచ్చారు. ఇలా ఇద్దరి మధ్యా గ్యాప్ పెరిగిందని పలువురు వెల్లడిస్తున్నారు.

ఛీఫ్‌సెక్రటరీగా చేసిన ఐ.వై.ఆర్‌కు ఎలాంటి ముందస్తు సమాచారంలేకుండా చంద్రబాబు ఆయనపైవేటు వేయడం సరికాదని బ్రాహ్మణులు ఎక్కువ సంఖ్యలో భావిస్తున్నారు.అవినీతికి తావులేని వ్యక్తి, ఎలాంటి మచ్చలేని వ్యక్తికి ఇలా చేయడం సరికాదని భావిస్తున్నారు.సి.యస్‌గాపనిచేస్తూ చనువున్న వ్యక్తి గనుక సమస్యను చంద్రబాబు లౌక్యంగా పరిష్కరించకుండా వ్యవహరించారని ఆయనపై మండిపడుతున్నారు. ఆయను నేరుగా రాజీనామా చేయమని తానుగానీ,తన ప్రస్తుత సి.యస్‌తోగానీ అడిగించడం చేయలేదు.3ఏళ్ళ పదవీకాల జి.ఓను 2ఏళ్లకే కుదించడంలాంటివి చేస్తే బాగుండేది. వివిధ కార్పొరేషన్లలో అవినీతి,ఆశ్రితపక్షపాతం జరుగుతుంటే వాటిపై చర్యలేకుండా ఐ.వై.ఆర్‌పై చర్యతీసుకోవడం బ్రాహ్మణేతరులుసైతం విమర్శిస్తున్నారు.

ఇక అసహనంతో ఉన్న ఐ.వై.ఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకమైన పోస్టులను సోషల్‌మీడియాలో పెట్టడం నిజంగా తప్పే.దానికి ఆయనకు మొమోలాంటిది ఇవ్వవచ్చు.కానీ ఇలాంటి దుశ్శాహసం చేయడం తగినది కాదు.ఐ.వై.ఆర్.తన స్వార్థానికి ఏమైనా వినియోగించుకున్నారా? ఒక్కసారి చంద్రబబాబు ఆలోచించాలి.ఇది ఆయన తొందరపాటు చర్యని చెప్పక తప్పదు.జీతభత్యం లేని పదవి,కనీసం కారు కూడా లేని కార్పొరేషన్ చైర్మన్‌గా ఐ.వై.ఆర్.నిర్వహించారు.తన వల్ల ఎలాంటి ఆర్థిక భారం పడకూడదని కోరుకున్నారు.అదేవిధంగా నడుచుకున్నారు. జీతంభత్యం లేని పదవి నిర్వహిస్తున్న వ్యక్తిపై వేటు హాస్యాస్పదమే కాదా?మీరే ఆలోచించండి బాబుగారు!

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి, బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**జీవితచందాదారునికి సంధ్యావందన వి.సి.డి+సంధ్యావందనం పుస్తకం పంపబడును**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**
**10మంది తో వార్షిక చందా రూ.200/-చొ॥న రూ.2000/- చెల్లించిన మరొకరికి**
**ఉచితంగా పత్రిక పపంబడుతుంది.వివరాలకు: 9966250595.సంప్రదించండి.**



# బ్రాహ్మణౌన్నత్యము

రచన:- శ్రీ మేరికపూడి సీతాపతిరావు,గుంటూరు

గత సంచిక తరువాయి. . .

**పి**తృకార్యాలు, తండ్రి, తల్లిదండ్రులు లేని వాళ్లు పోయిన పెద్దలకు చేసేవి. తద్దినాలు - ఆబ్దికాలు - ఇవి దైవ కార్యం కన్నా ముఖ్యమైనవి, తర్పణాలు కూడా చాలముఖ్యం, అమావాస్య, మహాలయ పక్షంలో నూవ్వులతో నీళ్లు వదలటం, ఇది కూడా ముఖ్యంగా చేయవలసిన విధి. దీనిని కూడా పెద్దలనుంచి గ్రహించాలి. ఈ రెండు కార్యక్రమాలు నిర్వహిస్తే బ్రాహ్మణధర్మాలు చాలావరకు అనుసరించినట్టే భావించవచ్చు. రామాయణ భారతాల్లో ఋషుల గొప్పదనం వాళ్లు చేసిన మహాకార్యాలు కనిపిస్తవి. ఇది తపశ్శక్తి, ఇంత శక్తి ఉన్నది కనుకే అవతారపురుషులైన రామ,కృష్ణులు కూడా మునులను చూడగానే తామే ముందుగా నమస్కరించేవాళ్లు వాళ్ల ఆశీర్వ చనాలు స్వీకరించేవాళ్లు, వాళ్లసూచనలు పాటించేవాళ్లు, వనవాసంలో రాముడు మునుల నడిగి వాళ్లు చెప్పినట్టు చేసే వారని రామాయణం వివరిస్తున్నది.

జరత్కారుడు-మనం చెప్పుకొన్న సంధ్యా వందనం పితృకర్మల గొప్పదనం వివరించే కథ ఒకటి భారతం ఆదిపర్వంలో కనిపిస్తుది, జరత్కారుడని ఒక ఋషి ఆయనగారు సంసార జంజాటానికి భయపడి దూరమై మునివృత్తితో జీవిస్తూన్నాడు. ఒకనాడాయన హిమాలయాల్లో ఒక దారినపోతూ ఒక విచిత్రమైన దృశ్యం చూశాడు. ఒకే ఒక కుంగపేరున్న ఒక చెట్టు దానికొమ్మలనిండా కొందరు తలక్రిందులుగా వ్రేలాడి ఉన్నారు. దానికి ఉన్న ఒకే ఒక వేరును ఒక ఎలుకు కొరుకుతున్నది, వేరుకొంతవరకు శిథిలమై ఉన్నది. మిగిలింది గూడా శిథిలమైతే ఆ చెట్టు విరిగి క్రింది లోయలో పడుతుంది, జత్కారుడికాశ్చర్యం వేసి ఆ కొమ్మలకు వ్రేలాడుతున్నవారిని ఇదేమి తపస్సు, ఎందుకిట్లా తలక్రిందులు గా వ్రేలాడుతున్నారని అడిగెను. వారు అయన ఇది తపస్సు గాదు, మావంశంలో ఒక కుల నాపకుడు పుట్టెను. వాడు కింద ఉన్న కుంగటేరు, వాడు వివాహం చేసుకుని సంతానం కనలేదు. ఆ వేరును కొరికే ఎలుక మృత్యువు, మేము పితృ దేవతలము వాడు వివాహం చేసుకుని కొడుకును కనకపోతే ఆ వేరు తెగి మేము క్రిందపడతాము ఇక మా పుట్టగతులుం డవు, నీవెవరో పుణ్యాత్ముడి లాగున్నావు. మా వాడికి మా దీనస్థితిని తెలిపి వివాహం చేసుకోమని చెప్పమన్నారు. జగత్కా రుడు అతని పేరేమిటన్నాడు వారు జగత్కారుడన్నారు, విషయం గ్రహించిన జగత్కారుడు వాడిని నేనే మీ కోరిక మేరకు వివాహ మాడతాను. అయితే ఒక నియమం. నా పేరున్న కన్య దొరికి తేనే వివాహమాడతానన్నాడు. తన పేరున్న కన్య కోసం లోకాలన్నీ తిరిగేడు. దొరకలేదు. చివరకు నాగలోకం చేరేడు, అక్కడ వాసుక చెల్లెలు జగత్కారుడికి కనిపించింది మళ్లీ ఒక నియమంతో -నామాటకు ఈ అమ్మాయి ఎదురు చెబితే వదలివేస్తాను-వివాహం చేసుకున్నాడు, కొన్నాళ్లకామె చూలాలయింది. ఒకనాడు జగత్కారుడు ఆమె ఒడిలో తలపెట్టుకొని నిద్రిస్తున్నాడు పగటిసమయాన. క్రమంగా సంధ్యా సమయమైంది, సూర్యుడు ఎర్రబడ్డాడు, ఋషులు దండక మండలాలతో సంధ్య వార్చటానికి నదీ తీరం చేరుతున్నారు, తన ఒడిన నిద్రిస్తున్న భర్తను చూచి జగత్కారువు - సంధ్యా సమయమైంది. ఈయన నిద్రబోతున్నాడు, సమయానికి అర్ఘ్య ప్రధానం చేయకపోతే దోషం కలుగుతుంది. నిద్రలేపితే నిద్రాభంగమవుతుంది. ఏమి చేయాలి ?అని ఆలోచించి-తన భర్తను నిద్రలేపి సూర్యుడస్తమిస్తున్నాడు, అర్ఘ్య ప్రదానం చేయండి అని చెప్పింది. జరత్కారుడు ఎర్రని సూర్యునివంటి మండే కళ్లతో ఆమెతో ఏమి నా అర్ఘ్యం స్వీకరించకుండానే సూర్యుడస్త మిస్తాడను కొన్నావా?నన్ను నిద్రలేపి నామాటకు ఎదురు చెప్పేవు, అనుకున్న నియమం ప్రకారం నిన్ను వదలివేస్తున్నాను. పుట్టినింటికి వెళ్ళమన్నాడు, ఆమె వెళ్లింది ఆస్తీకుడనే కొడుకును కన్నది, వాడే సర్పయాగాన్ని నివారించి సర్పాలను కాపాడతాడు, ఇది తరవాతి కథ.

ఈ కథలో సంతతి లేని పితృదేవతలు ఎట్లా బాధపడతారో వివరమున్నది. కనుక వివాహం, పుత్రసంతతి ముఖ్యబాధ్యతలు **ఇక రెండవది.** జరత్కారుడు సూర్యుడు నా అర్ధ్యం స్వీకరించకుండానే అస్తమిస్తాడా అన్నాడు, అంటే జరత్కారుడు అర్ధ్యం ఇవ్వకపోతే సూర్యుడు అస్తమించడు, ఇది ఆయన తపశ్శక్తి సంధ్యా, వందన శక్తి, ఆయనకింత శక్తి ఉన్నదని ఎరుగని జంత్కారువు ఆమెను నిద్రలేపింది, కనుక నియతంగా సంధ్యావందనం చేయాలి, శక్తిని సంపాదించాలి. ఈ శక్తి బ్రాహ్మణున్ని, ఇతర దుష్ట శక్తుల నుండి కాపాడుతుంది. తనతోపాటు లోకాలను కాపాడుతుంది. కనుక నియతంగా సంధ్యా వందనం చేయాలి. ప్రయాణంలోనయినా సంధ్యాసమయంలో మానసికం మంత్రాలు చదువుతూ చేయాలి. కుడి చెవిని పట్టుకుంటే నీళ్లను తాకినట్లే, కనుక ఆచమనం అర్ఘ్యం వంటివి కుడి చెవిపటుకొని నీటితో చేస్తూన్నట్టే భావించాలి. మంత్రాలు పైకి వినబడగూడదు.

***వేద వ్యాస మహర్షి జన్మవృత్తాంతము.***

వేదవిభాగమొనర్చినవాడు. పద్దెనిమిది పురాణములను, పద్దెనిమిది ఉప పురాణములను రచించిన వ్యాస మహర్షి జన్మ క్రమం చత్రమైనది.

మిగతా ప్రక్కపేజీలో . . .

**11వ పేజీ తరువాయి. . .**

సామాన్య మానవుల జన్మవంటిదిగాదు. తన జన్మక్రమాన్ని భారతంలో తానే వివరించాడు మహర్షి .వసురాజని గొప్ప రాజు ఒకడున్నాడు. అతడు ఇంద్రుని మిత్రుడు. వసురాజు భార్య ఋతుమతి ఆయినది. అంటే ఆ సమయంలో ఆమె భర్తతో కలిస్తే సంతానం కలుగుతుంది. వసురాజామెకు మాంసం తెచ్చిపెట్టటానికి అడవికి వెళ్ళి ఆమెనే తలచుకొని కామపరవశుడైనాడు. ఆయనలోనుండి గొప్ప తేజం వెలువడింది ఆయన దాన్ని ఒక ఆకుతో కట్టి తన పెంపుడు డేగ మెడకు కట్టిదానిని తన భార్యకిమ్మని పంపేడు. ఆది సముద్రంమీద పోతుంటే ఒక గ్రద్ద ఆ డేగ మెడకున్నది ఆహారంగా భావించి దాని మీద యుద్ధం చేస్తుంటే దాని మెడనున్న ఆకులోనుంచి రెండు బిందువుల తేజస్సు సముద్రంలో పడింది.ఆ రెండు చుక్కలను ఒక చేప మ్రింగింది. దానికి గర్భం వచ్చింది. చేపలు పట్టుకునే జాలరి వేసిన వలలో ఆ చేప పడింది. దాన్ని ఒడ్డుకు లాగి పొట్ట కొశాడు జాలరి దాని పొట్టలోనుంచి ఒక బాలుడు, ఒక బాలిక వచ్చారు. చేపకు శాపవిముక్తి కలిగింది. ఆ సంతానం వసురాజుదని చెప్పింది జాలరివాళ్లను వసురాజు దగ్గరకు తీసుకొనిపోతే ఆయన బాలుని ఉంచుకొని బాలికను నీవే పెంచుకొమని జాలరికిచ్చాడు. ఆ అమ్మాయి చేపకడుపున పుట్టినందువల్ల చేపల కంపుతో ఉన్నందువల్ల మత్స్యగంధీ అని పేరు పెట్టిపెంచుకొంటున్నాడు. సత్యవతి అని కూడా పేరుపెట్టి ఆమెకు పడవ నడపడం నేర్పాడు. ఆమె మునులను యమునానది దాటిస్తూ ఉంటుంది. ఒకనాడు వశిష్టుడి మనువడు పరాశరుడు ఆమె పడవలో యమున దాటుతున్నాడు. ఆయన ఆమె జన్మక్రమాన్ని దివ్యదృష్టితో చూచి ఇప్పుడు నీవల్ల నాకొక కొడుకు కావాలన్నాడు. ఆమె తెలివిగలది. కాదంటే ముని శపిస్తాడేమోనని **1.** నా శరీరమంతా చాపల కంపుకొడుతున్నది. నామీద నీకెట్లా కామం కలిగింది. **2.**నేను నీకు కొడుకును కనిస్తే నేను కన్యను కాకపోతాను. ఇక నా సంగతేమిటి **3.**ఇంతమంది చూస్తున్న ఈ పగటి కాలంలో నీ కోరిక తీర్చటమెట్లా అని అడిగింది. పరాశరుడు ఇది మొదలు నీ శరీరం నుండి సుగంధం వెలువడుతుంది. ఆది ఒక యోజనం మేర వ్యాపిస్తుంది. నిన్ను యోజనగంధి అంటారు. నీవు కొడుకును కన్నా, కన్యగానే ఉంటావంటూ చుట్టూ నల్లనిమంచు ఆవరింపజేసి చేసిన సమాగమంతో మరుక్షణమే ఆమెకు దండక మండలాలు ధరించిన కొడుకు పుట్టేడు. పుట్టిన మరుక్షణమే పెరిగి పెద్దవాడై తల్లికి నమస్కరించి నేను హిమాలయాలకు వెళ్ళి తపమాచరిస్తాను. అవసరమైనప్పుడు తలచుకో వస్తానని హిమాలయాలకు వెళ్లాడు. ఇట్లా పుట్టినవాడే **వ్యాస మహర్షి**. సత్యవతి కొడుకు కనుక సాత్యవతేయుడని , నల్లని మంచుతో కూడిన ద్వీపంలో జన్మించాడు కనుక కృష్ణద్వైపాయనుడని, పరాశరుని కొడుకు గనుక పారాశర్యుడిని పేర్లు. వ్యాసుడు మనలాగా తొమ్మిదినెలలు అమ్మ కడుపులో పెరగలేదు. దండక మండలాలతో జన్మించాడు. పుట్టిన మరుక్షణమే పెరిగి పెద్దవాడైనాడు. ఇటువంటి వ్యాసమహర్షికి కూడా కులాన్ని అంటుకట్టే నేటి మేధావులకు దూరంగా ఉండటం కన్నా చేయగలదేమున్నది. ఐదువేలేళ్లనాడే వ్యాసుడు తన జన్మక్రమాన్ని వివరించాడు. ఇది మన ఉహకందనిది. **ఇంకా వుంది ! వచ్చేనెల్లో కలుద్దాం!**

## జాతకంలో కాలసర్ప దోషం ఉంటే లాభమే?

భారతీయులు ముఖ్యంగా హిందువులకు భక్తి విశ్వాసాలతో పాటు మూఢ విశ్వాసాలు ఎక్కువే .వాటిలో జ్యోతిష్యం కూడా ఒకటి. కేవలం దిన , వార, మాస ఫలాల్లోనే వివాహ సమయాల్లోనూ జాతకాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. జన్మ నక్షత్రాలకు, రాశులకు తగిన వధువు లేదా వరుడిని నిర్ణయించి ముహుర్తాలు ఖరారు చేస్తారు. అయితే కొంతమంది రాశి చక్రంలో కాలసర్ప దోషం ఉంటే భయంతో వణికిపోతారు. దీని వల్ల తమకు చెడు జరుగుతుందని గుడ్డిగా నమ్మి పూజలు శాంతి హోమాలు జరిపిస్తుంటారు. కానీ ఈ దోషం వల్ల కేవలం చెడు మాత్రమే అపుడప్పుడూ మంచి కూడా జరుగుతుంది. నవగ్రహ కూటమిలోని రాహు, కేతువులే కాకుండా మిగతా గ్రహాలన్నీ ఆ రెండింటి చట్రంలో ఇరుక్కుపోతే కాలసర్ప దోషం సంభవిస్తుంది. ఆ సమయంలో జన్మించిన వారికే మాత్రమే దోషం ఉంటుంది. ఈ దోషంతో అశుభమే జరుగుతుందని భావించడం పొరపాటు. కొన్నిసార్లు మంచి దోషాలు కూడా ఉంటాయి.



బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాపట్లలో మూడురోజులపాటు జరిగిన పియోజక కోర్డినేటర్ల శిక్షణాతరగతులో పాల్గొన్న బాపట్ల యం.యల్.ఏ.కోన రఘుపతి.వారి ప్రక్క ఆశీనులైన కార్పొరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్ కృష్ణారావు.

ధారా వాహికం

# ఉపనిషత్కథలు: అమరుడెవరు?



**గత సంచిక తరువాయి . . .**

**"ఓ సౌర్యాయణీ ! చూడడం, తాకడం, గుర్తుకు తెచ్చుకోవడం, వినడం, వాసన చూడడం, ఆలోచించడం, గ్రహించడం, వీటన్నింటికీ కర్త అయి దేహానికి సంబంధించిన ఇంద్రియాలన్నింటి గురించి తెలుసుకునే జీవుడే పురుషుడు అని పిలవబడుతున్నాడు. అజ్ఞానం, శరీరం, గుణాలు, నాశనం లేనివాడుగా, పవిత్రమైనవాడుగా పరబ్రహ్మాన్ని తెలుసుకున్నవాడే నాశనం లేని పరబ్రహ్మాన్ని పొందుతున్నాడు. అటువంటి వాడే అన్నీ తెలిసినవాడు"** అని వివరించాడు పిప్పలాద మహర్షి.

తరువాత శిబి కొడుకు సత్యకాముడు లేచి పిప్పలాద మహర్షి దగ్గరికి వచ్చి " **పూజ్యుడైన మహర్షీ! జీవితం చివరి వరకూ ఓంకార మంత్రాన్ని ధ్యానం చేసిన మానవుడు ఏ లోకాల్ని పొందుతున్నాడో దయచేసి తెలియచెయ్యండి"** అడిగాడు.

సత్యకాముడితో పిప్పలార మహర్షి **"సత్యకామా!** 'ఓం' అనేది మూడక్షరాల కలయిక. ఈ ఓంకార మంత్రం ఉన్నతస్థితి, సాధారణస్థితి అని రెండు విధాలుగా ఉంటుంది. ఇది పరబ్రహ్మ స్వరూపం. ఓంకారాన్ని ఏ రూపంలో అయితే సాధకుడు ఉపాసిస్తాడో దాని ప్రకారం ఆ రెండు స్థితుల్లో ఒక స్థితిని పొందుతాడు. అది ఏ విధంగా జరుగుతుందో చెప్తాను విను.

ఓంకారాన్ని ఉపాసించేవాడు ఓంకారంలో ఉన్న మూడు మంత్రాల్లో మొదటిదైన 'అకార'మాత్రను ఉపాసిస్తే జ్ఞానాన్ని పొందుతాడు. మరణించిన తరువాత ఋగ్వేద దేవతలు అతణ్ణి మానవలోకానికి తీసుకుని వస్తారు. అంటే, ఉత్తమమైన మనవజన్మని పొందుతాడు. తపస్సు, బ్రహ్మచర్యం, భగవంతుని యందు అమితమైన విశ్వాసం వంటి వాటిని అలవరచుకుని మోక్షాన్ని పొందుతాడు. రెండవదైన 'ఉకార'మాత్రని ఉపాసిస్తే మనస్సుతో తాదాత్మ్యం చెందుతాడు. మరణించిన తరువాత యజుర్వేద దేవతలు అతణ్ణి చంద్రలోకానికి తీసుకుని వెళతారు. అక్కడ సుఖాల్ని అనుభవించిన తరువాత తిరిగి బూలోకంలో జన్మిస్తాడు. అకార ఉకార మకారాలు అనబడే మూడు మాత్రలని ఏకం చేసి ఓంకారాన్ని ఉపాసిస్తూ భగవంతుణ్ణి ధ్యానించినవాడు తేజోవంతుడైన సూర్యుడితో ఏకమవుతాడు. పాము కుబుసం పాము నుంచి ఎలా విడిపోతుందో అదే విధంగా అతడు చేసుకున్న పాపాలు అతణ్ణి విడిచి పోతాయి. మరణించిన తరువాత అతణ్ణి సామవేద దేవతలు బ్రహ్మలోకానికి తీసుకుని వెళతారు. ఈ విధంగా బ్రహ్మలోకాన్ని పొందినవాడు అన్ని ప్రాణుల్లోను నివసిస్తూ , అందరితో పూజింపబడే పరబ్రహ్మను అక్కడ చూస్తాడు.

సత్యకామా! ఓంకారం యొక్క అకార, ఉకార, మకారాలు అనబడే మూడు మాత్రలు ఎంత ఉపాసించినా మరణం నుంచి తప్పించలేవు. ఒకదాన్ని మాత్రమే తీసుకుని ఉపాసిస్తే ఉపయోగం ఏదీ ఉండదు. మళ్ళీ మళ్ళీ జన్మలు పొందాల్సి వస్తుంది. ఈ మాత్రలు మూడింటినీ ఒకదానితో మరొకదాన్ని కలపి వాటిని విడదీయకుండా ధ్యానం చేస్తూ పరమాత్మను కూడా కలిపి ధ్యానం చేస్తే అముడౌతాడు. ఓంకార మాత్ర యొక్క గొప్పతనాన్ని తెలుసుకున్న సాధకుడు జాగ్రత్, స్వప్న, సుషుప్త వ్యవస్థల్లో కూడా ఏమాత్రమూ చలించడు.

నాయనా! ఓంకారాన్ని అకారమాత్రతో ఉపాసన చేసిన వాణ్ణీ ఋగ్వేద దేవత మానవలోకానికి చేరుస్తుంది. ఉకార మాత్ర ఉపాసన చేసినవాణ్ణీ యజుర్వేదానికి సంబంధించిన దేవత చంద్రలోకానికి చేరుస్తుంది. మకార మాత్రని ఉపాసన చేసినవాణ్ణీ సామవేద దేవత బ్రహ్మలోకానికి చేరుస్తుంది. మూడు మాత్రలు కలిసిన ఓంకారమైన ప్రణవ స్వరూపాన్ని తెలుసుకుని ఉపాసన చేసిన జ్ఞానవంతుడు అన్ని అవస్థల్లోను ప్రశాంతతని పొందుతున్నాడు. ముసలితనం, భయం లేనిది, శాశ్వతమైంది, సత్యమైంది, చావు పుట్టుకలు లేనిది అయిన పరబ్రహ్మను చేరుతున్నాడు.

అంటే అకార, ఉకార, మకార మాత్రల్ని విడి విడిగా ఉపాసన చెయ్యడం వల్ల అనుకున్న ఫలితాన్ని, గొప్ప ఫలితాన్ని పొందలేరు. పూజలు, ప్రార్ధనలు, భజనలు వంటివాటి ఫలితం అకార మాత్ర ఉపాసన వల్ల కలుగుతుంది. యజ్ఞాలు, యాగాలు, వ్రతాలు వంటి వాటి వల్ల కలిగే ఫలితం ఉకార మాత్ర ఉపాసన వల్ల కలుగుతుంది. మకార మాత్రను ఉపాసించడం వల్ల జ్ఞాన మార్గం దొరుకుతుంది. మూడుమాత్రల్ని కలిపిన ఓంకారాన్ని ఉపాసన చెయ్యడం వల్ల చావు పుట్టుకలు లేని జన్మరాహిత్యం కలుగుతుంది అని వివరించి అర్ధమయిందిగా అని సత్యకాముణ్ణి అడిగారు మహర్షి. తన సందేహం తీరిందని వినయంగా చెప్పాడు సత్యకాముడు. తరువాత భరద్వాజుడి కొడుకు సుకేశుడు పిప్పలద మహర్షికి నమస్కరించి "ఆచార్య! పదహారు కళలు ఉన్న పురుషుడు నీకు తెలుసా అని కోశలదేశపు యువరాజు హిరణ్యానాభుడు నన్ను అడిగాడు. అందుకు నేను 'నాకు తెలియదు. తెలిస్తే నీకు

**మిగతా ప్రక్కపేజీలో . . .**

**మౌనాన్ని జయించగలిగే వాదన ఏదీ ఇప్పటిదాకా పుట్టలేదు.**

### 13వ పేజీ తరువాయి. . .



చెప్పకుండా ఉండను కదా. అబద్ధం మాట్లాడేవాడు పూర్తిగా నాశనాన్ని పొందుతాడు. అబద్ధం చెప్పగల సామర్థ్యం నాకు లేదు అన్నాను. నేను అలా చెప్పగానే యువరాజు మాట్లాడకుండ తన రథం ఎక్కి వెళ్ళిపోయాడు. నాకు కూడా ఆ సందేహం అలాగే ఉండి పోయింది. పదహారు కళలున్న పురుషుడు ఎక్కడ ఉన్నాడో నాకు తెలియచెయ్యండి" అని వినయంగా అడిగాడు.

పిప్పలాదమహర్షి'భరద్వాజా! నువ్వు చెప్పిన ఆ పురుషుడు ఆత్మ ఈ శరీరం లోపలే ఆత్మ ఉంది. పదహారు కళలు దాన్నుంచే ఉద్భవించాయి. ఆ ఆత్మ హిరణ్యగర్భుడు. "శరీరంలోంచి ఎవరు బయటికి వెళుతుంటే 'నేను' బయటికి వెళ్ళిపోయినవాడిగా చెప్పబడుతున్నాను. శరీరంలో ఎవరు ఉండడం వల్ల 'నేను' శరీరంలోనే ఉంటున్నాను" అదే ఆత్మ. అదే హిరణ్యగర్భుడు.

వ్యక్తి మరణించాడు అని ఎలా నిర్ణయిస్తారు? ఇంద్రియాలుగాని, మనస్సుగాని పనిచెయ్యకపోతే రాన్ని మరణం అని అనరు. ఎప్పుడైతే మనిషిలోంచి ప్రాణం బయటికి పోతుందో అప్పుడే మనిషి మరణించాడు అని అంటారు. ఆ హిరణ్యగర్భుడే ప్రాణం, శ్రద్ధ, ఆకాశం, వాయువు, అగ్ని, నీరు, భూమి, పది ఇంద్రియాలు, మనస్సు, అన్నం, బలం, తపస్సు, వేదాలు, కర్మ, కర్మఫలాలు అనబడే స్వర్గలోకాలు, ప్రాణాల నామాలు అనే పదహారు కళల్ని సృష్టించాడు. సముద్రం నుంచి పుట్టిన నదులు గంగ, గోదావరి వంటి పేర్లతో ప్రవహించి తిరిగి సముద్రంలో కలిసిపోతున్నాయి. తరువాత అవి తమ పేర్లను పోగోట్టుకుని సముద్రంగానే పిలువబడుతున్నాయి. అరే విధంగా పరమాత్మ నుండి పుట్టిన పదహారు కళలూ పరమాత్మలోనే లీనమయి పరమాత్మగానే పిలవబడుతున్నాయి. పదహారు కళలతో ఉద్భవించిన వ్యక్తి అవయవాలు లేని ఆత్మ మరణం లేకుండా ఎప్పటిలాగే విరాజిల్లుతుంది. అంటే ఆత్మానుభూతి ఆత్మకే కలుగుతుంది కాని వ్యక్తికి కాదు.

రథచక్రం ఇరుసులో ఆకులు ఎలా పెట్టబడి ఉంటాయో అదే విధంగా ఆత్మలో పదహారు కళలు నిక్షిప్తమై ఉంటాయి. అటువంటి ఆత్మస్వరూపుడైన పురుషుణ్ణి తెలుసుకుంటే ఏ వ్యక్తికీ మరణం గురించి భయం ఉండదు. దానివల్ల జన్మరాహిత్యాన్ని పొందవచ్చు. అన్నింటికంటే ఉత్తమమూన ఆత్మ గురించి నాకు తెలిసినదాన్ని మీకు మొత్తం తెలియచేశాను. దీనికంటే మించింది ఏదీ లేనేలేదు" అని పిప్పలాద మహర్షి శిష్యులతో చెప్పారు.

సుకేశుడు మొదలైన ఆరుగురు శిష్యులు పిప్పలాద మహర్షి చెప్పినదాన్ని శ్రద్ధగా విని ఆయనతో " మమ్మల్ని అజ్ఞానసాగరం నుండి తప్పించి మోక్షమార్గంలో నడిపిస్తున్న మీరే మాకు తండ్రి. ఓ దేవర్షి ! తండ్రీ! మీకు మా నమస్కారం! తండ్రీ మీకు నమస్కారం! " అని చెప్పి ఆయన అనుమతి తీసుకుని తమ నివాసాలకు వెళ్ళిపోయారు. **సమాప్తం**


**యజ్ఞోపవీతం చేతపట్టి**
**బ్రాహ్మణుడిగా గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను**
**వినియోగించుకొని**
**తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి !!**


ఆనందకరమైన జీవనానికి హిందూమతమే ఆధారం...
ఇవి నా మాటలు కావు మిత్రమా..
ఈరోజున ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో చెప్తున్న అక్షరసత్యం

## పోప్ సంచలన వ్యాఖ్యలు...

నాకు యేసుక్రీస్తు మీద నమ్మకం లేదు, కేవలం ఈ సుఖానికి బానిసలా గడుపుతున్నాను, మళ్లీ జన్మంటూ ఉంటె భారతీయుడిగా హిందువుగా పుట్టాలని ఉంది.. -పోప్
పోప్ వాఖ్యల్ని సమర్థించిన బ్రిటన్ ప్రదాని.. తను కూడా అదే కోరుకుంటున్నానని వెల్లడి.



వార్తలు

# బ్రాహ్మణ సమస్యలపై సంఘటిత పోరాటం




**పాతగుంటూరు:**బ్రాహ్మణులు ఐకమత్యంగా ఉండి సమస్యలపై పోరాడి సాధించుకోవాలని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పిలుపునిచ్చారు. ఆదివారం గుంటూరు శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరంలో బ్రాహ్మణ ఆత్మగౌరవ సభ జరిగింది. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేసిన ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావుకు జరిగిన అవమానం , తదనంతర పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సభను నిర్వహించారు. సభకు కోన రఘుపతి అధ్యక్షత వహించగా మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రఘుపతి మాట్లాడుతూ ఐవైఆర్‌పై రాష్ట్ర ప్రభుత్వం అకారణంగా నిందలు మోపి పదవి నుంచి తొలగించడం బ్రాహ్మణులను అవమానించడమేనన్నారు. బ్రాహ్మణుల అభ్యున్నతికోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటిని చంద్రబాబు ప్రభుత్వం విస్మరించిందన్నారు.. మల్లాది విష్ణు మాట్లాడుతూ ..వాట్సాప్,ఫేస్‌బుక్‌ల ద్వారా ఐవైఆర్‌పై నిందలు మోపుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. 2019 బ్రాహ్మణులకు న్యాయంచేసే ప్రభుత్వాలకు మాత్రమే ఓటేసేలా వారిని చైతన్య పరుస్తామన్నారు. కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఏలేశ్వరపు జగన్మోహనరాజు, బీజేపీ నేత వేంపాటి విష్ణు, అర్చక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అగ్నిహోత్రం ఆత్రేయబాబు ప్రసంగించారు.

# అర్చకులకు పదవీ విరమణ సరికాదు



ద్వారక తిరుమలలో శ్రీస్వరూపా నందేంద్ర సరస్వతి, సమ్మేళనానికి తరలివెళుతున్న శ్రీస్వరూ నందేంద్ర సరస్వతి, ప్రముఖులు

**ద్వారకాతిరుమల:** కొత్త దేవాలయాలను నిర్మించడం కంటే పాత ఆలయాలను పునరుద్ధరించి కుంభాభిషేకాలు నిర్వహించడం మంచిదని విశాఖపట్నం శారదా పీఠాధీపతి శ్రీస్వరూపా నందేంద్ర సరస్వతి అన్నారు. ఆలయాల్లో అర్చకులకు పదవీ విరమణ లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నందేంద్ర సరస్వతి అన్నారు. ద్వారకాతిరుమలలో శేషాచలకొండపై మాధవ కల్యాణ మండపంలో గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేష న్(జిహెచ్‌హెచ్‌ఎఫ్) సేవ్ టెంపుల్స్ ఆర్గ్ యుఎస్‌ఏ, అసోసియేషన్ ఆఫ్ ఫౌండేషన్ ఆఫ్ హిందూ రెలిజియస్ అండ్ చారిటబుల్ ఇనిస్టిట్యూషన్స్ ఏపీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ హిందూ ధార్మిక సమ్మేళనం జరిగింది. పురాతన దేవాలయాల రక్షణే తక్షణ కర్తవ్యంపై ధార్మిక సమ్మేళనం నిర్వహించారు. గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ బ్రాండ్ అంబాసిడర్ మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ధార్మిక సమ్మేళానికి శారదా పీఠాధీపతి శ్రీస్వరూపా నందేంద్ర సరస్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అర్చకులను ఇబ్బందులు పెడుతోందన్నారు. నిరంతర పూజల ద్వారా ఆలయాలకు ప్రత్యేక శక్తి వస్తుందన్నారు. విజయవాడలోని నడిబోడ్డున ఉన్న దేవాలయాలను దారుణంగా కూల్చివేశారని, వాటిని కూల్చే అధికారం ప్రభుత్వాలకు లేదని అన్నారు. అర్చకులకు రిటైర్‌మెంట్ పెట్టడం రాష్ట్రాల్లో దురదృష్టకరమన్నారు. పురాతన దేవాలయాల పరిరక్షణకు చర్యలు చేపట్టిన గ్లోబ్ హిందూ హెరిటేజ్ సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. దేవాదాయ శాఖ కమిషనర్ వై.వి. అనురాధ మాట్లాడుతూ దేవాలయాల్లో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా అన్ని సౌకార్యాలు కల్పించాలన్నారు. దేవాలయాలు, ఆస్తుల రక్షణ, సహజ సంపదలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో మతాశివ చైతన్యనంద, గజల్ శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ ఎస్.వి. సుధాకర్‌రావు, స్వామికృష్ణానందపురి, గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు వెలగపూడి ప్రకాశరావు, ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు పాల్గొన్నారు.

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**

**మూర్ఖుడితో వాదనలో గెల్వడం అసంభవం.**

# వ్యక్తిత్వ వికాసం — కుర్ర బిచ్చగాడు



ఒక కుర్రబిచ్చగాడు నిత్యం బిచ్చమెత్తి జీవిస్తూ వస్తున్నాడు.

ఇలా ఉండగా ఒక రోజు అతడు అలవాటు ప్రకారం ఇంటింటికీ వెళ్ళి అడుక్కొంటున్నాడు.

అప్పుడు ఆ వీధిగుండా ఆ దేశపు రాజు మారువేషంలో యధాలాపంగా నడిచి వస్తున్నాడు. అటూ ఇటూ చూస్తున్న రాజు ఒక దృశ్యం చూసి ఆగిపోయాడు.

కుర్రబిచ్చగాడు ఒక ఇంటి ముందు నిలబడి బిచ్చం వెయ్యమని అడిగాడు.

ఆ ఇంటి యజమాని ఆగ్రహంతో వచ్చి ఆ కుర్రబిచ్చగాడి మెడ పట్టుకుని గెంటుతూ, "ఇక్కణ్ణుంచి పో"అంటూ తరిమిగొట్టాడు. మెడపట్టి గెంటడంతో ఆ కుర్రబిచ్చగాడు నేల మీద పడిపోయాడు. కాని అతడు పెదవి విప్పకుండా ఆ అవమానాన్ని సహించాడు. అందుకు కారణం ఇటువంటి అవమానకరమైన అనుభవాలు అతడికి అలవాటై పోవడమే!

మారువేషంలో ఉన్న రాజు, జరిగినదంతా చూస్తూనే ఉన్నాడు.

రాజు ఆ కుర్రబిచ్చగాడికి తెలియని రీతిలో అతణ్ణి అనుసరించ సాగాడు.

కాసేపు అడుక్కున్న తరువాత ఆ కుర్రబిచ్చగాడు నెమ్మదిగా వెళ్ళి ఒక మర్రిచెట్టునీడన కూర్చున్నాడు. అతడు భిక్షాటనలో తనకు లభించిన రేగుపళ్ళను తాపీగా తినడానికి జోలెలో నుండి తీసుకున్నాడు.

అప్పుడు మారువేషంలో ఉన్న రాజు, కుర్రబిచ్చగాడి ముందు చేతులు చాచి నిలబడ్డాడు.

వెంటనే ఆ కుర్రబిచ్చగాడు తన జోలిలో ఉన్న రెండు రేగు పళ్ళను రాజు చేతిలో పెట్టాడు.

వాటిని రాజు ఎంతో ప్రీతితో తిన్నాడు. తరువాత ఆ కుర్రబిచ్చగాడితో రెండు మూడు మాటలు మాట్లాడాడు.

ఆ సమయంలో రాజు, కుర్రవాడికి తెలియకుండా అతడి జోలెలో రెండు బంగారు కాసులు వేసి , అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు.కాసేపటి తరువాత తన జోలెలో రెండు బంగారు కాసులు ఉండడం ఆ కుర్రబిచ్చగాడు చూసి ఆశ్చర్యచకితుడయ్యాడు!

ఆ రెండు బంగారు కాసులు అతడి పేదరికాన్ని నిర్మూలించి, అతడికొక గౌరవప్రదమైన జీవితం గడపడానికి దోహదం చేశాయి.

ఒక వ్యక్తి నిస్వార్ధంతో చేసే సత్కార్యాలు ఆ వ్యక్తికి తెలియకుండానే అనేకరెట్లు సత్ఫలాన్ని ప్రతిఫలంగా తిరిగి చేకూర్చుతాయి అనడంలో ఎటువంటి సందేహము లేదు.


**యజ్ఞోపవీతం వివాహబంధం -5**

విడుదల అయ్యింది





వెల రూ.300/- తెలుగులో వధూవరుల వివరాలు కలవు.మ (డి.టి.డి.సి కొరియర్‌లో) పంపబడుతుంది.


చీకట్లోనే నక్షత్రాలు కనపడతాయి. అలాగే విచారంలోనే సత్యాలు గోచరిస్తాయి.

# క్రమశిక్షణతో ఉన్నతి

**-దర్శకుడు విశ్వనాథ్**

**ఏలూరురూరల్:** క్రమశిక్షణతోనే ఏ వ్యక్తి అయినా ఉన్నత స్థానానికి వెళ్తారని, యువత క్రమశిక్షణ అలవర్చుకోవాలని కళాతపస్వి, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కె.విశ్వనాథ్ అన్నారు. కె.విశ్వనాథ్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చిన సందర్భంగా నగర బ్రాహ్మణ ఐక్య కార్యాచరణ సమితి ఆద్వర్యంలో ఘన సత్కారం నిర్వహించారు. సమితి కన్వీనర్ సత్యవాడ దుర్గాప్రసాద్, ద్రోణంరాజు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కె.విశ్వనాథ్‌కు వీణ, రజత పూజా సామాగ్రి, దుశ్శాలువాతో సత్కరించారు. కె.విశ్వనాథ్ మాట్లాడుతూ క్రమశిక్షణతోనే తాను ఈ స్థాయిలో ఉన్నానన్నారు. తాను దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీతగా ఇక్కడకు రాలేదని,అందరివాడిగా ఇక్కడకు వచ్చానన్నారు. నగరవాసులు చూపిన ఆదరణ మరువలేనన్నారు. తన శంకరాభరణం, స్వాతిముత్యం, శుభసంకల్పం, స్వర్ణకమలం వంటి చిత్రాలే నేటికి శ్రీరామరక్షగా కాపాడుతున్నాయన్నారు. ఏలూరుతో తనకు అవినాభావ సంబంధం ఉందని, అంబికా గ్రూపుసంస్థల అధినేత ఆలపాటి రామచంద్రరావు కుటుంబంతో అనుబంధద, ఆప్యాయతలు ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే బడేటి బుజ్జి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబికా రాజా, ఉషాబాల గ్రూపు సంస్థల అధినేత ఉషాబాలకృష్ణ, ఈదర వెంకటరమణప్రసాద్, డీఐజీ సతీమణీ వరలక్ష్మి, బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎంబీఎస్. శర్మ, ఎస్ఎంఆర్.పెదబాబు, డిప్యూటీ మేయర్ గుడివాడ రామచంద్రకిషోర్ సీఏపీ రామునుజాచార్యులు, వేణుగోపాల్ లునాని, ఉపాధ్యాయుల రామారావు, బి.రమేష్‌నాయుడు, కె.సుబ్బారావు, సమితి నాయకులు పాల్గొన్నారు.(కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం)

# ఇస్రో సేవలో 40 ఏళ్లు

**మొగల్తూరు:** ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధనా స్థానం)కు 40 ఏళు సేవలందించిన ఆయన తన రెండో ఇన్నింగ్స్‌ను ప్రారం భించారు. విజ్ఞాన్ వర్సిటీ వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టారు. మొగల్తూరుకు చెందిన ఎంవైఎస్ ప్రసాద్ తుంబా రాకెట్ సెంటర్‌లో 1975గ్రేడ్ 1అసిస్టెంట్ ఇంజనీర్ హోదాలో ఉద్యోగంలో చేరారు. అనంతరం అంచెలంచెలుగా ఎదిగి ఇస్రో డైరక్టర్ స్థాయికి చేరారు. ఎన్నో ప్రయోగాల్లో కీలక భూమిక పోషించారు. 2015లో ఉద్యో గ విరమణ చేసిన ఆయన ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్ ప్రారం భించారు. విజ్ఞాన్ వర్సిటీ వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. తన పాఠశాల విద్యాభ్యాసం అంతా మొగల్తూరులోని పాఠశాలలోనే జరిగిందని, అనంతరం ఇంజనీరింగ్ జేఎన్‌టీయూలో పూర్తిచేశానని చెప్పారు. తన తండ్రి ఉపాధ్యాయునిగా పనిచేయడం వల్ల విద్యారంగంపై తనకూ గౌరవం ఉందని, అందుకే ఉద్యోగ విరమణ అనంతరం వైస్‌చాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టానని వివరించారు.

# యోగాతో ఉపాధి అవకాశాలు పుష్కలం

**- ప్రొఫెసర్ చాన్సలర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం**

తణుకు:యోగ విద్యనభ్యసించిన వారికి ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వివేకానంద యోగా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ చాన్సలర్ డాక్టర్ కంభంపాటి సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక ఎస్‌కేఎస్‌డీలో **'మానవాభివృద్ధిలో వ్యాయామ విద్య, యోగా ప్రాముఖ్యం'**అనే అంశంపై యూజీసీ ఆధ్వర్యంలో **అంతర్జాతీయ సదస్సు** ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఏడు కేంద్ర విశ్వ విద్యాలయాల్లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో యోగాలో బీఎస్సీ, ఎంఎస్సీ కోర్సులు ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలో కూడా ఈ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కోర్సులను పూర్తి చేసిన వారికి అన్ని ప్రభుత్వ, ప్రవేట్ ఆసుపత్రులలో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మరో అతిధి ఇషా ఫౌండేషన్(హైదరబాద్) నిర్వాహకుడు,యోగా శిక్షకుడు ప్రాన్సిస్కో మారెల్లి మాట్లాడుతూ మనస్సు బుద్ధి, దేహం భావోద్వేగాలను సమన్వయపరిచే సాధనమే యోగా అన్నారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ తాడికొండ వెంకట రాజయ్య, యోగా (బెంగలూరు) నిర్వాహకుడు ఎ.సుబ్రహ్మణ్యం మాట్లాడారు. సభకు గౌరవాధ్యక్షత వహించిన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సుబ్బారావు మాట్లాడుతూ యోగాభ్యాసం ప్రస్తుత సమాజంలో యువతకు ముఖ్యంగా విద్యార్దులకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన మహిళా డిగ్రీ,పీజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. అరుణ మాట్లాడుతూ ఆలోచనలను నియంత్రించుకోవడానికి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి యోగా అవసరమన్నారు. కళాశాల వ్యాయామ అధ్యాపకురాలు, సదస్సు కన్వీనర్ జి. కుసుమకుమారి, నందిగం సుధాకర్ మాట్లాడుతూ సుఖనిద్రకోసం యోగా, ధ్యానం ఉపకరిస్తుదన్నారు. కళాశాల వ్యాయామ విద్య విభాగం ఆధ్వర్యంలో **'క్రీడల్లో ఆరోగ్యం, వ్యాయామ విద్య, కంప్యూటర్ సైన్స్'** అనే అంశాలపై అంతర్జాతీయ సావనీర్‌ను ఆవిష్కరించారు. అంతర్జాతీయ యోగా శిక్షకురాలు వి.నానమ్మల్ యోగాసనాలతో ప్రారంభమైన కార్యక్రమంలో యోగా సాధకుడు వి.బాలకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్, కళాశాల యాజమాన్య ప్రతినిధులు చిట్టూరి సత్య ఉషారాణి, వెంకట కృష్ణారావు, యోగాచార్యులు ఇష్టప్రేమానంద ఇథియోపియా నుంచి ప్రముఖులు, అధ్యాపక సిబ్బంది, ఎన్‌సీసీ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


(కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం)

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం



# ఆధ్యాత్మ రామాయణం



-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

గతసంచిక తరువాయి. . .

## సుందరాకాండము



**ఆ**ంజనేయుడు పరమాత్మయగు శ్రీరాముణ్ణి మనసారా స్మరించాడు. మొసళ్ళు, ప్రాణాంతకమైన జలజీవరాసులున్న సముద్రమును లంఘించుట కుద్యమించి, **'జై శ్రీరామ్'** అంటూ బయలుదేరాడు. ఎవరిచేతనూ ఎదిరింప శఖ్యముకాని, శ్రీరాముని బాణ వేగంలా, ఆకాశ మార్గమున పోవుచున్న తన్ను వానర యోధులు చూచెదరు గాక. వారిచ్చిన ఉత్సాహముతో ఉత్ప్రేరణముతో, రామ నామ స్మరణోత్సాహముతో, అతి వేగమునను లంక చేరి శ్రీరామ సతి జనక నందిని సీతను చూచెదను గాక.నేనీ కార్యమున కృతార్ధుడనై రాఘవుడ్ని,శుగ్రీవులను చూచెదను అంటూ వేగమును కొనసాగించెను.

అసువులు విడిచే సమయమున ఏ రాఘవుని నామ మొక్కసారి తలచి, మానవుడు సంసార జలధిని దాటి, రాముని పదమును చేరునో, అట్టి మహితాత్ముడగు రాముని దూతను, ఆ స్వామి పవిత్ర కరకమలముల ద్వారా వేలు ముద్రికను పొందిన వాడను, ఇక అడ్డంకులేముండును! రామునిచే తలంచుచు ఈ అలంఘ్యమగు సాగరమును ఇట్టే దాటివైతును-అంటూ తన బాహువులను నిడువుగ చాచి, వాలమును విస్తరించి, శిరమును నిటారుగ నిలిపి, దృష్టిని ఎగువకు సారించి, పాదముల జంటను సంకోచించి, దక్షిణాభిముఖుడై, వాయువేగమును మించిన వేగముతో, ఒక్క ఉదుటున ఆకాశ ప్రయణమునకు ఎగిరెను. ఇది అంతయు ఆకాశము నుండి దేవతలు వీక్షించుచుండిరి. వాయువేగంతో వెడ్తున్న పవన సుతుని జూచి ఆశ్చర్యమందిరి. ఇంతటి వేగముగా వెడలుచున్న హనుమ లంక వరకు ఇదే వేగమున ఏగగలడా, ఒక పరి ఇతనిని పరీక్షింతమని వీక్షించుచున్న దేవతా గణం, నాగమాతను పిలిచి-**'నీవీ కపి కీరునికి కొంచెము విఘ్నము కలుగచేయుము'** అని చెప్పంగానే, ఆ నాగమాత, పెద్దగా నోరు తెరుచు కొని,శరీరమును విశాలముగ పెంచుకుని- **'రమ్ము కపివర్యా! రమ్ము . నా నోటిలో వేగముగా ప్రవేశంపుము. ఆకలిచే పీడింపబడుతున్న నాకు దేవతలు నిన్ను భక్ష్యముగా కల్పించిచారు, రమ్ము, నాకు ఈనాటి ఆహరము కమ్ము'** అనంగనే-


వాయుపుత్రుడు వినయవిధేయతలతో -**'అమ్మా-నేను శ్రీరాముని ఆదేశముగా జానకిని వెదకుటకై లంకకు పయనించు చుంటిని. ఆమెను చూచిన పిదప, ఆమె క్షేమవార్తను శ్రీరామునికి తెలిపి , నీకు ఆహారము కాగలను. నాకు దారి వదలుము. సురసవగు నీకు నమస్కారము'** అంటూ వినయముగ పలుకగా- సుర, **'నేను ఆకలితో ఉంటిని. ముందు నా నోటిలో ప్రవేశింపుము. అటు తరువాత పోవుట అను మాట చెప్పుము. అటుల కానిచో నిన్నిపుడే తన్నివేయుదును'** అనీ అనిన తోడనే **'అయితే నోరును తెరువుము. ఇపుడే నీ నోట ప్రవేశించి, రామకార్యమునకై వేగిరపడు నేను ఇపుడే ప్రవేశించెదను'** అంటూ యోజన విస్తారముగ మారుతి తన దేహము పెంచెను. హనుమ రూపమును జూచి సురస ఐదు యోజనముల విస్తీర్ణముగ దేహము పెంచెను. ఆంజనేయుడు మరింత పది యోజనముల శరీరము పెంచెను. సురస మరల ఇరవై యోజనముల విస్తీర్ణముగ నోరును పెంచెను. హనుమ మరి ముప్పది యోజనముల వీస్తీర్ణ దేహమును పెంచెను.. సురస ఇది మార్గము కాదని 50 యోజనముల విస్తీర్ణముగ నోటిని తెరువగా-హనుమ అంగుష్థ మాత్రుడై, వేగముగ సురస నోటిలో ప్రవేశించి, అట్టి వేగముగ బయటకు వచ్చి **'దేవి, నీ అభీష్టము ప్రకారము నీ నోట ప్రవేశించితిని, వెలుపలికి వచ్చితిని-ఇక నాకు సెలవునిమ్ము, నీకు నమస్కారములు'** అంటూ బయల్దేరసాగెను.

అంత సురస **'బుద్ధిమంతుడా, పోయిరమ్ము, రామకార్యము నెరవేర్చుము. వానరా-నీ బలము కెలుపుకొనుటకే దేవతలు నన్ను నియమించినారు. నేను దేవతల ప్రేరణచే నిను అడ్డుకొనుటకు వచ్చితిని . నీవు తప్పక సీతను జూచి రాముణ్ణి చూచెదవుగాక ! రామ కార్యక్రమం నిర్విఘ్నంగా నెరవేర్తువు గాక'** అనుచు సురస దేవలోకమున కేగెను. మరల మారుతి గరుత్మంతుని వలె వేగముగ పోసాగెను. సముద్రుడు హనుమ వేగమును జూచి మైనాకుడను పర్వత రాజును పిలిచి, ఈ ఆకాశమున వెడలువాడు రామదూత యైన హనుమంతుడు. రామకార్య సిద్ధికై అలసట యనెడిది నొందకుండా వాయువేగమున పోవుచున్నాడు. ఈతనికి నీవు కొంత విశ్రాంతి కల్పింపుము. పూర్వకాలమున సగరునిచేత ప్రవర్ధిల్లి ఇంతవాడ నైతిని. ఆ సగరవంశమునందే ప్రభువగు రాముడు అవతరించినాడు. అతని కార్యసిద్ధికై దూతగ హనుమంతుడేగుచున్నాడు. నీటనుండి వెంటనే నీవు బయల్పడుము. నీయందు అతడు కొంత సమయము విశ్రమించుటకు అవకాశ మొసగుము' అనిన తోడనే - మైనాకుడు నీటి నుండి పైకిలేచెను,

**మిగతా ప్రక్కపేజీలో . . .**

**పరిణామమన్నది ఒక నియమమే తప్ప,కారణం కాదు.**

18వ పేజీ తరువాయి భాగం . . . .



వస్తున్న వాయుపుత్రుణ్ణి జూచి 'కపివరా నేను మైనాకుడను. నీకొకింత విశ్రాంతి కల్పించు **టకు సాగునిచే ఆజ్ఞాపించబడితిని. రా, రమ్ము-నాపై మొలిచిన అమృత సమానమగు ఫలములను భుజించి, క్షణమాత్రము విశ్రమిం పుము. తదుపరి యథారీతిని వెళ్లవచ్చునని, మైనాకుడు వినమ్రంగా పలికెను.**

**'మైనాకా-రామ కార్యార్థమై పోవు నాకు ఫలభక్షణ మెట్లు రుచ్యమగును విశ్రాంతి ఎట్లు వీలగును?'**అంటూ చెప్పి, మైనాకుని మృదువుగా స్పృశించి హనుమ ముందుకు సాగుచుండెను. ఇలా వెడ్తూండగా ఏదో ఛాయ హనుమను వెనుకకు బట్టి లాగయత్నిం చెను. ఆ లాగెడిది సింహిక యను రాక్షసి. సముద్రముపై వెళ్లేవారిని, వారి నీడను బట్టి తనవద్దకు లాగి భక్షించెడి స్వభావము కలది. అమిత బలశాలి యగు పవన సుతుడు ఆమె బంధమునందు చిక్కినాడు. చుట్టూ చూడ ఎవరునూ కనిపించడం లేదు. క్రిందికి చూడగా-ఘోర రూపిణి, అతికాయురాలగు రాక్షసి కనిపించెను.

ఆంజనేయుడు అంతట సింహికను జూచి, నీటిపై దూకి, పాదములతోనే ఆ రక్కసిని బంధించి సంహరించి వేసెను. అప్పటికే రామకార్యమునకై ఆలస్యమగుచున్నదని గ్రహించి, దక్షిణాభిముఖ ముగా ఎగురుచు, నానా విధములగు ఫలసుమములు, పుష్ప లలిత ములగు ప్రదేశమును చేరెను. అది త్రికుటగిరి. ఆ త్రికుటగిరిపై ఎన్నియో ప్రాకారములతో నిండియున్న ఓ సుందర రంగారు బంగారు భవంతులు గల నగరమును చూచెను, అది లంకానగరమే! ఎటుల ప్రవేశించవలయును? అని యోచించుచూ, రావణ పాలిత మగు ఈ లంకను రాత్రి కాలముననే ప్రవేశించుట ఉపయుక్తముగా నుండును అని భావించి, రాత్రి యగుచుండగా లంకలో సూక్ష్మ శరీరము దాల్చి ద్వారమున ప్రవేశించెను. అక్కడ భయంకరాకాముతో నున్న రాక్షసి హనుమను చూచి-**"ఎవడవురా నీవు, వానర రూపము దాల్చిగ లంకిణి యగు నన్ను లెఖ్ఖచేయకుండా చోరునివలె రాత్రి యందు లంకను ప్రవేశంచుచున్నావు. నీవు కారణమున ఇచట కేతెంచితివి'** అనుచు, భీతిగల ఎర్రటి కన్నులూ, విశాల దేహము కలదియైన రాక్షసి హనుమంతుని పాదముతో ఒక తన్నును తన్నెను. హనుమంతుడామెను జూచి, కళ్లు పెద్దవి చేస్తూ, స్త్రీ కదాయని భావించి, సున్నితముగ ఎడమ చేతితో, ఒక ముష్టిఘాతమొనర్చెను. ఆ మాత్రమునకే ఆమె ముక్కూ నోరు, చెవుల వెంట రక్తమును స్రవింప చేస్తూ నేలపై బడెను. తిరిగి ఆమె నిలిచి- **'వీరా-హనుమా! నీవు లంకలోకి యథేచ్ఛగా ప్రవేశించవచ్చును. నీకు శుభమే కలుగును. మహానుభావుడా- నీచేత లంక జయింపడును.** ఇది వరకు బ్రహ్మ నాతో ఇట్లు చెప్పినాడు : **భూభార హరణార్థమై బ్రహ్మ భగవంతుడైన శ్రీమన్నారాయణుని ప్రార్థించెను.**

## బ్రహ్మచారిగా ఉండే ఆంజనేయ స్వామికి నిజంగా పెళ్లి అయింది తెలుసా..?

హనుమంతుడు ఎంత శక్తివంతమైన దేవుడో భక్తులకు బాగా తెలుసు. ఆయనను పూజిస్తే దుష్టశక్తుల నుంచి విముక్తి కలుగుతుందని భక్తులు నమ్ముతారు. అయితే ఆంజనేయ స్వామి బ్రహ్మచారి అని కూడా అందరికీ తెలుసు. ఆయన అస్సలు పెళ్లి చేసుకోలేదని, జీవితాంతం బ్రహ్మచారిగానే ఉన్నాడని పురాణాలు చెబుతున్నాయి. అయితే మీకు తెలుసా...?నిజానికి ఆంజనేయ స్వామికి పెళ్లయింది. ఆయన భార్య పేరు సువర్చల. అయితే హనుమంతుడు అనుకోకుండా కొన్ని కారణాల వల్ల ఆమెను వివాహం చేసుకోవాల్సి వచ్చిందట. దీని వెనుక ఉన్న అసలు కదేంటో ఇప్పుడు తెలుసుకుందాం. హనుమంతుడు సూర్య భగవానుడిని గురువుగా చేసుకుని ఆయన వద్దే అనేక విద్యలను అభ్యసించాడు. అయితే నవ వ్యాకరణాలు అనే విద్యను మాత్రం హనుమంతుడు నేర్చుకోలేకపోతాడు. ఎందుకంటే ఆ విద్య నేర్చుకోవాలంటే కచ్చితంగా వివాహం ఆయి ఉండాల్సిందే. దీంతో హనుమంతుడు ఏం చేయాలో తెలియక అలా ఉండిపోతాడు. ఇది గమనించిన సూర్యుడు తన తేజస్సుతో సువర్చల అనే యువతిని సృష్టిస్తాడు. ఆమె అయోనిజగా పుడుతుంది. అంటే స్త్రీయోనిలో నుంచి కాకుండా సూర్యుని తేజస్సుతో పుడుతుంది. దీంతో ఆమె సూర్యుని కూతురుగా ఉంటుంది. ఈ క్రమంలో సువర్చలను పెళ్లి చేసుకోవాలని సూర్యుడు హనుమంతున్ని కోరు తాడు. అయితే బ్రహ్మచారిగా ఉండాలన్న తన కోరికకు అది ఆటంకం కలిగిస్తుందని పెళ్లి చేసుకోనంటాడు. దీంతో సూర్యుడు గురు దక్షిణగా అయినా సువర్చలను పెళ్లి చేసుకోమం టాడు. అందుకు కూడా హనుమ అంగీకరించదు. చివరిగా సూర్యుడు అంటాడు, పెళ్లి చేసుకున్నప్పటికీ నువ్వు బ్రహ్మచారిగానే కీర్తించబడ తావని ,ఆ పెళ్లి లోక కల్యాణం కోసము గానీ నువ్వు గృహస్థుడిగా ఉండిపోవడానికి కాదని, పెళ్లి చేసు కుంటే ఆ విద్యను అభ్యసించ వచ్చని, లోక కల్యాణం జరుగుతుందని, అంటాడు. దీంతో హను మంతుడు పెళ్ళికి ఒప్పుకుంటాడు. పెళ్లి కాగానే సువర్చల మారు మాట్లాడకుండా తపస్సుకు వెళ్లిపోతుంది. ఆ తరువాత అమె కనిపించదు. ఈ క్రమంలో హనుమ ఆ విద్యను అభ్యసించి సకల శాస్త్ర పారంగతుడు అవు తాడు. ఇదీ... హనుమంతుని పెళ్లి వెనుక ఉన్న అసలు కథ. దీని గురించి మహర్షి పరాశరుడు రాసిన పరాశర సంహితలో మరిన్ని వివరాలను తెలుసుకోవచ్చు.

**బలహీనత నుంచి వచ్చే ప్రతీదీ చెడ్డే.**

# మూడురోజులపాటు ఘనంగా జరిగిన
# శ్రీఓరుగంటి వేంకట రమణయ్య శతజయంతి ఉత్సవాలు

*ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లాలోని మార్కాపురం పట్టణంలో ప్రముఖ స్వాతంత్ర్యసమర యోధులు మరియు పాత్రికేయునిగా పనిచేసిన సర్గీయ ఓరుగంటి వేంకటరమణయ్యగారి శతజయంతి ఉత్సవాలు మార్కపురంలోని "ప్రెస్‌క్లబ్"లో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జూన్ 29వ తేదీ నుండి జులై 1వ తేదీ వరకు (మూడు రోజులపాటు) అత్యంత ఘనంగా జరిగాయి.*





**తొలిరోజు-29-6-2017**

మార్కాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి పెంచలకిషోర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ప్రెస్‌క్లబ్ ప్రాంగణంలోని శ్రీఓరుగంటి వేంకట రమణయ్య కాంస్యవిగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కా పురం రేడియోస్టేషన్ డైరెక్టర్ రామసూర్యప్రకాశరావు శ్రీరమణయ్య విగ్రహానికి పూలమాలతో నివాళులు తెలిపారు. అనంతరం మార్కాపురం ఆర్.డి.ఓ పెంచల కిషోర్, స్టేషన్ డైరెక్టర్ రామసూర్యప్రకాశరావు, ప్రెస్‌క్లబ్ నూకాని వెంకటరమణ పత్రికా స్వేచ్ఛను కోరుతూ పావురాలను ఓ.వి.ఆర్



విగ్రహం వద్ద వదిలివేశారు. ఓ.వి.ఆర్.అమర్‌రహే! అంటూ నినాదాలు చేశారు. పత్రికలు ఎవరి కబంధహస్తాల్లో ఉం డకుండా పాత్రికేయులకు స్వేచ్ఛ ఉండాలని కోరారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్.డి.ఓ. పెంచలకిషోర్ మాట్లాడుతూ ఓరుగంటి వేంకట రమణయ్యను ఈనాటి పాత్రికేయులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నిజాయితీ, నిర్భయంగా, ఓర్పు, సహ నంగా మెలిగిన మహనీయుడని ఆయన రమణయ్యను కొనియాడారు. స్వాతంత్ర్యసమరంలో ఓరుగంటి లాంటి త్యాగాల వల్లే మనం ఈనాడు ఎంతో స్వేచ్ఛతో ఉండ గలిగామని ఆయన అన్నారు. స్వాతంత్ర్యసమరయోధుడు కనుకనే అనంతరం కూడా ఆయన సమాజం కోసం అహర్నిశలు కృషిచేశారని ఆయన అన్నారు.

మురో ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టేషన్ డైరెక్టర్ రామసూర్యప్రకాశరావు మాట్లాడుతూ ఓ.వి..ఆర్ మన దేశానికే ఆదర్శప్రాయుడని, గ్రామీణస్థాయిలో ఎవరికివారు స్వాతంత్ర్య పోరాటాలు సాగించారని, జీవితాలను కూడా పణంగా పెట్టారని వారి జీవితం మనందరికీ అదర్శమని ఆయన అన్నారు. ఈ సభకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నూకాని వెంకట రమణ అధ్యక్షత వహించగా, ఓ.వి.ఆర్.కుమారులు ఓరుగంటి మల్లిక్ సభలో పాల్గొన్నారు. తొలుత సాధనాడిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ కప్పగంతుల మధుసూధనశాస్త్రి పాత్రికేయ వృత్తి ఎంతటి పవిత్రదో వివరించారు. సభానంతరం ఓ.వి.ఆర్.అభిమానులు, ప్రెస్‌క్లబ్ మరియు విద్యార్థులచే పెద్ద ర్యాలీ ప్రెస్‌క్లబ్ నుండి గడియారం స్థంభం వరకు నిర్వహించారు.



**రెండవ రోజు . ..30-7-2017.**

ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు మూలా అల్లూరిరెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందులనారాయణ రెడ్డి మాట్లాడుతూ విలువలు కలిగిన పాత్రికేయుడు ఓరుగంటి వేంకట రమణయ్యఅని, నేటి తరం పాత్రికేయులు ఆయన బాటలో నడవాలని ఆయన్ను వర్ధంతి, జయంతులతో ఎప్పుడూ స్వరించుకోవాలని ఆయన కోరారు. తొలుత ఓ.వి.ఆర్ విగ్రహానికి కందుల పూలమాల వేసి నివాళులు తెలిపారు సభలో జ్యోతిప్రజ్వలను విచ్చేసిన మార్కాపురం మున్సిఫల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి వక్కలగడ్డ రాధికా మల్లికార్జున్ మాట్లాడుతూ ఓ.వి.ఆర్ మార్కాపురం పటంటణానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఏడాది ఓ.వి.ఆర్ పేరుతో ఉత్తమ జర్నలిస్టు అవార్డు ప్రధానం చేయాలని ఆమెకోరారు.

మరోముఖ్య అతిథిగా విచ్చేసిన గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు మాట్లాడుతూ మార్కాపురంలో బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల స్థాపనకు విశేష కృషి ఓ.వి.ఆర్ చేసారని, 50సంవత్సరాలపాటు పాత్రికేయునిగా పనిచేసిన ఏకైక వ్యక్తి ఓరుగంటి వేంకటరమణ్యఅని ఆయన అన్నారు. తన పిన్న వయసులో రమణయ్యగారు ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం

మిగతా ప్రక్క పేజీలో . ..

20వ పేజీ తరువాయి. . .

రోజు ముఖ్యఅతిధిగా విచ్చేసి,స్వాతంత్ర్య సమర విశేషాలు ప్రసంగించేవారని సీనియర్ సి.పి.ఐ నాయకులు అందె నాసరయ్య అన్నారు.ఓ.వి.ఆర్ లాంటి నిస్వార్ధ రాజకీయ నాయకులు కొరవడ్డారని. ఆనాటి వారికి స్వార్ధం లేదని ఈనాడు ఒక పదవి వచ్చినప్పటి నుండి వాటి ద్వారా ఆదాయ మార్గాలను అన్వేషిస్తారని సీనియర్ సీ.పి.యం నారకులు గాలి వెంకట్రామిరెడ్డి అన్నారు. బి.జిపి.నాయకులు పయిడిమర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓ.వి.ఆర్.పై కవిత వ్రాసి చదివి వినిపించారు. అలాగే ప్రముఖ సాహితీ వేత్త,జె.డి.ఏ(రిటైర్డ్) డా॥అన్నపురెడ్డి వీరారెడ్డి ఓ కవితను సభలో చదివి వినిపించి అలరించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ తనకు ఓ.వి.ఆర్‌తో గల అనుబంధాన్ని వివరించారు.ఈ సభ అనంతరం అన్నదానాన్ని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు ప్రారంభింపగా,వస్త్రదానాన్ని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి నిర్వహించారు.



**ముగింపు సభ-1-7-2017**

ప్రెస్ అకాడమి ఛైర్మన్ వి.వాసుదేవ దీక్షితులు ముఖ్యఅతిధిగా పాల్గొన్న సభ అత్యంతం ఆత్మీయసభగా మెలిగింది.ఆయన సభలో ఇదే విషయం ప్రస్తాదిస్తూ . . .ఓరుగంటి వెంకట రమణయ్య అంటి వ్యక్తులు మనం ఇపుడు చూడలేమని, వారిని ఆదర్శనంగా కూడా అన్ని భూమికలను సక్రమంగా నిర్వర్తించలేమని ఆయన అన్నారు. ఒక స్వాతంత్ర్య సమరయోధులునిగా క్విట్ఇండియా ఉద్యమంలోను,ఉప్పుసత్యాగ్రహం ఉద్యమంలో పాల్గొనడం,ఆంధ్రపత్రిక వంటి పత్రికలో పనిచేయడం సాహసమేనని ఆయన అన్నారు.పాత్రికేయునిగా 40సంవత్సరాలపాటు పనిచేయడం ఆషామాషీ పనిగాదని అది ఆయనకే ఆ కీర్తి దక్కిందని ఆయన కొనియాడారు.కేవలం పాత్రికేయునిగా పనిచేయడమే గాక సమాజసేవ చేయడం ఇంకా గొప్ప ఆదర్శమని ఆయన అన్నారు. విలువలు వారినుండి నేర్చుకోవాలి. బాధ్యతలు వారి లాంటి వ్యక్తుల వద్దే నేర్చుకోవాలని దీక్షితులు అన్నారు. సమాజబాధ్యతను తీసుకొని రమణయ్య మార్కాపురంలో పాఠశాలలు నెలకొల్పడం జరిగిందని, ఇది ఎవరైనా చేయమని కోరారా? లేదే ఆయనే సమాజానికి ఏవి అవసరమో ఏర్చి కూర్చడానికి కృషిసలిపారని దీక్షితులు అన్నారు. ఈసభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మార్కాపురం మాజీ శాసనసభ్యులు కె.పి.కొండారెడ్డి మాట్లాడుతూ తాను కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు తాను కందులోబులరెడ్డి వర్గానికి చెందగా,ఓ.వి.ఆర్. పిడతల రంగారెడ్డి వర్గంలో ఉన్నారని, ఆయనతో అప్పటి జంకె రామిరెడ్డి ఎప్పుడూ ఆయనతో మెలిగేవారని ఆయన అన్నారు. వర్గాలు వేరుగా ఉన్నా తాము పట్టణ అభివృద్ధికి సహకరించేవారమని,మార్కాపురంలో బాలికల ఉన్నత పాఠశాలకు ఏర్పాటు ఆయన విశేష కృషిచేశారని, స్థలసేకరణ నుండి ఆయన కృషి మరవలేమని ఆయన సేవలను జ్ఞప్తికి తెచ్చుకున్నారు.సంతనూతలపాడు శాసనసభ్యులు ఆదిమూలపు సురేష్‌మాట్లాడుతూ మా తల్లీతండ్రిగార్లతో రమణయ్యగారికి మంచి పరిచయం ఉందని వారి ఆదర్శాలు నేటి తరం గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. మార్కాపురం శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ తాను ఆ కుటుంబ సభ్యునిగా మెలుగుతుంటామని,తమ తండ్రి జంకె రామిరెడ్డి తరం ఓ.వి.రమణయ్యతో సన్నిత సంబంధాలు కలిగి,ఆయన సలహాలను తీసుకుంటూ ఎదిగామని, తానూ ఇపుడు రమణయ్యగారి కుమారుడు మల్లిక్‌తో ఇదే రీతితో సంబంధబాంధవ్యాలు కలిగి ఉన్నామని ఆయన అన్నారు.శతజయంతి వారి కుమారుడు నిర్వహించడం చాలా అభినందనీయమని అన్నారు.ఇందిరా ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూషన్స్ అధినేత వెన్నా హనుమారెడ్డి మాట్లాడుతూ రమణయ్యగారు ఆదర్శప్రాయుడని,ఆయన్నుమరచిపోలేనంత అనుబంధం మార్కాపురం పట్టణానికి ఉందని ఆయన అన్నారు. ఏ1గ్లోబల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ అధినేత షేక్ షంషీర్ఆలీబేగ్ ప్రసంగిస్తూ రమణయ్యగారి కుటుంబంతో తనకు సన్నిహిత సంబంధాలు కలిగిఉన్నామని అవి ఇప్పటికీ,ఎప్పటికీ కొనసాగుతాయని,తమన అనుబంధాన్ని వెల్లడించారు. సభకు స్వాగతించిన ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి గోపాలుని లక్ష్మీనరసింహరావు తమ తరంవారికి ఓరుగంటి వెంకటరమణయ్య ఆదర్శిప్రాయులని, వారి అడుగు జాడల్లోనడుస్తూ తమను ముందుకు నడిపిస్తున్న వారి కుమారుడు ఓరుగంటి మల్లిక్‌కు తమవంతుగా సహకరిస్తూ మంచి కార్యక్రమాలను చేపడతామని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక ప్రవచకులు తాళ్లూరు దుర్గా వెంకటేశ్వరరావు ప్రముఖ సాహితీవేత్త కె.వి.రమణారెడ్డి తదితరలు మూడు రోజుల కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషిచేశారు.ఈకార్యక్రమంలో ప్రెస్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విరివిగా హాజరయ్యారు.ఓ.వి.ఆర్ కుటుంబ సభ్యులు,అభిమానులు పాల్గొన్నారు. ఓ.వి.ఆర్ కుమారులు మల్లిక్ ఆహ్వానితులను సాదరంగా ఆహ్వానించగా,,ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నూకాని రమణ వందన సమర్పణ చేశారు.




**ఆశ మానవుడిని గొప్పవాడిని చేస్తుంది కానీ,దురాశ మానవుడ్ని నీచుడ్ని చేస్తుంది.**

# అక్షర యోధునికి అక్షరనీరాజనం!!



శ్రీ ఓరుగంటి వేంకటరమణయ్య
శతజయంతి ఉత్సవాల సందర్భంగా
"అక్షర యోధు"నికి
"అక్షర తపస్వి"
డా॥అన్నపురెడ్డి వీరారెడ్డి అందించు
అక్షర నీరాజనం

ఓ.వి.రమణయ్య
ఓ విలక్షణ పాత్రికేయుడు
చదివింది తొమ్మిది
ఆంధ్రాంగ్ల భాషా కౌముది. . .

హోలీ శ్రీశైలం అండ్ గైడ్
చెన్నకేశవ చరిత్ర,శ్రీశైల యాత్రా దర్శిని,
పాణిగ్రహణం-దాంపత్యం
ఆయన రచనా పాండిత్యం. . .

ఆంధ్రపత్రిక,ఆంధ్రప్రభ
ఇండియన్ ఎక్స్‌ప్రెస్,హిందూ
నాలుగు పత్రికలకు నలువదేండ్ల విలేఖనం
పాత్రికేయ చరిత్రలోనే సుహృద్ ఉల్లేఖనం.. .

ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు
అలుపెరగని అక్షరయోధుడు
నలుపెరగని రాజకీయనాయకుడు
జెడుపెరుగని ప్రజాసేవకుడు. . .

బడా నాయకులతో స్నేహితం
బడి పిల్లలతో సన్నిహితం
పలుకలు,పుస్తకాలు అమ్మకం
సరస్వతీ కటాక్షంపై నమ్మకమ్. . .
గాంధీటోపీ,పంచకట్టు
కర్పూర ఆహార్యం
మనోహర వ్యవహారం
మార్కాపుర మణిహారం. . .

జన్మించి నిండా నూరేళ్ళు
మణించి ఇరవై ఆరేళ్ళు
అయినా. . . ఆయన
జీవించె మననాల్కలపై ఇన్నేళ్ళు. . .

తండ్రికి తగ్గ తనయుడు, మల్లిక్
అదేవృత్తి. . . అదే ప్రవృత్తి
ఆయన నాకు గురువు,ఈయన శిష్యుడు
ఆయనకు నమస్సులు!
ఈయనకు ఆశీస్సులు!

-డా॥అన్నపురెడ్డి వీరారెడ్డి.

### రచయితలకు విజ్ఞప్తి

బ్రాహ్మణులను చైతన్యపరిచే వ్యాసాలు,బ్రాహ్మణ ఔన్నత్యం చాటే వ్యాసాలు,కవితలు,బ్రాహ్మణుల ప్రముఖుల పరిచయాలు(వారిఫోటోతో) మాకు పంపిన మీ పేరుతో ప్రచురించగలం. -సంపాదకులు.

### సంపాదకునితో ముఖాముఖి


ఈ శీర్షికను అతి త్వరలో ప్రారంభిస్తున్నాము. ఏ విషయాలపై అయినా మీరు క్లుప్తంగా, గుండ్రటి అక్షరాలతో వ్రాసి పంపండి. ప్రశ్న అర్థవంతంగా ఉండాలి.
ఒక పోస్టుకార్డు మీద మాత్రమే వ్రాసి పంపాలి.
**సంపాదకులనితో ముఖాముఖి,కేరాఫ్ యజ్ఞోపవీతం,శివాలయం వాధి,మార్కాపురం-523313,ప్రకాశంజిల్లా,ఏ.పి,కు పంపండి.**

# అర్చకులకు పదవీ విరమణ చేయించడం దారుణం

వార్తలు

దేవాలయాల వ్యవస్థకు కీలకమైన అర్చకులను ప్రభుత్వం పదవీ విరమణ చేయిస్తూ ఇంటికి పంపడం దారుణమని శ్రీశ్రీశ్రీ స్వరూప నందేంద్ర సరస్వతి స్వామిజీ అన్నారు. ప్రస్తుత సమాజంలో అర్చకుల శాతం చాలా తక్కువగా ఉందని, ఒక అర్చకుడు తయారు అవ్వాలంటే ఎంతో కష్టమన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల అర్చకుల పిల్లలు సైతం ఈ వృత్తిలోకి వచ్చేందుకు వెనకాడుతున్నారన్నారు. గబ్బిలాలు తిరిగే ఎన్నో దేవాలయాల్లో నామ మాత్రపు జీతాలతో ఎంతో కష్టంగా అర్చకులు తమ బతుకులను నెట్టుకొస్తున్నారని అన్నారు. అటువంటి అర్చకులకు పదవీ విరమణ లేకుండా చూడాలని దేవాదాయశాఖ కమీషనర్ వైవీ అనురాధను కోరారు. కార్యక్రమంలో గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెలగపూడి ప్రకాశరావు, దేవస్థానం చైర్మన్ ఎస్వి సుధాకరరావు, ఆలయ ఈఓ వేంద్ర త్రినాధరావు, వివిధ ప్రాంతాలకు చెందిన ఆధ్యాత్మిక వేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలను పరిరక్షించాలి




**ద్వారకాతిరుమల:** ఒక వ్యక్తి కుటుంబాన్ని సంరక్షించేందుకు ఎలా తపిస్తాడో అలాగే హిందూ ఆలయాల పరిరక్షణకూ అదే విధంగా పాటు పడాలని విశాఖపట్నం శారదా పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ స్వరూప నందేంద్ర సరస్వతి స్వామీ ఈ పిలుపు నిచ్చారు. ద్వారకా తిరుమలలోని శ్రీవారి శేషాచల కొండపై నున్న మాధవ కల్యాణ మండప ఆవరణలో ఇటీవల **గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్, సేవ్ టెంపుల్స్ ఆర్గనైజేషన్లు** సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన **అంతర్జాతీయ హిందూ ధార్మిక సమ్మేళన సదస్సుకు** ఆయన హాజరయ్యారు. ముందుగా ఆయన జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వ్యవస్థాపక వాణి, రాఘవేంద్ర స్వామివారి మఠం ఆధ్వర్యంలో ప్రచురితమైన **శుభాకాంక్షలు అనే ఆధ్యాత్మిక పుస్తకాలను ఆవిష్కరించారు.** అనంతరం స్వామీజీ మాట్లాడుతూ కొత్త దేవాలయాల నిర్మాణం కంటే పాత ఆలయాల జీర్ణోద్ధరణ ఎంతో గొప్పదన్నారు. ఇటీవల విజయవాడలో దాదాపు 20 దేవాలయాలను ప్రభుత్వం ధ్వంసం చేయడం దారుణ విషయమన్నారు. ఆలయాలను కూల్చే అధికారం ప్రభుత్వానికి ఎక్కడదని ఆయన ప్రశ్నించారు. చైతన్య తపోవన్ సంస్థాపకులు మాతా శివచైతన్యానందజీ మాట్లాడుతూ మఠాధిపతులు, పీఠాదిపతులు వల్లే హైందవ ధర్మం పరిరక్షించబడుతోందన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ వై వి అనురాధ మాట్లాడుతూ ఆలయాల్లో పచ్చదనాన్ని పెంపొందిస్తూ, వాటి సహజ సంపదలను కాపాడుతున్నామన్నారు. దేవాలయాల ఆస్తులను పరిరక్షించుకోవడం, అలాగే సౌర విద్యుత్తు వినియోగించుకునేలా చర్యలు చేపట్టామన్నారు. సాంస్కృతిక రాయబారి గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పీఠాధిపతులు, మఠాదిపతులు వల్లే హిందూ ధర్మం రక్షించబడుతోందన్నారు. గుండె బాగుంటే దేహం బాగుంటుందని , అలాగే గుడి బాగుంటే దేశం బాగుంటుందన్నారు. అలాంటి ఆలయాల్ని కాపాడుకోవాల్సిన ధర్మం మనందరిపై ఉందన్నారు. (కొండూరి వి.సుబ్రహ్మణ్యం)

# వైఖానస యూత్ ఫోరం సమావేశం

**కడియం: శ్రీ**వైఖానస దివ్యసిద్ధాంత వివర్ధినీసభ (ఎస్వీ డీఎస్వీ సభ) తిరుమలకు అనుబంధంగా ఉన్న వైఖానస యూత్ ఫోరంను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దీవి శ్రీనివాసకృష్ణ తెలిపారు. దుళ్ళ శ్రీమదన గోపాలస్వామి ఆలయ ఆవరణలో ఆదివారం వైఖానస యూత్ ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడారు. 1992లో డాక్టర్లు పెద్దింటి రఘు, సుదర్శనం శ్రీకుమార్ పెరుమాళ్ళు, నారాయణం శ్రీకాంత్ బృందావనం రంగనాధ్ మరికోంతమంది ఆయుర్వేద వైద్య విధ్యార్థులు కలిపి వైఖానస యూత్ ఫోరం త్రైమాసిక సమాచార పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఖానస యూత్ ఫోరం జిల్లా కన్వీనర్ ఖండవిల్లి రాధాకృష్ణమాచార్యులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెద్దింటి సీతారామభార్గవ్, ఎస్వీడిఎస్వి సభ తిరుమల ఉపాధ్యక్షుడు వి. రామాకృష్ణాచార్యులు, అగ్నిహోత్రం చక్రధరాచార్యులు, వాడపల్లి గోపాలాచార్యులు , కె. భదరీనారాయణాచార్యులు, పెద్దింటి లక్ష్మినరసింహాచార్యులు, సుదర్శనం నారాయణచార్యులు, ల్యాంకో నరసింహమూర్తీ, కృష్ణా, పశ్చిమగోధావరి జిల్లాకు చెందిన పలువురు వైఖానస వేదపండితులు పాల్గొన్నారు.




# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

## గుహుడు, శబరి, జటాయువు, సంపాతులు

శ్రీరామ కార్యములలో పలువురు వివిధ రకాలుగా ఆయా సందర్భములో తోడ్పడినారు. శ్రీరాముడు వనవాసమునకు బయలుదేరినపుడు అతని మిత్రుడు గుహుడు ఆదరించి గౌరవించెను. ఇతడొక నిషాదరాజు, శృంగిబేరిపురమును పాలించినవాడు. శ్రీసీతారాములు దండకారుణ్యమును దాట బోవునపుడు వారిని గంగానదిని దాటించినవాడు, శ్రీరాముని కష్టాలు తెలుసుకోని దు:ఖించినవాడు. అక్కడే నివాశమని అర్జించాడు. కాని తండ్రిమాట తనకు అత్యంత అవశ్యదాయకమని అతని కొరికను సున్నితముగా త్రోసిపుచ్చెను.

భరతుడు అన్ననాడైన దాశరధిని సైన్యముగా కలవటానికి బయలు దేరినపుడు అతనిని నిలువరించి, మనసులోవున్న ఆలోచనను కనిపిట్టి సమాయానుకులంగా ప్రవర్తించెను. అంతట భరతుడు శ్రీరామునికే అపకారం తలపెట్టుటకు కాదని, తమతల్లి చేసిన తప్పిదమును సరిదిద్దుకోని పాదాలపై పడి క్షమాపణ చెప్పుకొవటానికే పోవుచున్నానుఅని చెప్పిన తరువాతే గుహుడు భరతుని గంగను దాటనిచ్చెను. నిర్మలమైన స్నేహానికి గుర్తు గుహుడు. స్వచ్ఛందమైన మనసుకు గుహుడు.

**జటాయువు:**రామాయణంలో మనుషులకేగాక పక్షులకూడా ప్రత్యేకమైన చోటు గలదనుటకు జటాయువు పాత్రయే గొప్ప ఉదాహరణ. జటాయువు పూర్వము దశరధుడు కౌశల్యను వివాహమాడే సమయములో రాజుకుతోడు నిల్చెను. అప్పుడే రావణుని ఎదిరించెను. తరువాత శ్రీరాముడు వనవాసమునకు బయలు దేరినపుడు పంచవటి ప్రాంతములో తగు నివాస స్థలమును సైచించి అచ్చటి ప్రాంతములో తగునివాస స్థలమును సుచించి గోదావరి నదీతీరంలో అందాలసీమలోనూ ప్రశాంతంగా జీవించమని తాను ఆ అరణ్యములో సీతమ్మకి తోడుగావుండగలనని, మీ తండ్రి గారు నాకు స్నేహితుడు. కావున నీవు కూడా నాకు హితుడువేనని స్నేహ ధర్మం ప్రకటించెను. జటాయువు సంశ్యేనిపాటి అనూరుడు అనుచారల కుమారుడు, ఇతని సొదరుడు.

**శబరి:**దట్టమైన కీకారుణ్యములో మాతంగ మహర్షి ఆశ్రమములో శ్రీరాముని రాక కొరకు వంటరిగా నెదురుజూసిన నొక గిరిజన భక్తురాలు శబరి. శ్రీరాముడు సీతావియోగంలో వెదుకుచూ, తమ్ముడు లక్ష్మణుడితో సహ ఆప్రాంతానికి రాగలడని ముందుగానే తన గురువులాదేశముల మేరకు తెలుసుకొని రామనామ సంకీర్తనములతో నిరంతరం రాముని ఆగమనమునకై కళ్ళుకాయలు కాచేలా నెదురుచూసిన ధన్యజీవి- రాముని రాకతో అంజనిఘటించి, వారికి అతిధి సేవలు చేసి గౌరవించి, పూజించి తరించెను. పంపాతీరంలో యోగనిష్టతో సమాధి కట్టించుకొనెను, శ్రీరాముడు చిత్రకూటము వరకు వచ్చి యున్నాడనే విషయము తెలిసినదై ఆతడిని చూడవలెనని నపేక్షతాలు చివరివరకు వేచియున్న నొక బోయ కాంత పాత్రయే శబరి . రాముడు నిర్మల భక్తికి ముగ్ధుడై ఆమె ఎంగిలిని పవిత్రముగా భావించి ఆరగించెను. తదుపరి ఆమెకు జీవన సాఫల్యము నిచ్చెను. ఈ విధముగా రామాయణంలో 'శబరి'శ్రీరామ భక్తురాలుగ గుర్తింపు పొందెను.

**యజ్ఞోపవీతం పత్రిక**
**ఉన్న ఇంట**
**సకల సౌభాగ్యాలే !**

**చందాదారులకు గమనిక:**
**ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

**ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్**

పేరు:.......................................................

ఊరు:.......................................................

మీప్రశ్న:....................................................

.............................................................

.............................................................

పంపినవారి సంతకము.

# మంగళ, శుక్రవారాల్లో డబ్బును ఇతరులకు ఎందుకు ఇవ్వరో తెలుసా?

చాలా మంది డబ్బులు విషయానికి వస్తే మాత్రం చాలా కచ్చితంగా ఉంటారు. అవును మరి. ఎందుకంటే డబ్బు అంటే సాక్షాత్తూ లక్ష్మీదేవి స్వరూపమే అని నమ్ముతారు కదా. అందుకనే చాలా మంది శుక్రవారం పూట డబ్బులను ఇవ్వరు. ఇస్తే తీసుకుంటారు గానీ డబ్బులను ఇచ్చేందుకు మాత్రం విముఖతను ప్రదర్శిస్తారు. ఎంతో పురాతన కాలం నుంచి ఈ ఆచారాన్ని మన పెద్దలు పాటిస్తూ వస్తున్నారు. దాన్నే మనం కూడా అనుసరిస్తున్నాం. అయితే ఇది సరే కాని అసలు ఇదే రోజు డబ్బులను ఇవ్వకపోవడానికి కారణం ఎంటో తెలుసా. దాని గురించే ఇప్పుడు తెలుసుకుందాం.

భృగు మహర్షి బ్రహ్మ దేవుడికి మానస పుత్రుడు. ప్రజాపతులలో, సప్త రుషుల్లో ఈయన ఒకరు. ఈయనకు దక్ష ప్రజాపతి పుత్రిక. ఖ్యాతిదేవికి వివాహం అవుతుంది. దీంతో భృగు మహర్షికి , ఖ్యాతి దేవికి ముగ్గురు సంతానం కలుగుతారు. వారు దాత విధాత, శ్రీమహాలక్ష్మి. శ్రీమహాలక్ష్మి విష్ణువును వివాహమాడుతుంది. అయితే మనం వ్యవహరించే శుక్రవారానికి మరోపేరు భృగవారం. ఈ క్రమంలో ఆ రోజునే మహాలక్ష్మి ఆయన్ను విడిచి విష్ణువును చేసుకుని వెళ్లిందని చెబుతారు. అందుకే ఆ రోజున మహాలక్ష్మి స్వరూపమైన డబ్బును ఎవరూ ఇతరులకు ఇవ్వరు. అలా ఇస్తే ఇక వారికి ఆ డబ్బు దక్కడం కష్టమేనట. ఆర్థిక సమస్యలు వచ్చి పడతాయట. అందుకే శుక్రవారం పూట ఎవరూ డబ్బును ఇతరులకు ఇవ్వరు. ఇక శుక్రవారమే కాదు, మంగళవారం కూడా డబ్బును ఎవరూ ఇతరులకు ఇవ్వరు. కానీ దీన్ని పాటించే వాళ్లు చాలా తక్కువ మందే ఉంటారు. మరి మంగళవారం ఎందుకు డబ్బును ఇతరులకు ఇవ్వరు అంటే... ఆ రోజు కుజ గ్రహానికి సంభందించినది.కుజుడు మానవులకు సంపదను, ఆరోగ్యాన్ని, కలహాలు లేని వైవాహిక జీవితాన్ని ఇస్తాడట. అందుకని ఆ రోజున ఎవరైనా సంపదను దూరం చేసుకుంటే అలాంటి వారికి కుజుడు ఇక సంపదను అనుగ్రహించడట. దీంతో కష్టాలు వస్తాయని నమ్ముతారు. అందుకే మంగళవారం రోజున కూడా డబ్బును ఎవరూ ఇతరులకు ఇవ్వరు...

## ఏ తప్పు చేస్తే... ఎలా చనిపోతారు.? గరుడపురాణం చెప్పిన లెక్కలు మీకోసం.!!

భూమిపై జన్మించిన ప్రతి జీవి ఎప్పుడో ఒకప్పుడు. ఏదో ఒక విధంగా చనిపోవాల్సిందే. మరణం అనేది పుట్టిన ప్రతి జీవికి ఉంటుంది అది మనుషులకైనా సరే , ఇతర జీవాలకైనా సరే పుట్టడం అంటూ జరిగాక గిట్టడం తథ్యం. కాకపోతే ఒకరికి చావు ముందు వస్తుంది, ఒకరికి తరువాత వస్తుంది. అంతే తేడా. అయితే ఇంతకి విషయం ఏమిటంటే ...మీకు గరుడ పురాణం గురించి తెలుసు కదా, దాని ప్రకారం మరణించిన తరువాత ఏమవుతుందో మనకు తెలుస్తుంది. మనుషులు తాము చేసిన పాపాలను బట్టి నరకంలో వారికి విధించబడే శిక్షల వివరాలు ఉంటాయి. అయితే ఇవే కాదు.గరుడ పురాణంలో ఇంకో విషయం కూడా తెలుస్తుంది.అదేమిటంటే ... ఎవరు ఎలా చనిపోతారోనని.. అవును మీరు విన్నది కరెక్టే . మనుషులు తాము చేసే పనులను బట్టి కర్మ ప్రకారం ఎలా చనిపోతారో కూడా గరుడ పురాణం చెబుతుంది. మరి దాని గురించి ఇప్పుడు తెలుసు కుందామా...!

**1.** ఎలాంటి తప్పులు చేయనివారు, ధర్మం ప్రకారం నడుచుకునే వారు, మానవత్వం కలిగి ఉంతేవారు, మంచివారు ఎవరైనా ఎలాంటి బాధ, భయం , నోప్పి లేకుండా హాయిగా చనిపోతారట. వీరికి చాలా మంచి మరణం వస్తుందట.

**2.** ఇతరులను మోసం చేసే వారు, ఇతరుల సంపదను కొల్లగొట్టేవారు అంత సులభంగా, తేలిగ్గా చనిపోరు. వారు ముందుగా అంటే.. చనిపోయే ముందుగా అపస్మారక స్థితికి చేరుకుంటారట. ఆ తరువాత చాలా సమయానికి చనిపోతారట. ఆ బాధ అనుభవించి గానీ వారు చావరట.

**3.** తోటి మనుషులను, జీవాలను హింసించే వారు చాలా బాధ, నొప్పి అనుభవిస్తూ చనిపోతారట. చనిపోయే ముందు చాలా సేపు వాటిని అనుభవించి గానీ చావరట.

**4.** మానవత్వం పాటించకుండా మనుషలను, ఇతర జీవాలను నిర్లక్ష్యం చేసేవారు, మనుషులను చంపేవారు వ్యాధులు సోకి మంచాన పడి, బాగా బాధ అనుభవించి చనిపోతారట.

**5.** ఇక చివరగా ఇంకో విషయం ప్రకృతి విపత్తులు లేదా ఏవైనా ప్రమాదాలు సంభవించినపుడు పెద్ద ఎత్తున జనాలు చనిపోతారు కదా. అలా ఎందుకు జరుగుతుందంటే పాపాలు చేసినవారు కర్మ ఫలితంగా ఎక్కువ మంది ఒకచోట ఉంటే అప్పుడు కర్మ వారిని విడిచిపెట్టదట దీంతో అలాంటి ప్రమాదాల్లో చాలా మంది ఒకసారే చనిపోతారు.

**పదే పదే జరిగితే తప్పుఅనుభవం ఆసక్తికరంగా ఉండదు.**

వినియోగదారుడా! మేలుకో!


# ఏ వస్తువులో కల్తీ జరిగినట్లు అనుమానం వచ్చినా..ఈ నెంబరుకు కాల్ చేయండి!

కల్తీ.. కల్తీ... కల్తీ... నేడు ఎక్కడ చూసినా కల్తీ లేని స్వచ్ఛమైన ఆహార పదార్థాలు దొరకడమే గగనంగా మారింది. నిత్యం మనం ఉపయోగించే పాలు, చక్కెర, టీ పొడి , బియ్యం, కారం, పసుపు... ఇలా చెప్పుకుంటూ పోతే కల్తీ జరుగుతున్న వస్తువుల లిస్ట్ చాంతాడంతే అవుతుంది. దీంతో ప్రజలకు అసలు ఏవి కల్తీవో, ఏవి అసలువో కనిపెట్టడం కష్టంగా మారింది. ఈ క్రమంలోనే వ్యాపారులు కల్తీ చేసి వస్తువులను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో ఈ కల్తీల బెడద ఇంకా పెరగిందనే చెప్పవచ్చు. అయితే ఇకపై ఇలాంటి కల్తీ వస్తువులను మీరు ఎక్కడైనా గమనిస్తే రాష్ట్రంలోనైతే సులభంగా ఫిర్యాదు చేయవచ్చు. అందుకు ఎక్కడికో వెళ్ళాల్సిన పనిలేదు. సింపుల్‌గా ఫోన్ తీసి ఇప్పుడు మేం చెప్పబోయే నంబర్‌కు కాల్ చేస్తే చాలు. వెంటనే టాస్క్‌ఫోర్స్ అధికారులు వస్తారు. కల్తీ వస్తువులు అమ్ముతున్న దుకాణాలపై రైడ్ చేస్తారు. ఆ తరువాత నిబంధనల మేరకు సదరు వ్యాపారులపై చర్యలు తీసుకుంటారు. అయితే మరి ఆ నంబర్ ఏమిటంటే...**9490617111** లేదా **100** నంబర్‌కు ఫోన్ చేసి కూడా సమాచారం ఇవ్వవచ్చు. దీంతో అధికారులు వెంటనే స్పందిస్తారు. ప్రస్తుతం వ్యాపారులు అనేవ వస్తువులను కల్తీ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇలా తక్షణమే చర్యలు తీసుకునేలా కంప్లెయింట్ నంబర్‌ను ఏర్పాటు చేసింది. ప్రజలు తమకు ఏ వస్తువైనా కల్తీ జరిగిందని అనిపిస్తే వెంటనే ఆ నంబర్‌కు కాల్ చేసి చెప్పవచ్చు. అల్లం, పాలు నూనె, కారం, పసుపు ఇలా ఏ వస్తువు కల్తీ అయినా ప్రజలు నిరభ్యంతరంగా ఫోన్ చేయవచ్చు.... ! ఇంకెందుకాలస్యం.. ఈ ఫోన్ నంబర్‌ను మీ సెల్‌ఫోన్‌లో ఫీడ్ చేసుకోండి. అవసరం అనుకుంటే కాల్ చేసి కంప్లయింట్ ఇవ్వండి.

# నినాదాలతో హోరెత్తించిన అర్చకులు

ఒంగోలు: అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆంధ్రరాష్ట్రీయ ఆదిశైవ ఆధ్వర్యంలో అర్చకులు దేవాదాయశాఖ సహాయ కార్యాలయం వద్ద కొద్ది సేపు ప్రదర్శన చేస్తూ,నినాదాలు చేశారు. ధూపదీప నైవేద్యపథకం 5వేల రూపాయలను 10వేలకు,ఉద్యోగుల ఉపాధి నుంయి వేతనాలు,అలవెన్సులను,అర్చకులను అనుభవదారులుగా గుర్తిస్తూ పాస్ పుస్తకాలను మంజూరు చేయాలని నినాదాలు చేశారు.సంఘధ్యక్షులు కారంచేటి శివరామకృష్ణ,కార్యదర్శి మురికిపూడి కృష్ణకృష్ణ కిషోర్ మాట్లాడుతూ 13జిల్లాల ఆదిశైవ అర్చక సంఘాల సభ్యులతో భారీ బహిరంగ సభను నిర్వహించున్నట్లు వారు వెల్లడించారు.

## వికాస మంత్రాలు



రాక్షసులకు ఉండేంత బలాన్ని కలిగి ఉండడం మంచిదే కానీ, దాన్ని రాక్షసుడిలా ఉపయోగించడమే దారుణం.

## సౌమ్యశక్తి

ధారా వాహికం

0 లావో ట్సూ అంటారు.లోకంలో మృదువైన మరియు బలహీనమైన వస్తువుల్లో నీటి కంటే బలహీనమైంది ఏదీ లేదు.కానీ బలంగా మరియు స్థిరంగా ఉండే వస్తువుల్ని అధిగమించడంలో సైతం దానికి సమానమైంది ఏదీ లేదు.మృదువైనది కఠినమైన దాన్ని జయిస్తుంది.కాఠిన్యం మరియు కర్కశత్వాలు మృత్యువుకు అనుచరులైతే,మృదుత్వం మరియు కారుణ్యాలు అమృతత్వానికి సహచరులు.

0.సౌమ్యతకంటే శక్తివంతమైంది ఏదీ లేదు.నిజమైన శక్తి ఉన్నంత సౌమ్యంగా ఏదీ ఉండదు. బలహీనులు ప్రతీకారం తీర్చుకుంటారు.బలవంతులైనవారు క్షమిస్తారు.కానీ వివవేకవంతులేమో అసలు పట్టించుకోరు.మరి నిజమైన బలం ఎక్కడ ఉన్నట్లు?

0 సంఘర్షణ లేని చోట శక్తి పెరగదు.కేవలం సుఖం,సౌలభ్యం మాత్రమే ఉండే చోట మిగిలేది శక్తి హీనతే.

# పొరపాటున డబ్బును వేరే ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్ చేశారా? అయితే ఏం చేయాలో తెలుసుకోండి!

నేటి తరంలో చాలా మంది ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ చేస్తున్నారు. వీటి వల్ల ఎంతో సమయం ఆదా అవడమే కాదు. చాలా సులభంగా బ్యాంకింగ్ లావాదేవీలను నిర్వహించుకునేందుకు వీలు కలుగుతోంది. నగదు ట్రాన్స్‌ఫర్, బిల్లు చెల్లింపులు వంటి ఎన్నో లావాదేవీలను మనం ఈ మాధ్యమాల్లో నిర్వహించుకుంటున్నాం అయితే అంతా బాగానే ఉంటుంది కానీ, నగదు ట్రాన్స్‌ఫర్ చేసే విషయంలో మాత్రం చాలా జాగ్రత్త వహించాల్సిందే. నగదును అవతలి వ్యక్తికి పంపేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలి లేదంటే మనం పంపాలనుకున్న అకౌంట్ కాకుండా వేరే అకౌంట్‌లో డబ్బులు జమ అయితే అప్పుడు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది ఈ క్రమంలో అసలు నగదు ట్రాన్స్‌ఫర్స్ చేసినప్పుడు అలా పొరపాటున వేరే అకౌంట్ లోకి డబ్బులు పంపితే మళ్లీ మనం అ డబ్బును తీసుకోవచ్చా..? ఇది వీలవుతుందా..?అన్న విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం .ప్రస్తుతం మనకు ఇంటర్నెట్ లేదా మొబైల్ బ్యాంకింగ్ సేవల్లో నగదు పంపుకునే వెసులుబాటును బ్యాంకులు కల్పిస్తున్నాయి. ఇవి కాకుండా ఈ మధ్య కాలంలో అనేక డిజిటల్ వాలెట్ యాప్‌లు, సైట్‌లు వచ్చాయి. వీటిల్లో డబ్బును లోడ్ చేసుకుని కూడా అవతలి వ్యక్తుల బ్యాంక్ అకౌంట్లకు డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. అయితే నగదును ఎలా ట్రాన్స్‌ఫర్ చేసినా అందుకు మనకు ప్రస్తుతం పలు రకాల ట్రాన్స్‌ఫర్ మెథడ్స్ అందుబాటులో ఉన్నాయి. అవేమిటంటే...IMPS, NEFT,RTGS,UPI,Aadhar pay, MMID అనే పేమెంట్ విధానాలను మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో IMPS, NEFT,RTGS వంటి పేమెంట్ మెథడ్లలో డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయాలంటే అవతలి వ్యక్తి బ్యాంక్ అకౌంట్ నంబర్, IFSCనంబర్ కచ్చితంగా కావాలి. అయితే కొన్ని బ్యాంకుల్లో IMPSద్వారా జరిపే నగరు ట్రాన్స్‌ఫర్లలో కేవలం అవతలి వ్యక్తి అకౌంట్ నంబర్‌ను మాత్రమే ఈ మధ్య అడుగుతున్నారు. వాటికి IFSC నంబర్‌ను అడగడంలేదు. ఇక UPIఐడి ఉంటే చాలు. Aadhar payకు ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ ఉంటే చాలు. MMID కిఅవతలి వ్యక్తి MMID,ఫోన్ నంబర్ కావాలి. పైన చెప్పిన అన్ని పేమెంట్ విధానాల్లో దేని ద్వారా అయినా మనం నగదు ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. అయితే ఎలా చేసినా అవతలి వారి వివరాలను ఒకసారి కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలి. అకౌంట్ నంబర్, IFSC నంబర్UPIఅయితే దాని ఐడీ, ఆధార్ నంబర్ మొబైల్ నంబర్, MMIDఅయితే దాని ఐడీ వంటి వివరాలను ఒకటికి రెండు సార్లు సరి చూసుకోవాలి. పంపుతున్నది చిన్న మొత్తం లేదా పెద్ద మొత్తం ఎంత అయినా వివరాలను మాత్రం సరిచూసుకోవాల్సిందే. అలా చేశాక పంపాలనుకున్న డబ్బును ఎంటర్ చేసి నగదు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. అయితే అంత చెక్ చేసినప్పటికీ తెలియకుండా పొరపాటున వేరే అకౌంట్‌కి డబ్బు పంపితే ఎలా ?అంటే అందుకు మార్గాలు కూడా ఉన్నాయి. డబ్బును పొరపాటున వేరే అకౌంట్ కు పంపిస్తే అప్పుడు ఏం చేయాలంటే వెంటనే ఈ విషయాన్ని మీ బ్యాక్ శాఖకు చెప్పాలి ట్రాన్స్‌ఫర్ తప్పుగా అయిందని లిఖిత పూర్వకంగా కంప్లెయింట్ ఇవ్వాలి. దీంతో వారు అవతలి వ్యక్తిని కాంటాక్ట్ చేస్తారు. వారికి సమస్యను వివరిస్తారు. దీంతో అవతలి వ్యక్తుల అంగీకారం మేరకు మీ బ్యాంక్ వారు ఆ నగదు ట్రాన్స్‌ఫర్‌ను రివర్స్ చేస్తారు. దీంతో పోయిన మొత్తం మళ్లీ వస్తుంది. అయితే బ్యాంకు శాఖ వారు స్పందించకపోతే అదే బ్యాంకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చు లేకుంటే మీరు పంపిన అకౌంట్ దారుడి బ్యాంక్‌కు వెళ్లి అక్కడ రిక్వెస్ట్ పెట్టవచ్చు. అందుకు మీ వెంట బ్యాంక్ పాస్‌బుక్, చెక్‌బుక్, ఏటీఎం కార్డు, ఐడీ ప్రూఫ్ వంటి వివరాలను తీసుకెళ్లాలి. దీంతో తప్పుడు ట్రాన్స్‌ఫర్‌ను వారు రివర్స్ చేసి డబ్బును తిరిగి ఇచ్చేస్తారు. డబ్బు అలా పొరపాటున ట్రాన్స్‌ఫర్ అయిన పక్షంలో అవతలి వ్యక్తి అంగీకరించకపోతే అప్పుడు మీరు న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు. అయితే అక్కడ పొరపాటున ట్రాన్స్‌ఫర్ చేశామని మీరు నిరూపించుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా ఇలాంటి లావాదేవిల్లో వినియోగదారులే పూర్తి బాధ్యత వహించాలి. ఎందుకంటే బ్యాంక్ అకౌంట్ నంబర్,ఐఎఫ్ఎస్‌సీ నంబర్, ఆధార్ మొబైల్ నంబర్ వంటి వివరాలను కచ్చితంగా వెరిఫై చేసుకుని నగదు ట్రాన్స్‌ఫర్ చేయాలి. అది పూర్తిగా వినియోగదారుడి చేతుల్లోనే ఉంటుంది. బ్యాంకులు ఏమి చేయలేవు. అందుకని ఇలాంటి ట్రాన్స్‌ఫర్ విషయంలో తప్పుగా ఏదైనా జరిగితే అప్పుడు కోర్టు మనకు మొట్టికాయలు వేసేందుకు అవకాశం ఉంటుంది. కనుక అప్పుడు పొరపాటు జరిగిందని కచ్చితంగా నిరూపించుకునే విధంగా ఉంటేనే మన డబ్బులు మనకు వస్తాయి ఒక వేళ పంపింది పెద్ద మొత్తం అయి ఉంటే అప్పటికే దాన్ని అవతలి వ్యక్తి వాడుకుని ఉంటే అప్పుడు మనం ఇక ఏమీ చేయలేం. ఆ వ్యక్తిని డబ్బు కోసం రిక్వెస్ట్ చేయాల్సిందే. అతను ఇస్తే ఇస్తాడు, లేదంటే కోర్టు ద్వారానే తేల్చుకో వడం బెటర్. అయితే పెద్ద మొత్తంలో పంపేవారు ముందుగా రూ. 10,రూ100 అలా చిన్న మొత్తంలో ఒకసారి ట్రాన్స్‌ఫర్ చేయండి .అవతలి వ్యక్తి విజయవంతంగా దాన్ని అందుకంటే దాన్ని మీరు వెరిఫై చేసుకుని మిగతా మొత్తాన్ని కూడా ఒకేసారి పంపవచ్చు. దీంతో నష్టం జరగకుండా ఉంటుంది. ఇక వేరే ఎవరైనా వ్యక్తి మన అకౌంట్‌లోనే పొరపాటుగా జమ చేస్తే? అంటే అవును, అలా కూడా జరగవచ్చు. ఇలాంటి సంధర్భాల్లో మనం కూడా డబ్బులు ఖర్చు పెట్టి లేవని చెప్పవచ్చు. కానీ అది విజ్ఞత అనిపించుకోదు. మనం పొరపాటుగా అలా డబ్బు పంపితే మనకు కోర్టుకు వెళ్లేందుకు ఎలా అవకాశం ఉంటుందో అవతలి వ్యక్తులు కూడా మనపై కోర్టుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. కనుక అలా డబ్బు మన అకౌంట్‌లోకి పొరపాటుగా వచ్చి పడితే దాని గురించి వెంటనే మన బ్యాంక్ శాఖకు తెలియజేయాలి.



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

గత సంచిక తరువాయి . ..

*రోజూ మేము పూజలో ఏయే అష్టోత్తరాలు చదవాలి?*

రోజూ ఎవరైనా పూజా కార్యక్రమంలో గణపతి, విష్ణు, లక్ష్మి, గౌరి,శివ అష్టోత్తరములు, రామ ఆంజనేయ స్తోత్రములతో పూజా కార్యం చేయడం మంచిది. తులసీ దళం రోజూ పూజ లో వాడ వలెను. యితర సోత్రములు యింక అవకాశము ప్రకారం చేయవచ్చు.

*పూజా సమయంలో "యథాశక్తి" అని సంకల్పిస్తారు ఎందుకు? పూజా సామాగ్రి ఇతరుల చేత తెప్పించి పూజ చేయకూడదు అంటారు ఎందుకు?*

ప్రతి రోజూ కార్యక్రమంలోను, వివాహాది వైదీక కార్యక్రమము లను చేయుటకు శక్తి ఆధారంగా చేసుకొని ఎన్నో రకాలయిన మార్గాంతరములు తెలియచేశారు. దానికి కారణం భార మయిన పనులు చేయుటకు భయపడి కర్మకాండ మరియు పూజాదకములు వదిలి వేయకుండా వుండుటకు గాను, మరియు భారముతో కార్యము నిర్వహించి తర్వాత యిబ్బంది పడకుండా ఉం డుటకుగాను మనవారు ఈ విధంగా చాలా విషయాలలో చాలా మార్గంతరములు తెలిపారు. సువర్ణ ప్రతిమకు పూజ చేయమని శక్తి లేనిచో వెండి శక్తిలేనిచో రాగి, శక్తిలేనిచో మట్టితోనయినా అర్చన చేయమని ప్రతివ్రత కధలో తెలిపారు. శక్త్యానుసారం చేయు పూజా చాలా శోభగా వుంటుంది. సంతృప్తిని ఇస్తుంది. అందుకే పూజలు చేయు సందర్భంలో అప్పుచేసి సామాగ్రి తెప్పించి పూజ చేస్తే అది నిష్ఫలం అవుతుంది. అందుకే ప్రతివ్రత కధలో శక్తికి తగిన విధంగా ఏర్పాటు చేయమని శక్తికి మించి చేయవద్దు అని చెప్పారు. కావుననే సంకల్పంలో యధాశక్తి అని చెప్పిన కారణం. ఇతరులను చూచి వారితో సమంగా చేయాలి అనుకోవడం తప్పు. అందుకే యధాశక్తి అని సంక ల్పించి పూజలు చేయాలి. నీవే స్వయంగా పూజా సామాగ్రి ఎంచు కుంటే తద్వారా మనం మనస్థాయిలో ఉత్తమమైన సామాగ్రి తెచ్చి పూజ సంతృప్తిగా చేయవచ్చు. మన మనస్సుకు సంబం ధించినది.., మరియు మన మనోభావం ప్రకారం యితరులు మంచి వస్తువులు తేగలవారు కారు. అందులో ప్రతి పూజా సామాగ్రి స్వయంగా ఎంచుకొవాలి.

*అష్టాదశ విద్యలు అని వేటిని అంటారు?*

అగ్నిపురాణం నుండి ఋగ్వేజ సామ అధర్వ వేదములు నాలుగు, శిక్ష వ్యాకరణం ఛందస్సు, నిరుక్తము జ్యోతి జ్యోతిషము, నాలుగు, శిక్ష వ్యాకరణం ఛందస్సు, నిరుక్తము జ్యోతిషము, కల్పము అనే షడంగములు,మీమాంసా, ధర్మశాస్త్రము, పురా ణము, న్యాయ శాస్త్రము వైద్యశాస్త్రము, గాంధర్వ శాస్త్రము (సంగీతము) ధనుర్వే దము, అర్ధశాస్త్రము (రాజనీతి శాస్త్రము) ఇవి మొత్తము అష్టా దశవిద్యలుగా ప్రసిద్ధి పోందెను.

***మా అమ్మాయికి వయస్సు 28సం॥లు దాటినది? సంబంధాలు ఏవీ నిర్ణయం అవ్వడం లేదు. త్వరగా పెళ్ళి అవ్వడానికి ఏదైన మార్గం చెప్పండి?***

వివాహ ప్రయత్నాలు త్వరగా సిద్ధించాలి అనే కోరికతో వున్న వారికి –పురాణాల ఆధారంగా పెద్దలు చెప్పే శాంతి మార్గాలు అనేకం ఉన్నాయి. అందు ప్రధనంగా **1.**రోజూ గణపతిని గరికతో సహస్ర నామార్చన చేయుట ఈ కార్యం తల్లి తండ్రులు మాత్రమే చేయాలి. **2.**వివాహం కాని పిల్లలు గ్రహశాంతి కోసం రోజూ నవగ్రహాలకు 11 ప్రదక్షిణాలు చేయుట **3.**రోజూ రుక్మిణీ కళ్యాణంకానీ, సీతా రామకళ్యాణం కానీ పారాయణ చేయుట ఇవికాక ఎటువంటి దోషమయినా పోగోట్టి నిత్యం యింటిలో శాంతి జరుగుటకు గాను రోజూ రామ పట్టాభిషేకం ఘట్టం పారాయణ చేయుట అనునవి విశేష మార్గాలు అంతే కాకుండా శివకళ్యాణం గానీ, శ్రీనివాస కళ్యాణం గానీ చేసి వివాహ ప్రయత్నాలు చేయుట సర్వదా శ్రేయస్కరం.

***వివాహం చేయు సందర్భంలో అందరూ కళ్యాణ మండపంలో వుండిపోతారు కదా! అలాంటి సందర్భంలో యింటి దగ్గర చేయవలసిన కనీస ధర్మాలు ఏమి వుంటాయి ?***

వివాహం కళ్యాణ మండపంలో చేస్తారు. అయితే పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెల గృహములందు ఇంటికి తాళం వేయరాదు. మామిడితోరణం, గుమ్మానికి పసుపు కుంకుమ అలంకారము, ఇంటి ముందు ముగ్గు, ఇంట్లో దేవతా నివేదన ఇవి ఆపరాదు. అందరూ పెళ్ళికి వెళ్ళిన సందర్భంలో ఇంటిలో నమ్మకం అయిన వారిని ఎవరినైనా వుంచి పై కార్యములు చేయవలెను. దేవతా నివేదన అర్చన వంటివి కుదరవు అనుకున్న సందర్భంలో దేవుని విగ్రహములు నీటిలో వుంచి మందిరంలోనే వుంచి కనీసం విద్యుదీపం వెలిగించడం మంచిది. ఇంటిని మాత్రం అలంకరించి పెళ్ళికి వెళ్ళవలసినదే. ఇంట్లో దీపం ఉండాల్సిందే.

# ఆషాడ మాస ప్రాముఖ్యత తెలుసా?

పూర్వాషాడ నక్షత్రంలో కూడిన పౌర్ణమి ఉన్న నెలను ఆషాడ మాసంగా చెబుతారు. ఆషాడ మాసాన్ని శూన్య మాసం అని అంటారు. వర్షఋతువు కూడా ఈ మాసం లోనే ప్రారంభమవుతుంది. ఈ మాసంలో చేసే స్నానం, దానం, జపం, పారాయణలు,విశేష ఫలితాన్నిస్తాయి. ఆషాడంలో చేసే సముద్ర నదీస్నానాలు ఎంతో ముక్తిదాయకాలు. ఆషాఢమాసంలో పాదరక్షలు, గొడుగు, ఉప్పు దానం చేయడం మంచి ఫలితాలనిస్తుంది. ఆషాడమాసంలోనే దక్షిణాయనం ప్రారంభమవుతుంది. కర్కాటకం లోనికి సూర్యుడు ప్రవేశించడం తోనే దక్షిణాయనం ఆరంభమవుతుంది. అంటే సూర్యుడు ఈ రాశిలో ప్రవేశించినప్పటి నుండి తిరిగి మకర రాశిలో ప్రవేశించే వరకు దక్షిణాయనం అంటారు. ఈ ఆయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణంగా సంచరిస్తాడు. దక్షిణాయనం పితృదేవతలకు ప్రీతికరమని కూడా చెప్పబడింది. ఈ మాసంలోనే త్రిమూర్తి స్వరూపుడైన గురువుని ఆరాధించే పర్వదినం గురు పూర్ణిమ కూడా . దీనినే వ్యాస పూర్ణిమ అని కూడా అంటారు. ఆషాడ శుద్ధ విదియనాడు పూరీ జగన్నాథ్, బలభద్ర, సుభద్ర రథయాత్ర కన్నుల పండుగగా జరుపుతారు. ఆషాడ శుద్ధ పంచమి స్కంధ పంచమిగా చెప్తారు. సుబ్రమణ్యస్వామిని ఆ రోజు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఆషాడ షష్ఠిని కుమార షష్ఠిగా జరుపుకుంటారు. ఆషాడ సప్తమిని భాను సప్తమిగా చెప్పబడింది. ఉత్తరం నుంచి దక్షిణ దిశకు పయనిస్తున్న ప్రభాకరుడు మూడు నెలలు తర్వాత మధ్యకు చేరుకుంటాడు. ఆ రోజున పగలు, రాత్రి, నిమిషం ఘడియ, విఘడియల తేడా లేకుండా సరిసమానంగా ఉంటాయి. ఆషాడ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అని శయన ఏకాదశి అని అంటారు. ఈరోజు నుండి చాతుర్మాస వ్రతం ఆరంభమవుతుంది. దీనినే మతత్రయ ఏకాదశి అని అంటారు. ఆషాడ మాసంలోనే తెలంగాణా ప్రాంతంలో సంప్రదాయబద్ధమైన బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారు. మహంకాళి అమ్మవారి కోసం తయారు చేసే భోజనాన్ని బోనంగా చెప్తారు (భోజనానికి వికృతి పదమే బోనం). దీనిని అమ్మవారికి నివేదన చేసే పర్వదినాన్నే బోనాలు అంటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఈ పండుగ అత్యంత వైభవంగా జరుపుకొంటారు. సమస్త జగత్తులకు కారణమైనటువంటి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. అన్నం,బెల్లం,పెరుగు.పసుపు నీళ్ళు,వేపాకులు ఈ బొనం లో ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి హానికలిగించే వ్యాధుల నుండి ఉపకరించేవి. ఈ సమయం లో ప్రకృతిలో జరిగే మార్పులు వలన అనారోగ్యాలపాలు కాకుండా ఇవి ఎంతో మేలు చేస్తాయి. ఆషాడం అనారోగ్య మాసం అని కూడా మనందరికీ తెలుసు. విపరీతమైన ఈదురుగాలులతో పుల్లచినుకులు పడే సమయం ఈ ఆషాడమాసమే. కాలువలోను, నదులలోను, ప్రవహించే నీరు పరిశుభ్రంగా ఉండదు. చెరువుల లోనికి వచ్చి చేరిన నీరు మలినంగా ఉండి మనుషుల ఆరోగ్యాలకు హాని కలిగిస్తుంది. మనది వ్యవసాయ ఆధారిత దేశం. పొలం పనులన్నీ ఈ మాసం లోనే మొదలు పెడతారు రైతులు. చైత్ర మాసాలలో వ్యవసాయపు పనులు ఉండవు. కాబట్టే ఈ సమయంలోనే వివాహాది శుభముహూర్తాలు ఎక్కువగా ఉంటాయి, ఈ రోజుల్లో కొత్తగా పెళ్లి అయిన యువకులు ఆరు నెలల కాలం అత్తగారి ఇంట్లో ఉండే సంప్రదాయం ఉండేది. కష్టపడి వ్యవసాయపు పనులు చేయవలసిన యువకులు అత్తవారింట్లో కూర్చోని ఉంటే, సకాలంలో జరగాల్సిన పనులు జరగవు. వర్షాలకు తగినట్లుగా విత్తనాలు చల్లుకొనే రోజులు అవి. ఇప్పటిలాగ కాలువల ద్వారా నీరు లభించేది కాదు. సరైన సమయంలో విత్తనాలు చల్లకపోతే సంవత్సరమంతా దారిద్ర్యంతో బాధ పడవలసిందే. అందుకే కొత్త కోడలు పుట్టింట్లోనే ఉండాలి. అల్లుడు అత్తవారింటికి వెళ్ళ కూడదు అనే నియమం విధించారు పెద్దలు.ఇంటి ధ్యాసతో పనులు సరిగా చేయరని ఆషాఢమాస నియమం పెట్టారు. అంతే కాకుండా, అనారోగ్య మాసం ఆషాడం. కొత్త నీరు త్రాగటం వల్ల చలి జ్వరాలు, విరోచనాలు, తలనొప్పి మొదలైన రోగాలు వచ్చే సమయం, స్త్రీలు గర్భం ధరించడానికి మంచి సమయం కాదు, అనారోగ్య దినాలలోను అశుభ సమయాలలోను, గర్భాధారణ జరిగితే ఉత్తమ సంతానం కలగదనే నమ్మకం కూడా ఉంది. ఇన్ని కారణాల వల్ల ఆషాఢమాసాన్ని కొన్ని పనులకు నిషిద్ధం చేసారు మన పెద్దలు.

**హడావిడిగా పెళ్ళి చేసుకుంటే తీరిగ్గా పశ్చాత్తాపపడాల్సి ఉంటుంది.**

# పసుపుతో ఇలా చేస్తే చాలు... ఫైల్స్,మొలలు ఇక రానే రావు!

ఆరోగ్య యజ్ఞం

పసుపు మనకు ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషధం.అందం,ఆరోగ్యం రెండింటినీ అద్భుతంగా తీర్చిదిద్దడంలో పసుపు పోషించే పాత్ర అంతా ఇంతా కాదు. వెయ్యేళ్ళ నుంచి పసుపును ఒక ఔషధంగా సౌందర్య సాధనంగా,వంటల్లో ముఖ్య దినుసుగా వాడుతున్నాం. పసుపులో శరీరానికి ఉపయోగపడే యాంటీ ఇన్‌ఫమేటరీ, బ్యాక్టీరియన్,యాంటీ యాక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉన్నాయి.మనం వంటింట్లో ఉండే పసుపును వదిలేసి,మనం ఏవేవో ఔషధాల కోసం వెతుకుతున్నాం.అవును.పెరటి మొక్క వైద్యానికి పనికి రాదని సామెత ఉండనే ఉందిగా.అయితే పసుపు ప్రాధాన్యతను గుర్తించిన విదేశీయులు ఏకంగా దానిపై పేటెంట్లను కూడా తీసుకున్నారు. అంటే ఇక రాబోయే రోజుల్లో మనం మనపూర్వీకులు సూచించిన పసుపు వాడాలంటే వారికి కొంత టాక్స్ కట్టాలన్నమాట. సరే ఆ విషయాన్ని పక్కన బెడితే. .. ఇపుడు మారిపోయిన లివింగ్‌స్టైల్ కారణంగా ఫైల్స్,మొలల సమస్యలను ఎక్కువ మంది అనుభవిస్తున్నారు. వారు పసుపును ఎలా వాడితే ఆ యా సమస్యలకు చెక్ పెట్టచ్చో క్రింద తెలుసుకుందాం!

## కావాల్సిన పదార్థాలు:-

పసుపు,ఆవనూనె,ఉల్లిగడ్డలు తీసుకోవాలి. ముందుగా ఉల్లిగడ్డలను ముక్కలుగా కట్ చేసుకొని గ్రైండర్‌లో పేస్ట్‌లా చేసుకోవాలి.ఆ ఉల్లిపాయ ఫేస్ట్‌లో గొద్దిగా పసుపు,ఆవనూనె కలిపి ఫైల్స్ ఉన్నచోట పూస్తే.నొప్పినుంచి రిలీఫ్ వస్తుంది. అలాగే ఫైల్స్ నుండి ఉపశమనం పొందవచ్చుఙ

**1.** ముఖ్యంగా ఆల్కాహాలు తీసుకొనేవారు ఒక గ్లాసు మజ్జిగలో తీసుకోవడం వల్ల లివర్‌కి ప్రమాదం లేకుండా ఉంటుంది.

**2.** క్యాన్సర్‌ను చంపే గుణాలు పసుపులో చాలా అధికంగా ఉంటాయి.

**3.** పసుపులో కొద్దిగా ఆముదము కలిపి ఆ మిశ్రమాన్ని శరీరంపై వ్రాసి అరగంట తర్వాత స్నానం చేస్తే దురద,చర్మవ్యాధులు,శరీరంపై ఉన్న మచ్చలు తొలిగిపోతాయి.

**4.** ఒక గ్లాసులో కొంత నీరు పోసుకుని,ఒక స్పూను పసుపు వేసుకోవాలి. ఇలా రాత్రి వేసిపెట్టుకొని,ఉదయాన్నే పరగడుపున తాగడం వల్ల పేగుల్లో ఉన్న చెడు కొలస్ట్రాలు కరిగిపోతుంది.


చదవండి! సాయిసన్నిధి

**బాబా ఆత్మీయుల మాసపత్రిక**

వార్షిచందా రూ. 200/-, విడిప్రతి రూ. 15/-

**చిరునామా:-**

సాయిసన్నిధి,5/51,శివాలయం వీధి, మార్కాపురం-523316.
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.సెల్:9966250595.


**చందాదారులకు విజ్ఞప్తి:**

పోస్టల్‌వారు చందా నెంబరు,
చందా ముగింపు వివరాలు అడ్రసుపై
ప్రింట్‌చేయ కూడదని
తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర
వివరాలు తెలుపలేకపోతున్నాం.
-సంపాదకులు.

# తెలంగాణాలో . . .

విద్యా,ఉద్యోగ సమాచారం

***రానున్న విఆర్ఓ,విఆర్ఏ,జూనియర్ అసిస్టెంట్ పోస్టుల నోటిఫికేషన్:-***

డిగ్రీ పాసైన అభ్యర్థులతోపాటు ఇంటర్,పదవతరతి అర్హతగల వారికి అరుదైన ఉద్యోగ అవకాశం రానున్నది. తెలంగాణాలో మొదటిసారి 700 విలేజి రెవిన్యూఆఫీసర్లు,1000, విలేజ్ రెవిన్యూ అసిస్టెంట్/ 1000,గ్రూప్-3 జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు, మరో వెయ్యివరకు గ్రూప్-4 జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్లు జారీ చేయనున్నది.

తెలంగాణాలో 10వేల పోలీస్ ఉద్యోగాలకు ఆగష్టులో నోటిఫికేషన్ రాగలదని తెలుస్తుంది.

తెలంగాణాలో విద్యుత్ శాఖలో 13వేల357పోస్టులకు త్వరలో నోటిఫికేషన్.జెన్కోలో-4,329పోస్టులు,ట్రాన్స్కోలో-3,441,ఎస్.పీడీసీఎల్లో-2,336,ఎస్.పి.డీసీఎల్లో-3,251పోస్టులు మిగతా విభాగాల్లో మిగతా పోస్టులు కలవు.

తెలంగాణా అటవీశాఖలో 1857పోస్టులకు త్వరలో నోటిఫికేషన్.51ఫారెస్టు రేంజ్ ఆఫీసర్లు,198 ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు,574 బీట్ ఆఫీసర్లు,1,184 అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ల పోస్టులకు జరుగును.

# కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు. . .

**ఎస్ ఎస్ సి కానిస్టేబుల్ పోస్టులు**-ఖాళీల సంఖ్యఫ355,వయసు: 18నుండి 23సం॥ల వయసు,విద్యార్హత: మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత.ఎంపిక విధానం: దేహధారుడ్య,మెడికల్ పరీక్ష.దరకాస్తు రుసుము: ఎస్టీ/ఎస్సీ/మహిళా అభ్యర్థులు మినహా ఇతర అభ్యర్థులు రూ.100/-లు దరకాస్తు రుసుము చెల్లించాలి.దరకాస్తు విధానం: పోస్టుద్వారా దరకాస్తు చేయాలి.చివరితేది: 30-7-2017వరకు.

ఎస్ ఎస్ సి స్టేనోగ్రాఫర్:- వయోపరిమి: 1-8-2017నాటికి 18 నుండి 27వరకు,విద్యార్హత: 10+2 ఉత్తీర్ణత,ఎంపిక విధానం: కంప్యూటర్ ఆధారిత,రాత పరీక్ష,స్కిల్ టెస్ట్.దరకాస్తు రుసుము: ఎస్టీ/ఎస్సీ/మహిళా అభ్యర్థులు మినహా ఇతర అభ్యర్థులు రూ.100/-లు దరకాస్తు రుసుము చెల్లించాలి.దరకాస్తు విధానం: ఆన్లైన్ ద్వారా,దరకాస్తు చివరి తేది: 15-7-2017.

**ఏఏఐలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు:-**ఎయిర్ఫోర్స్ ఆధారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)లో జూనియర్ అసిస్టెంట్,(ఫైర్ సర్వీస్) పోస్టుల భర్తీకి అర్హతగల అభ్యర్థుల నుంచి దరకాస్తులు ఆహ్వానిస్తోందిఖాళీల సంఖ్య:20,వయసు: 30-6-2017నాటికి అభ్యర్థి వయస్సు 18-30సం॥ల మధ్య ఉండాలి.విద్యార్హత:10+2,ఉత్తీర్ణత,/డిప్లొమా.ఎంపిక విధానం: ఆనఖలైన్,దరకాస్తు రుసుము:ఎస్టీ/ఎస్సీ/మహిళా అభ్యర్థులు మినహా ఇతర అభ్యర్థులు రూ.100/-లు దరకాస్తు రుసుము చెల్లించాలి,ఆఖరుతేది: 19-7-2017.

**ఎయిమ్స్లో సాఫ్ట్ నర్స్ పోస్టులు:-** రాయ్పూర్ సాఫ్ట్ నర్స్ గ్రేడ్-1,2 పోస్టుల భర్తీకి అర్హతలభ్యర్థుల నుంచి దరకాస్తులు ఆహ్వానిస్తుంది.ఖాళీల సంఖ్య:475,వయోపరిమితి: 31-7-2017నాటికి అభ్యర్థి వయసు 21సం॥లు ఉండాలి.విద్యార్హత:బిఎస్సీ నర్సింగ్,రాతపరీక్ష,ఇంటర్వ్యూ ఉంటుంది.ఆన్లైన్ దాంవరాదరకాస్తు చేసుకోవాలి.దరకాస్తు రుసుము:ఎస్టీ/ఎస్సీ/మహిళా అభ్యర్థులు మినహా ఇతర అభ్యర్థులు రూ.1000/-లు దరకాస్తు రుసుము చెల్లించాలి. దరకాస్తుకు చివరి తేది:31.7.2017.

**ఎన్ఐఆర్డిలో ఎల్డిసి,యూడిపి పోస్టులు:-**నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ అప్పర్ డివిజన్ క్లర్క్,లోయర్ డివిజన్ క్లర్క్ పోస్టులకు-ఖాళీల సంఖ్య:21,వయోపరిమితి: 18-27సం॥ ల మధ్య ఉండాలి.విద్యార్హత:ఏదైనా డిగ్రి,కంప్యూటర్ పరిజ్ఞానం,దరకాస్తు విధానం: ఆన్లైన్,దరకాస్తు చివరితేది:18-7-2017.

**యూజీసీ-నేషనల్ ఎలిజిబిలిటి టెస్ట్-(నెట్):** ఆన్లైన్ దరకాస్తు:ప్రారంభం:1-8-2017.
ఆన్లైన్కు చివరితేది: 30-8-2017.
ఫీజు చెల్లింపుకు చివరితేది:31-8-17,
పరీక్షతేది:19-11-2017.

**చాలా తక్కువ తిన్నందుకు పశ్చాత్తాపం చెందాల్సిన అవసరం ఎప్పుడూ ఉండదు.**

రెగ్యులర్ చిన్నారుల పేజి

# సత్యనిష్ఠ మహత్మ్యం



ఒక ఊళ్ళో ఒక తల్లీ, తనయుడూ జీవిస్తూ ఉండేవారు. తన కుమారుడు ఇతర ప్రాంతాలకు వెళ్ళి వ్యాపారంలోని మెళకువలు నేర్చుకొని, వ్యాపారం చేయాలని ఆమె ఆదేశించింది. అందుచేత ఆమె తన ఊళ్ళో నుండి వ్యాపార నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్ళే వ్యాపారులతో తన కుమారుణ్ణి పంపించాలనుకుంది. సంబంధిత వ్యాపారులతో ఈ విషయంగా మాట్లాడి,అందుకు ఏర్పాటు చేసింది వ్యాపార బృందం. బయలుదేరడానికి ముందు రోజు ఆమె తన కుమారుడితో, **"నాయనా ! నా వద్ద పది బంగారు కాసులు ఉన్నాయి. నువ్వు వాటిని జాగ్రత్తగా తీసుకువెళ్ళి, బయటి ఊళ్ళో వ్యాపారం చెయ్యి. వాటిని నీ చొక్కా రెండు చేతుల మడతల్లో ఉంచి, కుట్టి పదిలపరచాను. ఈ బంగారు కాసులను పెట్టుబడిగా చేసుకొని వ్యాపారం ప్రారంభించు. మరో ముఖ్యవిషయం. ప్రాణం పోయినాసరే నువ్వు అబద్ధం మాత్రం చెప్పకూడదు ! నువ్వు అబద్ధం చెప్పావని వింటే నేను ప్రాణాలు విడుస్తాను"** అని హితవు చెప్పింది. కుమారుడు తల్లికి మూడు ప్రదక్షిణలు చేసి, నమస్కరించాడు. తల్లి ఆశీస్సులతో కుమారుడు, వ్యాపారుల బృందంతో బయల్దేరాడు. వ్యాపార బృందం రెండు మూడు రోజులు ప్రయాణం చేసి, ఒక నిర్జన ప్రాంతం గుండా వెళుతోంది. ఆ సమయంలో హఠాత్తుగా ఒక బందిపోటు దొంగల గుంపు వారిని చుట్టుముట్టింది. వ్యాపారుల వద్దనున్న వస్తువులను, ధనాన్ని దొంగలు కొల్లగొట్టసాగారు. అప్పుడు ఈ పిల్లవాడు మాత్రం ఒక మూల కూర్చుని ఏడ్వనారంభించాడు. పిల్లవాడు అలా ఏడుస్తూ కూర్చుని ఉండడం దొంగల నాయకుడు గమనించాడు. వెంటనే అతడు తక్కిన దొంగలతో, **"ఒరేయ్ ! ఇతడు పాపం పిల్లవాడు ! ఇతడి నుండి మీరు ఏదన్నా బలవంతంగా గుంజుకుని ఉంటే, దాన్ని తిరిగి ఇచ్చెయ్యండి"** అని చెప్పాడు. అందుకు తక్కిన దొంగలు, **"మేమెవ్వరమూ ఈ పిల్లవాడి నుండి ఏదీ కొల్లగొట్టలేదు"** అని చెప్పాడు. అది విని దొంగల నాయకుడు పిల్లవాణ్ణి పిలిచి, **"మరి నువ్వు ఎందుకు ఏడుస్తున్నావు?"** అని అశ్చర్యబోతూ అడిగాడు. అందుకు ఆ పిల్లవాడు ఏడుస్తూనే, **"అయ్యా ! నా వద్ద పది బంగారు కాసులు ఉన్నాయి. ఈ విషయం వీరితో చెప్పాను. నేను చెప్పిన విషయాన్ని వీళ్ళు నమ్మనంటున్నారు. నేను 'అబద్ధం చెబుతున్నాను' అని వీళ్ళు చెబుతున్నారు. నేను అబద్ధం చెబుతున్నానని వింటే మా అమ్మ ప్రాణత్యాగం చేస్తుంది"** అని చెప్పాడు. అది విన్న దొంగల నాయకుడు, పిల్లవాణ్ణి, **"నీ వద్ద బంగారు కాసులు ఉంటే , ఆ విషయం దొంగలకు చెప్పవచ్చా? దొంగలు అడిగితే , ' నా వద్ద ఏదీ లేదు !' అనే కదా చెప్పాలి?"** అని అడిగాడు. దొంగల నాయకుడు అడిగిన ప్రశ్నకు, ఆ పిల్లవాడు ఇలా జవాబిచ్చాడు: **"నేను బయలుదేరుతున్నప్పుడు మా అమ్మ , 'నువ్వు ప్రాణం పోయినాసరే అబద్ధం చెప్పకూడదు'**అని చెప్పింది. **'ప్రాణం పోయినాసరే ' అని మా అమ్మ చెప్పినప్పుడు కేవలం ఈ పది కాసుల కోసం నేను అబద్ధం చెప్పవచ్చా? నేను అబద్ధం చెప్పానని మా అమ్మకు తెలిసిన మరుక్షణమే ఆమె ప్రాణం వదిలివేస్తుంది! అది తలచుకొని ఏడుస్తున్నాను."**

పిల్లవాడి పలుకులు విన్న దొంగల నాయకుడు కళ్ళనీళ్ళ పర్యంతమై, **"నాయనా! మా అమ్మ కూడా తరచూ, 'నువ్వు ఈ దొంగవృత్తిని విడిచిపెట్టు ! దొంగతనం చేసి నువ్వు సంపాదించే ఈ పాపపు సొమ్ము ద్వారా లభించే తిండిని నేను ససేమిరా తినను! ' అని చెప్పేది. కాని ఏనాడూ ఆమె మాటను నేను పాటించలేదు"** అన్నాడు. ఇలా చెప్పి ఆ దొంగల నాయకుడు, **" ఈ వ్యాపారుల నుండి కొల్లగొట్టిన వస్తువులను, ధనాన్ని తిరిగి వారికే ఇచ్చి వెయ్యండి !"**అని దొంగలకు ఆజ్ఞ ఇచ్చాడు. నాయకుని ఆజ్ఞ మేరకు దొంగలు తాము కొల్లగొట్టిన వస్తువులనూ ధనాన్ని వ్యాపారులకు మారుమాట్లాడకుండా తిరిగి ఇచ్చివేశారు. పిల్లవాడి **సత్యనిష్ఠ** ప్రభావం ఆ దొంగలలో అనుకోని పరివర్తన తీసుకువచ్చింది. నాటి నుండి ఆ బందిపోటు దొంగల ముఠా అంతదాకా తాము చేస్తున్న చోరవృత్తిని స్వస్తి పలికి, గౌరవప్రదంగా జీవనయాత్ర సాగించడానికి నిర్ణయించుకుంది.

# మనిషి చనిపోయాక అతని శరీరం నుంచి అరుపులు,శబ్దాలు వినిపిస్తాయట... ఎందుకో తెలుసా?

మనిషి చనిపోయాక అతని శరీరానికి ఏం జరుగుతుంది. అతని వర్గ ఆచారాలు, సాంప్రదాయాల ప్రకారం అతని కుటుంబ సభ్యులో, బంధువులో అంత్యక్రియలు చేస్తారు. అస్సలు ఎవరూ లేకుంటే అనాద శవంలా వారి మృతదేహాలను దహనం చేస్తారు. అయితే ఏం చెబుతోంది– దహనం గురించి కాదు. మనిషి చనిపొయి అంత్యక్రియలు చేసే చివరి క్షణం వరకు అతని దేహానికి ఏమి జరుగుతుందనే దాని గురించే మేం మాట్లాడేది. సాధారణంగా అయితే చనిపోయిన మనిషి దేహంలో గుండె కొట్టుకోవడం ఆగిపోతుంది. రక్త సరఫరా ఆగిపోయి అవయవాలు అన్నీ పనిచేయడం మానేస్తాయి. శరీరమంతా రాయి అంత దృఢంగా గట్టిగా మారిపోతుంది. అయితే చనిపోయిన మనిషి దేహం నుంచి అరుపులు వస్తాయట....గుర్....గుర్....అనే శబ్దాలు వినిపిస్తాయట. అవును మేం చెబుతోంది నిజమే... కావాలంటే ఇది చదవండి......

**1.**మనిషి చనిపోయాక అతని మృతదేహంలో గుండె ఆగిపోయి రక్త సరఫరా నిలిచిపోతుంది. అవయవాలు పనిచేయవు. ఈ క్రమంలో శరీరమంతా నీలి రంగులోకి మారిపోతుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు ఇంకా తగ్గగానే శరీరం పసుపు రంగులోకి మారుతుంది.

**2.**చనిపోయిన మనిషి మృతదేహంలో ఓ రకమైన గ్యాస్ ఉత్పన్నం అవుతూ ఉంటుంది. దీని వల్ల కళ్ళు, నాలుక బయటికి పొడుచుకు వస్తాయి. అంతేకాదు అవయవాలు కుళ్లడం మొదలవుతుంది.

**3.**చనిపోయిన వారి దేహాల నుంచి అరుపులు వస్తాయని చెప్పాం కదా. అవును, వస్తాయి. అయితే అది పోస్ట్‌మార్టం చేసే సమయంలో. ఆ సమయంలో శరీరంలో ఉండే గ్యాస్ స్వరపేటికపై ఒత్తిడి కలగజేస్తుంది. అందువల్లే వివిధ రకాల శబ్దాలు బయటికి వినిపిస్తాయి. అంతేకాని ,ఏ దెయ్యం వల్లో, భూతం వల్లో అనుకునేరు.

**4.** మనిషి చనిపోయిన వెంటనే అతని మృతదేహంలో బాక్టీరియాలు, సూక్ష్మ జీవులు మిక్కిలిగా ఉత్పన్నం అవుతూ ఉంటాయి. అలంటి దేహాల వద్దకు చీమలు, సాలె పురుగులు కూడా ఎక్కువగానే వస్తాయి.

**5.**చనిపోయిన మనిషి శరీరానికి కొన్ని ప్రత్యేకమైన రసాయనాలు పూసి అలాగే ఉంచితే అందులోకి బాక్టీరియాలు, సూక్ష్మ క్రిములు ప్రవేశించవు. అయితే పురాతన కాలంలో మమ్మీలను ఈవిధంగానే ఉంచేవారు. అందుకే ఎన్ని వందల సంవత్సరాలైనా మమ్మీలు అలాగే ఉంటాయి.

**6.**మనిషి చనిపోయాక అతని మృతదేహం లెదర్ అంత స్ట్రాంగ్‌గా మారుతుంది. దీనికి కారణమేమిటంటే ఆ దేహంపై సరైన దుస్తులు కప్పకపోవడమే. అలా కప్పి ఉంచితే శరీరం అంత స్ట్రాంగ్‌గా మారదు.


**7.**చనిపోయిన వారి శరీరాల్లో ఉత్పన్నమయ్యే గ్యాస్ కారణంగా ఆ దేహాల నుంచి చర్మం కూడా ఊడిపోతూ ఉంటుంది. శరీరం లోపల అన్నింటికి అతుక్కుని ఉండే చర్మం మొత్తం క్రమంగా ఊడిపోతూ వస్తుంది.

## చనిపోయిన వ్యక్తి కాలి బొటన వేళ్లను కలిపి కడుతారు..ఎందుకో తెలుసా..?

భూమిపై జన్మించిన జీవి ఏదైనా ఎప్పుడో ఒకప్పుడు, ఏదో ఒక రోజు మరణించక తప్పదు. ఏ ప్రాణికైనా మృత్యువు అనివార్యం. అందుకు మానవులు కూడా అతీతుడు కాదు. అయితే మనుషులు చనిపోయినప్పుడు ఆయా వర్గాలకు చెందిన ప్రజలు తమ ఆచారాలు, విశ్వాసాల ప్రకారం మృతదేహాలను ఖననం చేస్తారు. ప్రధానంగా హిందువులు చనిపోయిన వ్యక్తికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన తరువాతే దహనం చేస్తారు. ఈ అంతిమ సంస్కారాలనే అంత్యేష్టి అని కూడా అంటారు. అందులో పలు కార్యక్రమాలు ఉంటాయి. మృతదేహానికి స్నానం చేయించడం, అలంకరించడం,శవయాత్ర చేయడం, దహనం ఇలా ఆ క్రియలు కొనసాగుతాయి. అయితే వీటన్నింటి కన్నా ముందు వ్యక్తి చనిపోగానే అతని కాలి బొటన వేళ్లను రెండింటినీ చిన్నపాటి తాడుతో కలిపి కట్టేస్తారు. అనంతరం దహనం జరిగే వరకు ఆ తాడు అలాగే ఉంటుంది. దహనంలో మృతదేహంతోపాటు కాలిపోతుంది. అయితే అలా తాడు లేదా తీగ వంటి దాంతో కాలి బొటన వేళ్లను ఎందుకు కట్టేస్తారొ తెలుసా..?

మనిషి చనిపోయాక అతనికి శ్రాద్ధ కర్మలు చేసే వరకు అతని ఆత్మ ఈ లోకంలోనే తిరుగుతుందని హిందూ పురాణాలు చెబుతున్నాయి. దీని గురించి దాదాపుగా అందరికి తెలుసు. అయితే అలా తిరిగే ఆత్మ తన ఇంట్లోకి మళ్లీ రాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే వ్యక్తి చనిపోయాక అతని కాలి బొటన వేళ్లను తీగతో కట్టేయడం జరుగుతుంది. దీంతో కాళ్లు కదలవు కాబట్టి ఆత్మ మళ్లీ ఇంట్లోకి ప్రవేశించేందుకు అవకాశం ఉండదు. దీనికి తోడు చనిపోయిన వ్యక్తి కాళ్ళు దూరంగా పోకుండా ఒక్క దగ్గరే బిగుతుగా ఉండడం కోసం కూడా బోటన వేళ్లను అలా కట్టేస్తారు. ఇదీ అసలు సంగతీ ! **లాజిక్.చనిపోయిన తర్వాత మనిషి శరీరం బిగుసుకుపోతుంది. ఈక్రమంలో కాళ్లు విడువడే అవకాశముంది. అందుకే ..కాళ్ల బొటన వేళ్లను అలా తాడుతో కట్టేస్తారు.**

**తెలివిమంతుడు ఇతరుల తప్పులు చూసి నేర్చుకుంటాడు.**



# జులై నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (దైవమ్ సౌజన్యంతో)

**మేషం :**



మనసుపెట్టి పనిచేస్తే అనుకూలఫలితాలు వస్తాయి. వృత్తి ,ఉద్యోగ, వ్యాపారాది రంగాల్లో శుభకాలం. మనోధైర్యంతో ప్రయత్నించిన కార్యాలు సాధించుట, దేహారోగ్యం, సంతోషం, వస్త్ర ధాన్యాది లాభాలు కలుగుతాయి. విద్యా, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కలుస్తారు. ఒక ముఖ్యమైన విషయమై అధికారులను కలుస్తారు. ఫలితం సానుకూలంగా వస్తుంది. విదేశ ప్రయాణాలు ఉన్నాయి. ఋణబాధ ఎక్కువ. విష్ణు ఆరాధన చేస్తే మంచిది.

**వృషభం:**



పట్టుదలతో పనిచేస్తే అంతిమవిజయం మీదే. వృత్తి ఉద్యోగాల్లో సంతృప్తికరమైన జీవితం ఉంది. ఆర్థికంగా అనుకూలకాలం. మీదైన ప్రతిభతో ప్రాచుర్యం పొందుతారు. అభివృద్ధి గురించి ఆలోచిస్తారు. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆపోహలతో కాలాన్ని వృథా చేయకండి. ఈశ్వర దర్శనం చేయడం మంచిది.

**మిథునం:**



ఉద్యోగంలో స్థానచలనం, ఖర్చులు పెరుగుతాయి. వ్యాపారంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. చేపట్టిన పనులు కొద్దిగా ఆలస్యమవుతాయి. అప్పుల విషయంలో జాగ్రత్త. శ్రమ అధికమౌతుంది. గృహరక్షణ విషయంలో భద్రతను పెంచాలి. బంధుమిత్రులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోండి. నవగ్రహాల సందర్శనం శుభప్రదం.

**కర్కాటకం:**



మిశ్రమ ఫలితాలున్నాయి. మనోధైర్యంతో చక్కటి ఫలితాలు సాధిస్తారు. వస్త్ర, ధాన్య లాభాలు ఉంటాయి. పనుల్లో ఆటంకాలు కలుగుతాయి. విశ్రాంతి లోపిస్తుంది. తొందరపాటు చర్యలొద్దు. ఎవ్వరినీ ఎక్కువగా నమ్మరాదు. మానసిక ఆందోళన పెరుగుతుంది. అనవసర ఖర్చులు తగ్గించుకోవాలి. వృధా సంచారం. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆరాధన శుభదాయకం.

**సింహం :**




మీలోని సృజానాత్మకత పెద్దలను ఆకర్షిస్తుంది. అనుకున్న పని నెరవేరుతుంది. ఫలితాలు స్థిరంగా ఉంటాయి. ఆరోగ్యం సహకరిస్తుంది. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. కుటుంబసభ్యులకు మంచి జరుగుతుంది. వస్త్ర,ధన,ధాన్య లాభాలు కలవు. యశస్సు మనోల్లాసం, ధర్మసిద్ధి కలుగుతాయి. సత్సాంగత్యం ఏర్పడుతుంది. ఇష్టదైవప్రార్థన వల్ల మేలు జరుగుతుంది.

**కన్య :**



శ్రమ పెరుగుతుంది. చిత్తశుద్ధితో పని చేసి విజయాన్ని సాధిస్తారు.చేతి దాకా వచ్చిన అవకాశాన్ని చేజారకుండా చూసుకోవాలి. ఉద్యోగంలో స్థానచలన సూచితం. వ్యాపారంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆర్థికంగా పుంజుకుంటారు. అయినవారి వల్ల సమస్యలు రాకుండా జాగ్రత్తపడాలి. మొహమాటం వల్ల ఇబ్బందులు ఎదురౌతాయి. ఆరోగ్యం సహకరిస్తుంది. శ్రీవేంకటేశ్వరస్వామిని ఆరాధిస్తే మంచిది.

**తుల :**



పట్టుదలతో పని చేస్తే విజయం వరిస్తుంది. మంచి ఆలోచనా సారమే అదృష్టప్రాప్తి అని గుర్తిస్తారు. సంతోషాన్నిచ్చే సంఘటనలు చోటు చేసుకుంటాయి. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. ఒక ముఖ్యమైన విషయమై పెద్దలను కలుస్తారు. స్థానచలనం సూచితం. గిట్టనివారితో మితభాషణం అవసరం. అప్పుల వల్ల ఒత్తిడి పెరగకుండా చూసుకోవాలి. మన ప్రక్కనే ఉండి ఆరోపణలు చేసేవారున్నారు. తెలివిగా వ్యవహరిస్తే సరిపోతుంది. లలితా సహస్రనామ పారాయణ శుభప్రదం.

**వృశ్చికం:**




అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతాయి. తెలివిగా వ్యవహరించి, ఆటంకాలను ఎదుర్కోవాలి. అనవసర ప్రయాణాలతో సమయం వృథా చేసుకోకండి. ఒక విషయంలో మనస్తాపం చెందుతారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టేవారు మీ చుట్టూనే ఉంటారు. ఋణబాధలు పెదగకుండా చూసుకోవాలి. భయాందోళనలకు గురవకుండా జాగ్రత్తపడాలి. ఆంజనేయస్వామిని స్మరించండి.

మిగతా ప్రక్క పేజీలో . . .

34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు:**



మిశ్రమ ఫలితాలున్నాయి. ధైర్యంగా వ్యవహరించాల్సిన సమయం. మీ లక్ష్యాల కోసం ఆత్మస్థైర్యంతో పని చేస్తారు. అనాలోచిత నిర్ణయాలు ఇబ్బంది పెడతాయి. విఘ్నాలను అధిగమించి విజయాన్ని సొంతం చేసుకుంటారు. చేయని పొరపాటుకు బాధ్యత వహించాల్సి వస్తుంది. కలహ సూచన . చిరునవ్వు అనేక సమస్యలకు పరిష్కారమవుతుందని మరవకండి. నవగ్రహ ఆలయ సందర్శనం శుభప్రదం.

**మకరం :**



ఉత్తమకాలం ఏ పని తలపెట్టినా ఇట్టే పూర్తవుతుంది. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. ఆర్థికంగా ఎదుగుతారు. సమాజంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. ఆలోచనల్లో వేగం పెరుగుతుంది. ఆచార సంప్రదాయాలకు పెద్దపీట వేస్తారు. బంధు మిత్రులతో ఇల్లు కళకళలాడుతుంది. ఇష్టదైవ ప్రార్ధనతో శుభఫలితాలను పొందుతారు.

**కుంభం :**



పనులను వాయిదా వేయకండి. కుటుంబసభ్యులు మీకు చేదోడు వాదోడుగా ఉంటారు. సరికొత్త ఆలోచనలను ఆచరణలో పెడతారు. సమాజంలో గౌరవం పెరుగుతుంది. ఆరోగ్యం సహకరిస్తుంది. నూతనవస్త్ర ప్రాప్తి ఉంది. కీలక విషయాల్లో నిదానంగా ఆలోచించండి. స్థానచలన సూచితం. అనవసర ఖర్చులను అదుపు చేసుకోవాలి. దుర్జన సాంగత్యం వల్ల మనసిక ప్రశాంతత తగ్గుతుంది. శ్రీరామ నామాన్ని జపించాలి.

**మీనం :**



కుటుంబసభ్యులతో ఆనందంగా గడపుతారు. మీ బుద్ధిబలంతో విజయాలను సాధిస్తారు. మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. గొప్ప వ్యక్తుల సాంగత్యం కలుగుతుంది. ఆర్థికంగా పొదుపుసూత్రం పాటించాలి. ఉద్యోగంలో స్థానచలన సూచితం. ముఖ్యమైన నిర్ణయాల్లో అప్రమత్తంగా ఉండండి. స్వల్ప అనారోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. శివారాధన చేస్తే శుభఫలితాలు పొందుతారు.


**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4**

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది. **కొద్ది కాపీలే ఉన్నాయి.**

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

**యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.**


## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.......................................................

పుట్టిన తేది.................................

పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం..................... (దగ్గరిపట్టణంపేరు)............

వృత్తి..............................

ఫోన్/సెల్ నెం...............................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)..........................

.........................................................................

.........................................................................

<u>గమనిక:</u>

కూపన్ యజ్ఞోపవీతం

చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము


**ఇంటర్‌నెట్‌లో**

**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,**3**నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ,**3**నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.

కేవలం **రూ.1050/-** మాత్రమే.

**వివరాలకు:**

సెల్:9966250595

# యజ్ఞోపవీతం వివాహబంధం

**వరుడు కావలెను:- 1.**ఆరువేల నియోగి,వాకిచెర్ల కాంతిసుధ **(డైవర్సీ),**8-12-1980, ఆత్రేయస, మూలా నక్షత్రం-2వపాదం,డిప్లొమా (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్),5",తెలుపు,టాటా ఇన్సూరెన్సు నెలకు రూ. 9,500/-, **కా.వి:** మంచి ఉద్యోగం,నెలకు.రూ. 50వేలు పైబడి ఉండాలి, వైదీకి/నందవైదీకులైనా ఫర్వాలేదు.**కాంటాక్టు:**వి.వెంకట సుబ్బయ్య,అడ్వకేట్, న్యూ బద్వేల్ రోడ్డు,గిద్దలూరు,ప్రకాశంజిల్లా,సెల్: 9989372426.(3-3)

## వధువు కావలెను

**1.ప్రథమశాఖ,**వేలూరు వేంకట ఫణికృష్ణ,10-4-1981,కౌండిణ్యస,ఆరుద్ర-4వ పాదం,బి.యస్.సి. యం.బి.ఏ., 5.10",సాఫ్టువేర్ ఇంజనీర్,యల్ అండ్ టి ఇన్‌ఫోటెక్,బెంగళూరు,నెలకు రూ. 65వేలు,**కా.వి:** ఏదైనా డ్రిగ్రీ,యం.బి.ఏ/ యం.సి.ఏ/యం.యస్.సి,చదవిన అమ్మాయి,శాఖపట్టింపులేదు,**కాంటాక్టు:** వి.వి.మధుసూధన్ (టీచర్),ఆక్స్‌ఫర్డ్ స్కూలు ప్రక్కన, ఇ.నెం.9-231(3), నీలకంతం వారి వీధి, కనిగిరి-523230, ప్రకాశంజిల్లా, సెల్:986651 4532, 9014741177.(6-6)

**2.వైదీకి,తెలగాణ్యులు**,కందర్ప శ్రీధర్,8-11-1975,హరితస,పూర్వాషాడ-2వ పాదం,బి.యల్.,5.5",లాయర్‌గా ప్రాక్టీసు,**కా.వి:** పది చదివినా గృహిణిగా ఉంటేచాలు,సంతానం లేని ద్వితీయ వివాహం చేసుకొనే అమ్మాయి అయినా ఫర్వాలేదు.**కాంటాక్టు:** కె.సూర్యభాస్కర్,17-31-8,టీచర్స్ కాలని,లలితానగర్, రాజమండ్రి,సెల్: 7382287199.(6-4)

**3.వైదీకి-తెలగాణ్యులు**-శ్రీవత్సస-శిరసనగండ్ల పవన్ కుమార్-8-11-1988-స్వాతి-2వ పాదం-యం.బి.ఏ., (హెచ్.కె), పి.జిడి.జి.ఏ., 5.5"-ఛామనచాయ-ఎయిమ్స్ ఫార్మటికల్ ప్రైవేట్ లిమిటెడ్,ఉండవల్లిగుంటూరుజిల్లా-నెలకు రూ. 15వేలు,**కా.వి:** గ్రాడ్యుయేట్,4-5సం॥ వయసు తేడా,సాంప్రదాయం,**కాంటాక్టు:** శిరసనగండ్ల వెంకటసుబ్బయ్య, 48-11/2-/1,కరెన్సీనగర్,శాఖమూరి శివయ్య వీధి,విజయవాడ1520008,సెల్:9704772546, 8019802547.

4.వైదికి-వెలనాడు-కౌసికస-మల్లాది రాజా వంశీకృష్ణ-8-9-1991-ఉద॥ 10.30ని॥లకు-సింహరాశి-పుబ్బా-2వ పాదం-బి.టెక్-కార్జినెంట్ సాఫ్టువేర్ కంపెని-నెలకు రూ. 25వేలు-కా.వి: బి.టెక్/బి.యస్.సి.,సాంప్రదాయం,కాంటాక్టు: యం.శ్రీనివాస మూర్తి,సెల్:9989578337.మేనత్త: చింతలపాటి అమరనాధ్,రామకృష్ణాపురం,3వలైన్,దేవీనగర్ రోడ్,విజయవాడ-సెల్:9247806695,తల్లి:8179495262.(6-1)

## కూకట్‌పల్లిలో ఆగష్టు 15వతేదీన జాతీయస్థాయి బ్రాహ్మణ వివాహ పరిచయవేదిక

హైదరాబాద్,కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో ఆగష్టు 15వతేదీన 21వ జాతీయ స్థాయి బ్రాహ్మణ వివాహ పరియమ వేదికను కూకట్‌పల్లి కె.పి.హెచ్.బి.కాలని.రమ్యాసెంటర్,శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి మండపంలో జరుగును. వివరాలకు:సి.వి.రావు,సెల్:9989229271,బి.ఆర్.కె.శివప్రసాద్,సెల్:9866552247, వి.యం .ఠాకూర్,సెల్:970 4090108ను సంప్రదించవచ్చు.

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన**
**సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .**
**ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్తి !!**

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా **20**వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స మాత్రమే పంపండి.*
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు



# కూకట్‌పల్లినగర్ బ్రాహ్మణ సమాఖ్య

వివాహసమాచారం, హైదరాబాద్-500072

ఫోన్: 040-23151277



## వరులు:

**1.**వైదీకి-వెలనాడు- అన్నవరపు సాయి నాగ వెంకట పవన్ కుమార్-కుత్సస-11-4-1990-స్వాతి-3వ పాదం-6.0”-తెలుపు-డిప్లమో ఎరోనల్ ఇంజనీర్-జీతం నెలకు రూ.30కె-**కా.వి:**ఇంటర్/డిగ్రి,5.4”-5.6”, వయసు:20-24మధ్య, -**కాంటాక్టు:**ఏ.శివప్రసాదరావు,ప్లాట్:17పి,మారుతీనగర్‌కాలని, రోడ్‌నెం.5,సికింద్రాబాద్-500015,సెల్:040-27295698. సెల్:9848031343.

**2.**ఆరువేలనియోగులు-జాలిగామా రఘకిరణ్-కౌండిన్యస-29-3-1985-మఖ-5.5”-యం.బి.ఏ.,-డి.యస్.టిలో ఉద్యోగం-సం॥కి రూ4లక్షలు-**కా.వి:** 30సం॥లోపు,ఏదైనా డిగ్రి-**కాంటాక్టు:**జె.సుదేష్ణరావు,సెల్:7702688581.

**3.**వైదికి-వెలనాడు-కంతేటి సుబ్రహ్మణ్యం-22-12-1979-ధనిష్ట-2వ పాదం-5.5”-తెలుపు-బి.కామ్.,అకౌంట్‌ంట్-రూ.25 వేలు నెలకు-**కా.వి:** ఏదైనా డిగ్రి,30-35సం॥లోగా-5.0-5.2” **కాంటాక్ట్:** కె.సీతాలక్ష్మి,సెల్: 7893464549.040-2779 5678

**4.**వైదికి-వెలనాడు-పసుమర్తి పవన్‌కుమార్-కాశ్యపస-31-10-1989-విశాఖ-3వ పాదంం-5.8”-బి.టెక్,సాఫ్టువేర్ ఇంజనీర్-కాగ్నిజంట్-వార్షికంగా రూ.6లక్షలు-**కా.వి:** బి.టెక్/యం.సి.ఏ, /బి.యస్.సి-ఏదైనా ఒక ఉద్యోగం -వయసు-22-26సం॥-5.5”-**కాంటాక్ట్:** పి.యస్.ఏ.శర్మ,ఇం.నెం.1-7-1026/32/ఏ కృష్ణనగర్,హైదరాబాద్-500020,సెల్:9963004849.9963 004849.040-27622646

**5.**నియోగులు-బొమ్మిరెడ్డిపల్లి అదితి భారద్వాజ్-భారద్వాజస-6-9-1981-అనూరాధ-6.1”-బి.కామ్-కిమ్స్ -జీతం నెలకు రూ.25వేలు-**కా.వి:** ఇంటర్/గ్రాడ్యుయేట్,30-35 వయసు-**కాంటాక్టు:** కె.బి.వి.డి.పి.శర్మ,6-5/ఏ-73,డి.కె.ఎన్‌క్లేవ్,మియాపూర్,హైదరాబాద్,సెల్:9573013450.

**6.**వైదికి-తెలగాణ్యులు-అవ్వారి వి.కె.హనుమత్ బాలాజీ-భారద్వాజస-19-6-1983-చిత్తా-1వ పాదం-5.10”-ఇంటర్, ఐ.టి.ఐ -ప్రైవేట్ ఉద్యోగం-నెలకు రూ.15వేలు-**కా.వి:** ఏదైనా **కాంటాక్ట్:** ఏ.ఆంజనేయులు,10-6-1,విజయలక్ష్మీట్రేడర్స్,నియర్ రైల్వేస్టేషన్,కావలి,(చెవుదు)-సెల్:9866303919.8801935606

**7.**వైదికి-వెలనాడు-వేపాక పవన్‌కుమార్ శర్మ-ఆత్రేయస-19-9-1978-రేవతి-4వ పాదం-5.6”-యం.కామ్.,-యస్.ఏ.పి. సాఫ్టువేర్ ఇంజనీర్-**కా.వి:** ఏదైనా డిగ్రి,5.2”-5.6”,**కాంటాక్టు:** ఆర్.మోహనశర్మ,నియర్ వెంకటేశ్వర టెంపుల్,సిరిసిల్లా, కరీంనగర్‌జిల్లా,సెల్:9951599916.

**8.**వైదీకి-వెలనాడు-రేపాక రాజేష్‌శర్మ-ఆత్రేయస-1-7-1977-అనూరాధ-2వ పాదం-5.4”-యం.కామ్.,-వ్యాపారం-**కా.వి:** యస్.యస్.సి-34-39సం॥ల వయసు-5.2”-5.4”-**కాంటాక్టు:** ఆర్.మోహన్‌శర్మ-వెంటకేశ్వర టెంపుల్,సిరిసిల్లా,కరీంనగర్‌జిల్లా సెల్:9951599916.

**9.**వైదికి-తెలగాణ్యులు-కర్నాడి విష్ణువర్ధన్-భారద్వాజస-30-12-1978-పూర్వాషాడ-1వ పాదం-5.9”-మంచి అందంగల-యం.బి.ఏ-యస్.ఆర్.అసోసియేట్,జీతం వార్షికంగా రూ.6లక్షలు-**కా.వి:** 32-37సం॥ వయసు,5.2-5.7”,**కాంటాక్టు:** కే.యన్.యస్.కుమారి,శ్రీనగర్ కాలని,సెల్:996347865.

**10.**మధ్వ-కరణం ప్రాణేష్ కుమార్-భారద్వాజస-12-7-1986-పుబ్బా-3వ పాదం-5.6”-యం.యస్.సి.,బి.ఇ.డి.,లెక్చరర్ ఉద్యోగం,శ్రీచైతన్య-నెలకు రూ.35వేలు,**కా.వి:** ఏదైనా డిగ్రీ,మధ్వా **కాంటాక్టు:** మోహనరావు,ఇంనెం.6-8-65/18,చెన్మిలా గార్డన్, గాంధీనగర్ కాలని,తాండూరు,సెల్:9966940321

## వధువులు:

**1.**కామరాజుగడ యామిని మీనాక్షి-భారద్వాజ-24-3-1992 జ్యేష్ఠ-1వ పాదం-5.4”-ఫెయిర్-బి.టెక్-ఉద్యోగం-**కా.వి:** సెటిల్ అయిన వ్యక్తి,నియోగులు,**కాంటాక్టు:** కె.రామచంద్రరావు, డబ్ల్యు6/400,పాపుల స్ట్రీట్,స్టోన్‌హౌస్‌పేట,నెల్లూరు,సెల్: 9908 268819.

**2.**వైదికి-వెలనాడు-వడపల్లి వెంకట శ్రీవల్లి-కాశ్యపస-18-3-1992-పుబ్బా-4వ పాదం-5.2”-బి.టెక్.,-ఫెయిర్-ఎగ్జిగ్యూటివ్ అపోలో-నెలకు.50వేలు,**కా.వి:** బి.టెక్:/పి.జి/సాఫ్టువేర్/, వైదికి,**కాంటాక్టు:** వి.వి.రమణప్రసాద్,యల్.ఐ.జి-2/10,బి.కె. గూడా,యస్.ఆర్.నగర్,హైదరాబాద్,సెల్:9391067577.

**3.**ఆరువేల నియోగులు-టాపీమల ప్రియాంక-శ్రీవత్సస-10-12-1991-శ్రవణ-1వపాదం-5.3”-ఫెయిర్-బి.టెక్.,యం.బి.ఏ చేస్తూ ఉద్యోగం,**కా.వి:** నియోగులు,బి.టెక్/యం.బి.ఏ/ యం.టెక్ **కాంటాక్టు:** టి.వెంకట శ్రీహరి,147,ప్రగతి నగర్,కూకట్‌పల్లి, హైదరాబాద్,సెల్:9989924993.

**గమనిక:** ఇదే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆగష్టు 15వ తేదీన వివాహపరిచయవేదిక కలదు. సెల్:9866552247.

**ధైర్యవంతుడ్నే ఎప్పుడూ బాధపెట్టాలని,దెబ్బకొట్టాలని లోకం ప్రయత్నిస్తుంది.**

# వివాహ పరిచయ వేదికల వారికి శుభవార్త!

**మీ**కు సంబంధించిన వివాహ పరిచయవేదికల గురించి అంటే వేదిక ఎపుడు ఎక్కడ నిర్వహిస్తున్న విషయం ముందుగా మాకు లెటర్‌ప్యాడ్ మీద వ్రాసి లేదా కరపత్రం పంపితే "యజ్ఞోపవీతం" మాసపత్రికలో ఉచితంగా ప్రచురిస్తాం. దీనివల్ల మీ వేదికకు ఎక్కువ సంఖ్యలో వధూవరులు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. పరిచయవేదిక అయిపోయిన తర్వాత మళ్ళీ మాకు న్యూస్ వ్రాసి ఒక ఫోటో(వేదికకు వచ్చిన వి.ఐ.పి మాట్లాడుతున్న ఫోటో) పంపితే ఆ విషయం కూడా ప్రచురిస్తాం. మీరు ప్రచురించిన వివాహ సమాచారం (మీవద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి వివరాలగల సమాచారం) పంపితే మీ చిరునామాతో మేము ప్రచురిస్తాం. ఇందులో ఏ ప్రతిఫలాపేక్ష లేకుండా మేము సహాయం చేయగలం. ఎందుకంటే చాలామంది పెళ్ళి కావలసిన వరులు ఉన్నారు. మన పత్రిక ద్వారా మీసహకారంతో వారు ఒక ఇంటి వారు అవుతారు. కనుక తమరు ఆ సమాచారం పంపగలరు. మీరు **"యజ్ఞోపవీతం"**కు చేయగల సహాయం డైరెక్టుగా ఏమిటంటే – మీరు **"యజ్ఞపవీతం"** పత్రిక చందాదారుని చేరివుంటే సరి. అలా చందాదారునిగా చేరకపోతే వెంటనే కేవలం వార్షికచందా రూ.200/– చెల్లించి చందాదారునిగా చేరగలరు. మీకు మరో విషయం..అది ఏమిటంటే... మీరు **"యజ్ఞోపవీతం"** చందాదారులుగా చేర్చగలిగితే మీకు ఒక్కో చందాకు రూ.20/– కమీషన్ లభిస్తుంది. మరో విషయం–మీరు **"యజ్ఞోపవీతం–వివాహబంధం"** శీర్షికన ప్రచురించబడటానికి రూ.100/–నెలకు.(ఫోటో లేకుండా) ఫోటోతో అయితే నెలకు రూ.200/– దీనిలో మీకు 10శాతం కమీషన్ వస్తుంది ఇక త్వరపడండి! వివరాలకు: 9966250595ను సంప్రదించవచ్చు.

**గమనిక: ఈ పేజీలో ఒకనెల ప్రచురించడానికి వధూ/వరులు రూ.100/–,ఫోటోతో రూ.200/– పంపిన ప్రచురించ గలం.3నెలలు రెగ్యులర్‌గా ప్రచురించుటకురూ.250/–,ఫోటోతో ప్రచురణకు–రూ.500/–చెల్లించవచ్చు . –సం॥**

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు) ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:..........................................................................................

**పుట్టిన తేది:..........................**

**నెల:..............................సంవత్సరం:..................................**

శాఖ.................................. **గోత్రం:..............................**

నక్షత్రం:...................................

**చదువు:.........................................**

**ఎత్తు:..................................రంగు:............................**

**ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................**

**కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:........................................................................**

**.......................................................................................................................**

**పూర్తి చిరునామా:: –**..........................................................................................

...........................................................................................................................

**ఫోన్:**.............................. **సెల్:**...................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

# బ్రాహ్మణ యువతకు / రిటైర్డ్ అయిన వారికి / పురోహితులకు యజ్ఞోపవీతం కల్పిస్తున్న అద్భుత ఆదాయ అవకాశం.

ఆశక్తి గలవారు తమ బయోడేటా, ఫోటోతో పంపండి.
బ్రాహ్మణ ప్రముఖులతో పరిచయం, మీకో గుర్తింపు కల్గించబడుతుంది.
తద్వారా మీకు ఆదాయ అవసరాలు ఏర్పడుతాయి. ఇంకెందుకు
ఆలశ్యం, వెంటనే సంప్రదించండి.

వివరాలకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి,
మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
సెల్ : 99662 50595 ను సంప్రదించవచ్చు.

# యజ్ఞోపవీతం వివాహ బంధంలో ప్రకటన ఇచ్చుకోండి ! గృహస్థులు కండి !!



' యజ్ఞోపవీతం వివాహ బంధం ' అను పేరుతో ప్రత్యేక పేజీ
ప్రతి నెలా ప్రచురించబడుతుంది. ఈ పేజీలో ఫోటోతో
నెలకు రూ. 200/-లు, 6 నెలలకు రూ. 1000/- ఫోటో
లేకుండా నెలకు రూ. 100/-లు చొప్పున
6 నెలలకు రూ. 500/- లు చెల్లించిన 6 నెలల పాటు
ప్రచురించబడుతుంది. ఈ అద్భుత అవకాశాన్ని పెళ్ళి
కావలసిన వధూవరులు వినియోగించుకోగలరు.

వివరాలకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం-523 316.
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. సెల్ : 99662 50595 ను సంప్రదించవచ్చు.
పైకం M.O. / D.D. / చెక్కు / నెట్ ద్వారా పంపవచ్చు.

Licenced to Post Without Prepayment No. PMGK/RNP/Yagnopaveetham -2016-2018 Despatch Date : every Month 4th
July 2017 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postal Licence No. L/RNP/YV/NDL-2/1-1-2017 to 31-12-2019

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com

Cell : 9966250595
9440458966





# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం. ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యామ్ ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పశ్చిమోత్తం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశిలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.

మీ పెళ్ళి రోజు, పుట్టిన రోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదిన **శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.



**మన సత్రంలో గోశాల వున్నది.**
**గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు**
ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు,
గో పూజకు : రూ. 216/- లు, చెల్లించవలయును.

మన సత్రములోని కళ్యాణ సదన్‌లో కార్యక్రమాలు నిర్వహించుటకు కేవలం రూ. 2,116/-లు చెల్లించి ఒక్కరోజు కార్యక్రమాలు నిర్వహించవచ్చు. ఈ కళ్యాణ మండపంలో ఒక ఏ.సి. రూము, ఒక నాన్ ఏ.సి. రూము కూడా కళ్యాణ మండపం తీసుకున్న వారికి ఉచితంగా ఇవ్వబడుతుంది. (కరెంటు చార్జీలు + క్లీనింగ్ చార్జీలు అధనం)

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం / ఏడాది కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం **SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918** లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిస్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును. **SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728** కు నేరుగా జమ చేయవచ్చు.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ :9966250595

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.

Edited, Printed, Published & Owned by :Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor : ORUGANTI MALLIK.